f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | మంగళవారం • 11-4-2023 • సంపుటి:7 • సంచిక:70 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

చైత్రమాసం, మంగళవారం, తిథి: షష్ఠి, ఉ.7.18 నుంచి రేపు ఉ.5.3 వరకు, నక్షత్రం: మూల, మ.12.58 నుంచి రేపు ఉ.11.59 వరకు, వర్జ్యం: ఉ.10.27-11.59 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.52-మ.12.41 వరకు, రాహుకాలం: మ.3.22-4.55 వరకు

## ఈ ఏడాది వర్షాలు తక్కువే..!

ఎల్‌నినో కారణంగా అధిక వేడి

ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ 2



## కారు నెంబర్ కోసం రూ.122 కోట్లు ఖర్చు

వేలంలో గిన్నిస్ రికార్డు 2




# అవార్డులు ఫుల్లు... నిధులు నిల్లు

- దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ
- నీటి కష్టాలకు చెల్లుచీటి
- మా పనితీరుకు సాక్ష్యం పండిన పంటలు నిండిన చెరువులే
- నెర్రల చెరువులు పోయి నేడు పరవళ్లు
- డబ్ల్యూటీపీ ట్రయల్ రన్ ప్రారంభించిన మంత్రులు

సిద్దిపేట/కొండపాక, ఏప్రిల్ 10, మనం న్యూస్ ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవార్డుల్లో అన్ని అవార్డులు తెలంగాణకే... సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ మాటలు మస్త్ ... కానీ నిధుల కేటాయింపుకు వచ్చేసరికి శూన్యహస్తాలంటూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మిషన్ భగీరథ పథకం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, త్రాగునీటిని అందించే మంచినీటి పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులివ్వాలంటూ నీతి ఆయోగ్ సూచించినా కనీసం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సోమవారంనాడు మల్లన్న సాగర్ నుండి 16 మున్సిపాలిటీలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు గాను కుకునూరుపల్లి మండలం మంగోలు గ్రామంలో నిర్మించిన నీటి శుద్ధీకరణ కేంద్రానికి నీటిని సరఫరా చేసే పంపుల ట్రయల్‌రన్‌ను మంత్రి ఎర్రబెల్లి ..మిగతా 2లో



## బీజేపీ డైరెక్షన్‌లో గవర్నర్

- ఏడు నెలలుగా గవర్నర్ వద్ద బిల్లుల పెండింగ్
- కోర్టు మెట్లు ఎక్కితే కానీ కదలిక రాదా?
- రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి



సిద్దిపేట/కొండపాక, ఏప్రిల్ 10, మనం న్యూస్ ప్రతినిధిః భారతీయ జనతా పార్టీ డైరెక్షన్‌లో రాష్ట్ర గవర్నర్ పని చేస్తున్నారని, స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థలను స్వార్థం కోసం వాడుకోవడం అప్రజాస్వామ్యం కాదా అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఫైర్ అయ్యారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఏడు నెలలుగా ఆమెదించకుండా పెండింగ్‌లో పెట్టడమంటే ఉద్దేశపూర్వకంగా బీజేపి డైరెక్షన్‌లో పని చేస్తున్నట్టు కాదా, ఇది రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడం కాక మరేంటి అని ప్రశ్నించారు. సోమవారం నాడు రాష్ట్ర పంచాయతీ శాఖ ..మిగతా 2లో

## కొవిడ్ కలవరం

దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: దేశంలో కరోనా మహమ్మారి మళ్లీ చాప కింద నీరులా విస్తరిస్తోంది. గత కొన్ని రోజులుగా కొత్త కేసులు, పాజిటివిటీ రేటు పెరుగుతుండటం కలవరపెడుతోంది. వైరస్ వ్యాప్తి కట్టడికి ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు మళ్లీ నిబంధనలను అమల్లోకి తెచ్చాయి. అటు కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. కొవిడ్ బాధితులకు చికిత్స అందించే ఆసుపత్రుల్లో సౌకర్యాలపై నేటి నుంచి రెండు రోజుల పాటు మాక్ డ్రిల్ ప్రారంభించింది.కొవిడ్ నిర్వహణ సంసిద్ధతను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు సోమవారం మాక్ డ్రిల్ మొదలుపెట్టగా.. మంగళవారం కూడా ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఆసుపత్రుల్లో పడకల సామర్థ్యం, ఐసోలేషన్, ఆక్సిజన్ వసతి ఉన్న బెడ్లు, వెంటిలేటర్, ..మిగతా 2లో

# ఒక్క అంగుళం కూడా తీసుకోలేరు

- చైనాకు అమిత్ షా స్ట్రాంగ్ కౌంటర్
- అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటన
- 'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్' ప్రారంభం
- అమిత్ షా పర్యటనపై డ్రాగన్ అభ్యంతరం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనపై చైనా అభ్యంతరం చేయగా, అందుకు ఆయన తాజాగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'భారత ప్రాదేశిక సమగ్రతను' ఏ ఒక్కరూ ప్రశ్నించలేరని చురకలంటించారు. 'మన భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా ఎవరూ తీసుకోలేరు'' ..మిగతా 2లో

## ప్రపంచ కుబేరులు బికారులైతే ఇలాగే ఉంటారు..!

నెట్టింట వైరలవుతున్న పోస్ట్



న్యూయార్క్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్ ప్రపంచంలో సమూల మార్పులకు కేంద్ర బిందువవుతోంది. మిడ్‌జర్నీ వంటి యాప్స్ ఉపయోగించి ఎన్నో క్రియేటివ్ ఇమేజ్‌లు సైతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఏఐ టెక్నాలజీ ఆర్టిస్టుల ఊహా శక్తికీ రెక్కలు తొడుగుతోంది. తాజాగా ప్రపంచంలోనే అత్యంత కుబేరులు పేదవారైతే ..మిగతా 2లో

# మంచి చేసే వారిని గెలిపిస్తేనే త్వరితగతిన అభివృద్ధి

- మసీదులు తవ్వుదాం.. పేపర్లు లీక్ చేద్దాం అనేటోళ్లకు ఓటేయకండి
- చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు కేసీఆర్ వల్లే సాధ్యం
- ఆక్వా హబ్‌లో స్థానికులకే ఉద్యోగాలు
- ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్



రాజన్నసిరిసిల్ల, ఏప్రిల్ 10 (మనం న్యూస్): సమాజానికి కీడు చేసేవారి కన్నా మంచి చేసే వారిని గెలిపిస్తే త్వరితగతిన అభివృద్ధి చెందుతామని మంత్రి కేటీఆర్ బీజేపీపై పరోక్ష విమర్శలు చేశారు. మసీదులు తవ్వుదాం, సమాధులు ..మిగతా 2లో

# పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకం

- బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు
- సీఎం కె. చంద్రశేఖర్ రావు



హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమేనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా ఈ దేశానికి పూలే చేసిన సేవలు, త్యాగాలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు.

బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా..

వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా, దళిత, ..మిగతా 2లో

## కర్ణాటకలో అమూల్ రగడ

పాల ఉత్పత్తులను విసిరి నిరసన



బెంగళూర, ఏప్రిల్ 10: కర్ణాటక రాష్ట్రంలో అమూల్ పాలను నేరుగా విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ కర్ణాటక రక్షణ వేదిక సోమవారం ఇక్కడ ఓ వీధిలో అమూల్ ఉత్పత్తులను విసిరి నిరసన చేపట్టింది. రాష్ట్రంలో అమూల్ ఉత్పత్తులను నేరుగా విక్రయించవద్దని వేదికే హెచ్చరించింది. మైసూరు బ్యాంక్ సర్కిల్ దగ్గర బైఠాయించి నిరసన తెలిపారు. కర్నాటకలో అమూల్ బ్రాండ్‌కు చెందిన పాలు, పెరుగు విక్రయాలను, కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్)ని అమూల్‌లో విలీనం చేసేందుకు జరుగుతున్న ..మిగతా 2లో

# వరంగల్ సీపీ లెక్క తేలుస్తాం...

## బండి సంజయ్ వార్నింగ్

- విజయవాడ, నల్గొండ జిల్లాల్లో ఏం చేశారో అన్నీ బయటపెడతాం
- కేసీఆర్‌కు మానవ సంబంధాలు కాదు.. మనీ సంబంధాలే ముఖ్యం
- రాష్ట్రంలో నిరుద్యోగం తప్ప ఇంకేమీ లేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): సీఎం కేసీఆర్‌కు మానవ సంబంధాలు కాదు.. మనీ సంబంధాలే ముఖ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. గతంలో రేవంత్ రెడ్డిని తన బిడ్డ పెళ్లిని చూడకుండా చేసిండని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ విలువలు తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగం తప్ప ఇంకేమీ ..మిగతా 2లో

# కేసీఆర్ వద్ద లక్షల కోట్ల రూపాయల దోపిడీ సొమ్ము

- అక్రమ సొమ్ముతో పార్టీలను కొనాలనుకుంటున్నారు
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): సీఎం కేసీఆర్ వద్ద లక్షల కోట్ల రూపాయల దోపిడీ సొమ్ము ఉందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టారన్న ఆయన.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో భూదోపిడీకి పాల్పడ్డారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను అస్థిరపరిచేందుకు సీఎం కేసీఆర్ కుట్ర చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కర్ణాటకలోనూ వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ..మిగతా 2లో

## బీఆర్ఎస్ నుంచి జూపల్లి, పొంగులేటి సస్పెన్షన్



హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బీఆర్ఎస్ సస్పెండ్ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఇద్దరిపై వేటు వేసింది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. కొల్లాపూర్‌కు చెందిన జూపల్లి కృష్ణారావు గతకొంతకాలంగా బీఆర్ఎస్‌పై ..మిగతా 2లో

# మూడు బిల్లులకు ఆమోదం

## పెండింగ్ బిల్లులపై గవర్నర్ తమిళిసై కీలక నిర్ణయం



హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): పెండింగ్ బిల్లుల్లో మూడింటిని ఆమోదిస్తూ తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు బిల్లులను రాష్ట్రపతికి పంపారు. మరో రెండు బిల్లులను ప్రభుత్వానికి తిప్పిపంపించగా.. ఇంకో రెండు బిల్లులను మాత్రం పెండింగ్‌లోనే ఉంచారు. 2022 సెప్టెంబర్ 14 నుంచి 2023 ఫిబ్రవరి 13 మధ్యకాలంలో 10 బిల్లులను పంపినా ఇంతవరకు గవర్నర్ ఆమోదముద్ర వేయలేదని తెలంగాణ ప్రభుత్వం గత నెలలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ''రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును పాస్చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపినప్పుడు ..మిగతా 2లో

## రాబోయే ఎన్నికల్లో ఏ ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా

# అసెంబ్లీ గేటు తాకనివ్వను

- రాబోయే ఎన్నికల్లో గెలిచేదంతా పొంగులేటి టీమే
- పార్టీ నుంచి సస్పెండ్ చేసినందుకు కృతజ్ఞతలు
- రావణాసురుడి చెర నుంచి విముక్తి లభించింది
- ఎన్నోసార్లు మాయమాటలు చెప్పి మోసం చేశారు
- అతి త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తా
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): కొత్తగూడెంలో 2014లో ఒక సీటు గెలిచారు.. 2018లో ఖమ్మంలో ఒక సీటును గెలిచారు.. 2023లో ఉమ్మడి జిల్లానుంచి ఒక్కరంటే ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ..మిగతా 2లో

## సెలవుల్లోనూ కాలేజీలు

నిబంధనలు గాలికొదిలేసిన కార్పొరేట్ యాజమాన్యాలు



హైదరాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నా కార్పొరేట్, ప్రైవేటు సంస్థలు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ..మిగతా 2లో

### మంచిమాట

కోరికలు లేని జీవితాన్ని
నువ్వు కోరుకుంటే..
చింత లేని జీవితం
నీ సొంతం
అవుతుంది.

శుభోదయం

## ఈ ఏడాది వర్షాలు తక్కువే..!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: ఈ ఏడాది వర్షపాతం సాధారణం కన్నా తక్కువగా నమోదు అవుతుందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ తెలిపింది. ఎల్ నినో కారణంగా అధిక వేడి నమోదు అవుతుందని తెలిపింది. దీని ప్రభావం ఉత్తర భారతదేశంలో ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. ఈ ఏడాది సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనా వేసింది. వచ్చే వర్షాకాలంలో అధిక వర్షపాతం నమోదు కావడానికి అవకాశాలు లేవని తెలిపింది. ఇలా జరగడానికి మొదటి కారణం ఎల్ నినో అని పేర్కొంది. ట్రిపుల్-డిప్-లా నినా (భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితలంపై సంవత్సరాల పాటు చల్ల బడడం. ఇది కరవు, విపరీతమైన గాలులు, భారీ వర్షాలకు కారణమవుతుంది) కారణంగా.. నైరుతి రుతుపవనాల వల్ల.. గత నాలుగు సీజన్లలో సాధారణ లేదా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని స్కైమెట్ మేనేజింగ్ డైరెక్టర్ జతిన్ సింగ్ తెలిపారు. ఇప్పుడు లా నినా ముగిసిందని.. ఎల్ నినో ప్రభావం ఎక్కువైందని చెప్పారు. ఇలా.. ఎల్ నినో ప్రభావం పెరిగితే రుతుపవనాలు బలహీన పడి తక్కువ వర్షపాతం నమోదవుతందని తెలిపారు.వర్షపాతం తగ్గడానికి మరో కారణం ఐఓడీ (ఇండియన్ ఓషియన్ డైపోల్). దీన్ని ఇండియన్ నినో అని కూడా అంటారు. దీనివల్ల వర్షాకాలంలో నెలవారీ వర్షపాతంలో వైరుధ్యం ఏర్పడుతుందని స్కైమెట్ పేర్కొంది. దీని కారణంగా ఉత్తరాదిలో వర్షాభావ పరిస్థితులు ఉంటాయని అంచనా వేసింది. దీంతో మధ్య పసిఫిక్ ప్రాంతం చల్లగా ఉంటుంది. ఎల్ నినో వల్ల మధ్య-తూర్పు పసిఫిక్ సముద్రం పైన ఉపరితల గాలి ఒత్తిడి పడిపోతుంది. హిందూ మహా సముద్రంపై ఉపరితల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో భారత దేశంలోకి వీచే నైరుతి రుతుపవనాలు.. పెరూ దేశం తీరం వైపు ప్రయాణిస్తాయి. దీంతో భారత్‌లో వర్షపాతం తగ్గుతుంది. ఇక, లానినో దీనికి పూర్తిగా విరుద్ధం. ఇండియా వైపు అధిక రుతుపవనాలు వీచి.. భారీ వర్షాలు కురుస్తాయి.

## కారు నెంబర్ కోసం రూ.122 కోట్లు ఖర్చు

దుబాయ్: విభిన్నమైన వస్తువులు, ఖరీదైన వాహనాలు ఒక్కోసారి రికార్డు స్థాయి ధరలు పలుకుతూ ఆశ్చర్యానికి గురిచేస్తుంటాయి. తాజాగా ఈ తరహాలోనే ఓ కారు నంబర్ ప్లేట్ భారీ ధర పలికి ప్రపంచ రికార్డు సృష్టించింది. దుబాయ్‌కి చెందిన ఓ సంస్థ వేసిన వీఐపీ నంబర్ ప్లేట్ల వేలంలో 'పీ7' అనే కారు నంబర్ ప్లేట్ 55 మిలియన్ దిర్హామ్ (సుమారు రూ.122కోట్లు)లకు అమ్ముడు పోయింది. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఖరీదైన నంబర్ ప్లేట్లలో ఇదే అత్యధికం కావడం విశేషం.ఖరీదైన కార్ల నంబర్ ప్లేట్లకు సంబంధించి దుబాయ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ఓ వేలం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏఏ19కు సుమారు రూ.10కోట్లకు ఖరీదు చేయగా.. హెచ్31, డబ్ల్యూ78, ఎన్41, ఎక్స్36, జెడ్37, ఏఏ80 నంబర్ ప్లేట్లు కూడా భారీ ధర పలికినట్లు వేలం నిర్వహించిన సంస్థ వెల్లడించింది. వీటితోపాటు కొన్ని మొబైల్ నంబర్లను కూడా వేలం ద్వారా విక్రయించారు. అయితే, కార్ల నంబర్ ప్లేటుకు సంబంధించి ఏఈడీ 52.5మిలియన్లతో అబుదాబీ నంబర్ 'ప్లేట్ 1' సొంతం చేసుకున్న రికార్డును తాజాగా 'పీ7' నంబర్ తిరగరాసింది.

## కొవిడ్ కలవరం

(మొదటిపేజీ తరువాయి)

ఐసీయూ బెడ్ల వివరాలను ఈ మాక్‌డ్రిల్‌లో సేకరించనున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, అంబులెన్సుల వివరాలను తెలుసుకోనున్నారు. దీంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలు, ఆర్టీపీసీఆర్ పరీక్షలు, కిట్ల లభ్యత, పీపీఈ కిట్లు, ఆక్సీమీటర్లు, మాస్కులు (ఎన్-95), వెంటిలేటర్ల సంఖ్య వంటి కీలక అంశాలు గుర్తించి వైద్యారోగ్య శాఖకు నివేదిస్తారు. వీటన్నింటిని పరిశీలించి వైరస్‌ను ఎదుర్కొనే సంసిద్ధతపై కేంద్ర వైద్యారోగ్యశాఖ అంచనా వేస్తుంది. హరియాణాలోని ఝజ్జర్ ఎయిమ్స్‌లో జరిగిన మాక్ డ్రిల్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ పరిశీలించారు.

**6 శాతం దాటిన పాజిటివిటీ రేటు..**

మరోవైపు దేశంలో తాజాగా 5,880 కొత్త కేసులు నమోదయ్యాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 6.91 శాతానికి చేరడం ఆందోళన కలిగిస్తోంది. వైరస్ కారణంగా నిన్న 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో నాలుగు చొప్పున మరణాలు నమోదవ్వగా.. కేరళలో ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. అటు క్రియాశీల కేసుల సంఖ్య 35,199కి పెరిగింది.

## కర్ణాటకలో అమూల్ రగడ

(మొదటిపేజీ తరువాయి)

కుట్రను వేదిక కార్యకర్తలు ఖండించారు. అమూల్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కార్యకర్తలు ప్రయత్నించగా, పోలీసులు రంగప్రవేశం చేసి అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు పెద్ద సంఖ్యలో ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక రక్షణ వేదిక అధ్యక్షుడు టి.ఎ. నారాయణ గౌడ్ నేతృత్వంలోని నిరసనకారులు అమూల్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. వేదిక ఉపాధ్యక్షులు డి.పి. అమూల్ సంస్థ కన్నడ ప్రజల మనోభావాలతో ఆడుకుంటోందని అంజనప్ప పేర్కొన్నారు. కన్నడిగులు నిర్మించిన కేఎంఎఫ్‌ను ధ్వంసం చేసే అవకాశాన్ని తాను అనుమతించబోనని పేర్కొన్నారు. వేదిక ప్రధాన కార్యదర్శి బి. సన్నెరప్ప మాట్లాడుతూ.. వందలాది మంది కార్యకర్తలను పిరికిపందలా అరెస్టు చేయాలని అధికార బీజేపీ ప్రభుత్వం పోలీసులను కోరింది. పోలీసుల దౌర్జన్యాన్ని సవాల్‌గా తీసుకుంటామన్నారు. రాష్ట్ర నలుమూలల్లో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

## మంచి చేసే వారిని గెలిపిస్తేనే త్వరితగతిన అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

తవ్వుదాం, పేపర్ లీక్ చేద్దాం అనేటోళ్లకు ఓటేయవద్దని హితవు పలికారు. చీర్లవంచలో త్వరలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో 350 ఎకరాల్లో ఆక్వా హబ్ ప్రారంభిస్తామని తెలిపారు. అందులో స్థానిక పిల్లలకే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచలో సబ్ స్టేషన్ ప్రారంభించిన కేటీఆర్.. అంబేడ్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడిన మంత్రి కేటీఆర్ పరోక్షంగా బీజేపీని ఉద్దేశిస్తూ తీవ్ర విమర్శలు గుప్పించారు.అభివృద్ధిని కాంక్షించే వాళ్లను గెలిపించుకుందాం గ్రామంలో ఏమైనా ప్రభుత్వ భూమి మిగిలి ఉంటే సొసైటీ బిల్డింగ్ నిర్మిద్దామన్న కేటీఆర్.. దళిత బంధులో భాగంగా నియోజకవర్గానికి వంద యూనిట్లు వస్తే చిన్న గ్రామాల్లోని అర్హులకు పంచి పెట్టామన్నారు. పక్కనే ఉన్న గండి లచ్చక్కపేటలో ఇద్దరు లబ్ధిదారులు కలిసి పౌల్ట్రీ ఫారం పెట్టుకున్నారని పేర్కొన్నారు. చీర్లవంచలో 750 గడపలుంటే 830 మందికి పెన్షన్లు వస్తున్నాయన్న మంత్రి కేటీఆర్.. 18 ఏళ్లు పైబడిన వాళ్లు ఉండి ప్యాకేజీ రాకపోతే ఇప్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. దీని నిర్మాణం చేపడితే పలు గ్రామాల వాసులు వలస పోయినట్లు చెబుతున్నారు. కానీ నీళ్లు వచ్చిన తర్వాత వాళ్లందరూ తిరిగి వస్తున్నారు.' మంత్రి కేటీఆర్.

## ప్రపంచ కుబేరులు బికారులైతే ఇలాగే ఉంటారు..!

(మొదటిపేజీ తరువాయి)

ఎలా ఉంటారని ఊహిస్తూ ఓ వ్యక్తి వెల్లడించిన ఇమేజ్‌లు నెట్టింట వైరలవుతున్నాయి. జెఫ్ బెజోస్ నుంచి ఎలన్ మస్క్ వరకూ పలువురు బిలియనీర్లు బికారులుగా పుడితే ఎలా ఉంటారనే ఊహకు ఈ చిత్రాలు ఊపిరిపోశాయి. ఆర్టిస్ట్ గోకుల్ పిళ్లై మిడ్‌జర్నీ యాప్తో ప్రపంచ కుబేరులను పేదలుగా ఆయా ఫోటోల్లో మార్చేశారు. ఈ చిత్రాల్లో డొనాల్డ్ ట్రంప్, బిల్ గేట్స్, ముఖేష్ అంబానీ, మార్క్ జుకర్‌బర్గ్, వారెన్ బఫెట్, జెఫ్ బెజోస్, మస్క్ వంటి సంపన్నులు పేదలుగా కనిపించారు.మురికివాడల్లో వీరంతా నిలుచుని, చిరిగిన బట్టల్లో కనిపిస్తారు. ఈ పోస్టుకు ఇప్పటివరకూ 10,000 లైక్స్ లభించాయి. స్లమ్‌డాగ్ మిలియనీర్స్.. (ఈ లిస్ట్‌లో ఎవరినైనా చేర్చడం మర్చిపోయానా?) అని పోస్టుకు క్యాప్షన్ ఇచ్చారు.

# అవార్డులు ఫుల్లు... నిధులు నిల్లు

(మొదటిపేజీ తరువాయి)

దయాకర్‌రావు, సీఎం కార్యాలయ కార్యదర్శి స్మిత సబర్వాల్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. 50 ఎకరాల విస్తీర్ణంలో రూ. 1212 కోట్లతో ప్రతి రోజు 540 బిలియన్ లీటర్లను శుద్ధి చేసే అతిపెద్ద ప్లాంట్ అని, గ్రామీణ భారతదేశంలోనే ఇది అతి పెద్దదన్నారు. అత్యుత్తమ టెక్నాలజీ, అత్యాధునిక యంత్రాలను ఇందులో వినియోగిస్తున్నామని, రాబోయే 50 ఏండ్లలోనూ నీటి కరువు ఉండొద్దన్న దూరదృష్టితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. తద్వారా సిద్దిపేట, జనగామ, మేడ్చల్, భువనగిరి జిల్లాలతోపాటు మెదక్, సూర్యాపేట, మహబూబ్‌నగర్‌లో కొంత ప్రాంతాలకు మంచినీళ్లు అందుతాయని, వీటి ద్వారా సిద్దిపేట, గజ్వేల్, మేడ్చల్, దుబ్బాక, ఆలేరు, జనగామ, భువనగిరి, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, తూప్రాన్, జనగాం, భువనగిరి, యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు, పోచంపల్లి, మేడ్చల్, ఘట్‌కేసర్, దిండిగల్, గుండ్లపోచంపల్లి, తిరుమల్‌గిరి మున్సిపాలిటీలకు నీరందించబోతున్నామన్నారు. నీటిశుద్ధి కేంద్రం సామర్థ్యం 540 ఎల్ఎండి కాగా ప్రస్తుతం 50 శాతం అంటే 270 ఎల్ఎండి ట్రయల్ రన్‌ను నిర్వహించామన్నారు. ప్రపంచంలోనే మానవ నిర్మిత అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్న సాగర్ అన్నారు. ప్రతి యేటా 7 టిఎంసీల నీటిని వాడుకునేందుకు అవకాశం ఉందని, తద్వారా ఏడు జిల్లాలు, 10 అసెంబ్లీ, 16 మున్సిపాలిటీలతోపాటు 1922 గ్రామాలకు నీరందించబోతున్నామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు నీటిని అందిస్తున్న వాటి నుండే వాడుకుంటున్నామని, మంగోలు ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుండి నీటిని వాడుకోవడం మొదలైతే హైదరాబాద్‌కు అదనంగా 300 మిలియన్ లీటర్ల నీరు మిగులుతుందని, వీటి ద్వారా ఓఆర్ఆర్ లోపల గ్రామాలకు ఈ నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి సరఫరాకు ఆటంకం ఉండబోదని, ఎల్ఎండి నుండి సిద్దిపేటకు నీరు తెచ్చుకోవడానికి రెండు పంప్ హౌజ్‌లు అవసరం కాగా, ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో నీటి సరఫరా ఆగిపోయేదని, ఇకపై ఆ బాధ ఉండబోదన్నారు. గురుత్వాకర్షణ ద్వారా మంచినీటి సరఫరాకు అవకాశం ఉండడంతో ఒక్క టిఎంసీ నీళ్లు మల్లన్న సాగర్‌లో ఉన్నా వాడుకునే గొప్ప సాంకేతికత తో ఇంజనీర్లు రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు ప్రజల సంక్షేమం, వారికి ఆరోగ్య పరిరక్షణ కోసం పాటుపడుతుంటే కేంద్రం మాత్రం వివక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని మోదీ ప్రారంభించిన సమయంలో ఎంతో మెచ్చుకున్నారని 34 వేల కోట్ల రాష్ట్ర సొంత నిధులతో పథకాన్ని ప్రారంభించి విజయవంతంగా మూడేళ్లలో ప్రతి ఇంటికి నల్లా ద్వారా సురక్షిత నీటిని అందించామని, ఈ పథకాన్ని కాపీ కొట్టి హర్ ఘర్ కో జల్ అంటూ కేంద్ర ప్రభుత్వం నీటిని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అద్భుతమైన పథకానికి సహకారం అవసరమని, స్వయంగా నీతి ఆయోగ్ 13 వేల కోట్లు చెల్లించాలని సిఫారసు చేసినా బుట్టదాఖలే అయిందన్నారు. గుజరాత్, గోవాలలో అభివృద్ధికి నిధులిస్తూనే తెలంగాణకు ఎందుకివ్వడం లేదని, ఇది పక్షపాత వైఖరి కాదా అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడిగిన డిపిఆర్, డిజైన్స్, ఎస్టిమేషన్స్ అన్నీ ఇచ్చినా మొండిచేయే మిగిలిందన్నారు. కాళేశ్వరం నుండి మల్లన్న సాగర్‌కు 240 కి.మీ.ల ప్రయాణం కాగా, 550 మీటర్ల ఎత్తుకు నీటిని తీసుకువచ్చి తాగు, సాగునీటి కష్టాలను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. భగీరథ పథకం కేవలం మంచినీటిని అందించే పథకం మాత్రమే కాదని, ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలను పెంచేందుకు దోహదపడిందన్నారు. కొత్తగూడెం, భద్రాద్రి వంటి ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా అనంతరం సీజనల్ వ్యాధులు మాయమయ్యాయన్నారు. గతంలో నీటి కోసం కిరాయి ట్యాంకులు, అద్దె బావులు, మినీ ట్యాంక్‌లు, కొత్త బోరుబావుల తవ్వకాలు వంటివి ఉండేవని, ప్రస్తుతం అవేవీ లేకుండా మంచినీటిని అందిస్తున్న ఘనత తమదే అన్నారు. అప్పుడున్న వసతులే ఇప్పుడూ ఉన్నాయని, మరి నాడు పరిస్థితులు అలా ఎందుకున్నాయి, ఇప్పుడెందుకు ఇలా ఉన్నాయో ఆలోచించాన్నారు. ప్రజల కోసం పని చేయాలనే మనసున్న నాయకుడుంటే ఫలితాలే ఇలానే ఉంటాయన్నారు. నాడు సముద్రం పాలైన నీళ్లను నేడు దూరదృష్టితో అద్భుతమైన పరిజ్ఞానంతో ప్రజా అవసరాల కోసం వాటిని ఎలా వాడాలో చూపించి పట్టుదలతో ప్రాజెక్టులు నిర్మించి ప్రజల కన్నీళ్లు తుడిచిన అపర భగీరథుడు కేసీఆర్ అన్నారు. నాడు అంబలి కేంద్రాలు, ఆకలి చావులకు నెలవైన తెలంగాణ నేడు సగం దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందన్నారు. బిఆర్ఎస్ ఏం చేసిందనే వారికి పండిన పంటలు, నిండిన చెరువులే సాక్ష్యం కాదా అని చెప్పుకువచ్చారు. నాడు చెరువులన్నీ నెర్రలు వారితే నేడు మండుటెండల్లో మత్తళ్లు దూకుతున్నాయని, ఒకప్పుడు వ్యవసాయం దైవాదీనమైతే, నేడు వ్యవసాయం స్వర్ణయుగంగా మారిందన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో భూ ఉపరితల నీటిని ఇంటింటికి స్వచ్ఛమైన నీరుగా మార్చి ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్ర ఆయా రాష్ట్రాల్లో హర్ ఘర్ కో జల్ పేరుతో కేవలం 55 లీటర్ల నీటిని మాత్రమే అందిస్తుందన్నారు. ఉపరితల నీటితో అనేక లాభాలుంటాయని, అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా, గోదావరి నీళ్లను మిషన్ భగీరథతో అనుసంధానం చేసి మంచినీటిని అందిస్తూ వస్తుందన్నారు. భూ ఉపరితల నీళ్లలో ఆరోగ్యం ఇమిడి ఉంటే భూమి లోతుల్లో నుండి తీస్తున్న నీటిలో ఫ్లోరైడ్ ఉంటుందని, ఒకప్పుడు ఫ్లోరోసిస్‌తో బాధపడ్డ నల్లగొండ నేడు మిషన్ భగీరథ పుణ్యమా అని సగర్వంగా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిపి సుగుణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే ఎన్నికల్లో ఏ ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా
## అసెంబ్లీ గేటు తాకనివ్వను

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు ఆదివారం కొత్తగూడెంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం తర్వాత పొంగులేటిని, జూపల్లిని పార్టీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పొంగులేటి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ..... ఎన్నో విషయాల్లో కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి మోసపో యానని.. పార్టీలో చేరిన చాలా కాలం తర్వాత వీరి గురించి తెలిసి జ్ఞానోదయం అయిందనన్నారు. ఎన్నో విషయాలల్లో తనను వాడుకొ ని నమ్మక ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. పొంగులేటి పార్టీలోనే లేనన్నారని.. పార్టీలో లేని వ్యక్తిని ఇప్పుడు ఎట్లా సస్పెండ్ చేస్తారని ధ్వజమెత్తారు. భవిష్యత్తులో తనలాంటి అసంతృప్త నేతలను ఏకం చేసి తానేంటో చూపిస్తానన్నారు. మూడున్నర నెలలుగా బీఆర్ఎస్ పై తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్నా.. ఇప్పుడు సస్పెండ్ చేయడం హాస్యాస్పదమన్నారు. ఉమ్మడి జిల్లాలోనే కాదు రాష్ట్ర రాజకీయాలనే మలుపుతిప్పే ప్రయత్నం చేస్తానని... సమయం ఆసన్నమైందని, అన్నిజిల్లాల్లో తనలాగా బాధపడే అందరినీ కలిసి వారితోనే నిర్ణయం తీసుకుంటానన్నారు. అతికొద్ది రోజుల్లోనే జెండా, ఎజెండా. ప్రకటించబోతున్నాను సిద్ధంగా ఉండండంటూ ఈ సందర్భంగా పొంగులేటి చెప్పారు.

## బీజేపీ డైరెక్షన్‌లో గవర్నర్

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఆయా కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లతో కలిసి మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. ఎప్పుడైనా రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను మరుసటి రోజు కానీ, తప్పని పరిస్థితుల్లో మూడు రోజుల్లో అయినా గవర్నర్ ఆమోదం తెలపాల్సి ఉంటుందని, అయితే రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లును గవర్నర్ వద్ద ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పాస్ చేసిన బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదంటూ సర్కారు సుప్రీం కోర్టు మెట్లు ఎక్కితే తప్ప బిల్లులు ఆమోదించబడడం లేదన్నారు. ఏడు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో పెట్టడమే కాకుండా కోర్టు మెట్లు ఎక్కడంతో ఆమోదించడం, మరికొన్ని పెండింగ్‌లో పెట్టడం, మరికొన్ని బిల్లులు రాష్ట్రపతి పరిశీలన కోసం పంపడం రాష్ట్ర ప్రగతికి విఘాతమవుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగా భాజపా కుట్ర చేస్తూ గవర్నర్‌ను చేత ఈ పనులను చేయిస్తుందన్నారు. భాజపా వైఖరి చూస్తుంటే పిల్లల చదువుల కంటే రాజకీయాలే ముఖ్యమనే ధోరణిలు కనిపిస్తున్నాయని, ఇలాంటి పరిణామాలు రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా ఇప్పటి వరకు ట్రైబల్ యూనివర్సిటీ ఊసే లేదని, ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా లేదు, గిరిజన యూనివర్సిటీకి పైసా ఇవ్వరు, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు, ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుందన్నారు. గవర్నర్, భాజపా తీరు చూస్తుంటే రాష్ట్ర ప్రయోజకులెవరో, నిరోధకులెవరో ప్రజలందరికీ తెలుసని, పదవులు శాశ్వతం కాదని, ప్రజలు, ప్రజాస్వామ్యమే శాశ్వతమని, సరైన సమయంలో ప్రజలు సరైన విధంగా స్పందిస్తారన్నారు. సుప్రీం కోర్టు మెట్లెక్కితే గవర్నర్ కొన్ని బిల్లులను ఆమోదించడాన్ని తాము స్వాగతిస్తున్నప్పటికీ అన్ని బిల్లులను ఆమోదించాలని కోరుతున్నామన్నారు.

### పూలే ఆశయాలు, కార్యాచరణ
## నేటికీ స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)

గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జ్యోతిబా పూలే దాదాపు రెండు వందలం ఏండ్ల క్రితమే కార్యాచరణ చేపట్టారని సీఎం పేర్కొన్నారు. వారు అనుసరించిన సామాజిక సమానత్వ పంథా, నాటి భారతీయ సమాజంలో కొనసాగుతున్న సాంప్రదాయ సామాజిక విలువలను, వ్యవస్థలను సమూలంగా మార్చివేసేందుకు బాటలు వేసిందని కేసీఆర్ తెలిపారు. గుణాత్మక మార్పు దిశగా.. దేశంలోని స్త్రీలు, దళిత బహుజనులు ఉద్యమించేలా పూలే కార్యాచరణ పురికొల్పిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

పూలే ఆశయాలను నెరవేర్చే దిశగా..

మహాత్మా పూలేను డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ స్వయంగా తన గురువుగా ప్రకటించుకున్నారని సీఎం గుర్తు చేసుకున్నారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం.. జ్యోతిబా పూలే అందిం చిన స్ఫూర్తితో 'వికాసమే వివక్షకు విరుగుడు' అనే విధానాన్ని అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నదని సీఎం స్పష్టం చేశారు.

**ఎస్సీ, ఎస్టీల ప్రగతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు..**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ఎక్కువ శాతం బహుజన వర్గాలు లబ్ధిదారులుగా వున్నారని సీఎం తెలిపారు. అందరితో పాటుగా దళితబంధు, షెడ్యూల్ కులాలు, తెగల ప్రత్యేక ప్రగతినిధి, అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్, ఎస్సీలకు నైపుణ్య శిక్షణ, ఎస్సీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, షెడ్యూల్ తెగల ప్రత్యేక ప్రగతి నిధి, పారిశ్రామికవేత్తలకు అండగా టీఎస్ ప్రైడ్, ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గిరిజనులకు ఆత్మగౌరవ భవనాలు, గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలు వంటి అనేక కార్యక్రమాలను, ఎస్సీ ఎస్టీల ప్రగతి కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు.

**అన్ని వర్గాలకు సమానత్వం ఆవిష్కరిస్తాం..**

అణగారిన వర్గాలు, బహుజనుల సమగ్ర వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వారి సామాజిక, ఆర్థిక ఆత్మగౌరవాలను ద్విగుణీకృతం చేస్తున్నాయని సీఎం అన్నారు. తెలంగాణలో సాధిస్తున్న విజయాలు దేశానికి ఆదర్శంగా నిలిచిన నేపథ్యంలో భారత సమాజంలో అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు సమానత్వం ఆవిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తన కార్యాచరణను కొనసాగిస్తూనే ఉంటుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## మూడు బిల్లులకు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

బిల్లుకు ఆమోదముద్ర వేయడం, సమ్మతిని నిలుపుదల చేయడం, రాష్ట్రపతి పరిశీలన కోసం పంపడం, పునఃపరిశీలనకు మళ్లీ శాసనసభకు పంపడం.. అనే నాలుగు మార్గాల్లో ఏదో ఒకదాన్ని మాత్రమే అనుసరించాలి. అలా చేయకుండా బిల్లులను నిరవధికంగా పెండింగ్లో పెట్టడం రాజ్యాంగ నిబంధనల పరిధిలోకి వస్తుందా? శాసనసభ బిల్లులు పాస్చేసి పంపిన చాలా కాలం తర్వాత కూడా వాటిపై ఎలాంటి అభిప్రాయం వ్యక్తంచేయకుండా అలాగే ఉంచుకోవడం రాజ్యాంగబద్ధమేనా?'' అని పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించింది. విచక్షణాధికారాన్ని ప్రయోగించడమంటే అసెంబ్లీ పాస్చేసిన బిల్లులపై ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండటం కాదని పేర్కొంది. చట్టసభలు ఆమోదించిన బిల్లులను ఇలా పెండింగ్లో పెట్టడమంటే శాసనసభ అధికారాలను రద్దుచేయడం కిందికే వస్తుందని తెలిపింది.

## వరంగల్ సీపీ లెక్క తేలుస్తాం...
### బండి సంజయ్ వార్నింగ్

(మొదటిపేజీ తరువాయి)

లేదన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై లాఠీ చార్జ్ చేసిన మూర్ఖుడు, తెలంగాణ ప్రజలని దోచుకుంటున్న మూర్ఖుడు.. ప్రజలను అరిగోస పెడుతున్న మూర్ఖుడు కేసీఆర్ అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తనకు బెయిల్ రావద్దు అని ఎలా అంటాడని బండి సంజయ్ ప్రశ్నించారు. తన ఫోన్‌ను ఎవరు ఎత్తుకు వెళ్తారు.. పోలీసులే తన ఫోన్‌ను దొంగిలించారని ఆరోపించారు. ప్రశాంత్ వాట్సాప్ చేస్తే తాను సాయంత్రం 5 గంటలకు చూసుకున్న అంటున్నారు. కానీ ఎగ్జామ్ 11:30కి అయిపోయింది కదా? అన్నారు. వరంగల్ సీపీ రంగనాథ్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. ఆయన విజయవాడ, ఖమ్మం, వరంగల్‌లో ఏమేమి దందాలు చేసాడో తెలుసన్నారు. అన్ని బయటకి తీసుకోస్తామన్నారు. అమాయకుల మీద ఆరోపణలు తప్ప ఇంకేమీ చేయలేదని విమర్శించారు. దమ్ముంటే తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.విశాఖ ఉక్కు ప్లాంట్ పై కేసీఆర్‌కి ఏం అవసరమని బండి సంజయ్ ప్రశ్నించారు. నిజాం- షుగర్ ఫ్యాక్టరీ తెరవమంటే తెరవడు... కానీ పక్కనోళ్ళవి కావాలా అని చురకలంటించారు. బయ్యారం ఫ్యాక్టరీ తెరిచి 20 వేల మందికి ఉద్యోగాలు ఇస్తా అని కేసీఆర్ 2018లో హామీ ఇచ్చాడని.. ఇంత వరకు నెరవేర్చలేదన్నాడు. అటు సింగరేణిలో 20 వేల కోట్లను డైవర్ట్ చేశాడని.. 62 వేల ఉద్యోగుల సంఖ్యల ఇవాళ సగానికి తగ్గించారని మండిపడ్డారు.

**'బలగం'పై ప్రశంసలు..**

బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బండి సంజయ్ బలగం చూశారు. బలగం అద్భుతంగా ఉందన్నారు. తన పార్లమెంట్ పరిధిలోని దర్శకుడు వేణు ఈ తీయడం గర్వంగా ఉందన్నారు. సనాతన ధర్మంలోని గొప్పదనాన్ని చిత్రం చక్కగా చూపించారన్నారు. ఎవరైనా చనిపోతే 11 రోజుల పాటు కార్యక్రమాలు చేసుకోవడం ప్రస్తుతం అలవాటుగా మారిందన్నారు. వేణుకు ఈ తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందో తెలియదని.. తెలంగాణ సమాజం కోసం వేణు బలగం తీశాడని అన్నారు. దర్శకుడు వేణు, నటీనటులకు నా అభినందనలు తెలిపారు బండి సంజయ్.

## కేసీఆర్ వద్ద లక్షల కోట్ల రూపాయల దోపిడీ సొమ్ము

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. అక్రమ సొమ్ముతో పార్టీలను కొనాలనుకుంటు న్నారని, విపక్షాలకు ఇవ్వడానికి అన్ని కోట్లు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు. దేశంలోని రాజకీయాలను కార్పొరేట్ రాజకీయాలుగా చేశా రని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సిద్ధాంతాలతో నడిచే రాజకీయ పార్టీలను ఎన్నికల నిర్వహణకు, ప్రజా ప్రతినిధుల కొనుగోళ్లకు నిధులు లేవని.. కాబట్టి మీకు కావల్సిన వేల కోట్ల రూపాయలను నేను సమకూరుస్తాను.. నన్ను నాయకుడిగా మీరు స్వీకరించండి అంటూ సీఎం కేసీఆర్.. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో బేరసారాలు మొదలుపెట్టారన్నారు. ఏపీలో జరిగిన ఎన్నికల్లోనూ కేసీఆర్ వేల కోట్లు ఖర్చు పెట్టారనే వార్తలు వచ్చాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా వందలాది కోట్లు ఖర్చు పెట్టాలన్న ఆలోచన తప్ప, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని లేదని ఆరోపించారు.

## బీఆర్ఎస్ నుంచి జూపల్లి, పొంగులేటి సస్పెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

అసంతృప్తితో ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో ఆయనకు విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పలు సందర్భాల్లో బహిరంగంగానే ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వంపై జూపల్లి విమర్శలు చేశారు. కొల్లాపూర్ బీఆర్ఎస్‌లో జూపల్లి వర్గం అసమ్మతి కారణంగా నష్టం జరుగుతోందని ఆ పార్టీ భావించింది. దీంతో గతంలో మంత్రి కేటీఆర్ సైతం ఆయనతో మాట్లాడినా ఫలితం లేకపోయింది.మరోవైపు ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతకొంతకాలంగా కేసీఆర్, బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. పార్టీ మారతారని ఇటీవల ప్రచారం జరుగుతున్నా అది కార్యరూపం దాల్చలేదు. కొద్దిరోజులుగా ఆత్మీయ సమావేశాల పేరుతో జిల్లాలోని తన వర్గం నేతలతో ఆయన భేటీ అవుతున్నారు. ఆయా సమావేశాల్లో కేసీఆర్ కుటుంబంపై విమర్శలు చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో జూపల్లి, పొంగులేటిని బీఆర్ఎస్ సస్పెండ్ చేసింది.

## సెలవుల్లోనూ కాలేజీలు

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నా రు. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలకు జూన్ 1 వరకు వేసవి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయినా.. చాలా ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు సెలవులు ఉన్నప్పటికీ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నాయి. ఈ కళాశాలల్లో ఇంటర్ పరీక్షలు ముగిసిన వారం రోజుల తర్వాత తరగతులు ప్రారంభించి విద్యార్థులను హాజరు పరుస్తున్నారు. నగరంలోని దాదాపు అన్ని కార్పొరేట్ కళాశాలలు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించి మెరుగైన ఫలితాల కోసం తరగతులు నిర్వహిస్తున్నామని, తద్వారా విద్యార్థులు ద్వితీయ సంవత్సరానికి మెరుగ్గా ప్రిపేర్ అవుతారని పేర్కొన్నారు. ఈ కాలేజీలు పోటీ పరీక్షలకు కూడా తరగతులు నిర్వహిస్తున్నాయి. ఆ తర్వాత అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 25 మధ్య దసరా సెలవులు ఉంటాయి. బోర్డు 227 పని దినాలు మరియు 77 సెలవు/ఆఫ్ రోజులను ప్లాన్ చేసింది. వచ్చే విద్యా సంవత్సరంలో జూనియర్ కాలేజీలకు కనీసం 220 పనిదినాలు ఉండాలని ఆదేశించింది. అర్ధ-వార్షిక పరీక్షలు ఒక నెల తర్వాత నవంబర్లో 20 నుండి 25 వరకు మరియు జనవరి 13, 2024, జనవరి 16 మధ్య సంక్రాంతి సెలవులు ఉంటాయి.

# ఒక్క అంగుళం కూడా తీసుకోలేరు

(మొదటిపేజీ తరువాయి)

అని తేల్చి చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు గ్రామం, భారతదేశానికి తూర్పు వైపున ఉన్న కిబితూ నుండి అమిత్ షా 'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014కి ముందు ఈశాన్య ప్రాంతమంతా అస్తవ్యస్తంగా ఉండేదని, అయితే ప్రధాని మోడీ తీసుకొచ్చిన 'లుక్ ఈస్ట్' విధానం కారణంగా గత 9 ఏళ్లలో ఈశాన్య ప్రాంతం ఇప్పుడు దేశాభివృద్ధికి దోహదపడే ప్రాంతంగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో అమిత్ షా భారత సైన్యాన్ని, సరిహద్దు పోలీసులను కొనియాడారు. ''సరిహద్దు ప్రాంతాల్లో మన ఐటీబీపీ జవాన్లు, సైన్యం పగలు, రాత్రులు శ్రమిస్తున్నందున.. ఈరోజు దేశం మొత్తం ప్రశాంతంగా నిద్రపోగలుగుతోంది. ఈరోజు మన భారత్‌పై ఏ ఒక్కరూ డేగకన్ను వేయలేరని మనం గర్వంగా చెప్పుకోవచ్చు'' అని పేర్కొన్నారు.

గత వారం అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ భూభాగానికి చెందినవిగా చైనా పేర్కొంటూ, వాటికి పేర్లు మార్చింది. జాంగ్నన్ చైనా భూభాగమని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ పేర్కొన్నారు. అంతేకాదు.. జాంగ్నన్‌లో భారతీయ అధికారులు పర్యటించడం తమ భౌగోళిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడం అవుతుందని.. సరిహద్దుల్లో శాంతి, సామరస్యతకు విఘాతం ఏర్పడుతుందని ఆయన అన్నారు. అయితే.. భారత్ మాత్రం అరుణాచల్ ప్రదేశ్ దేశంలో విడదీయరాని భాగమని ఎప్పుడూ చెప్తూనే ఉంది. చైనా తన స్వంత ఆవిష్కరణ పేర్లను పెట్టడం వల్ల గ్రౌండ్ రియాలిటీ మారదని కూడా తేల్చి చెప్పింది. దీనిపై విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ.. ''చైనా ఇలాంటి ప్రయత్నాలు చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో చాలాసార్లు ఇలాంటి ప్రయత్నాల్ని మేము తిప్పికొట్టాం. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని భాగం. చైనా ఆయా ప్రాంతాల పేర్లను మార్చినంత మాత్రాన గ్రౌండ్ రియాలిటీ ఎప్పటికీ మారదు'' అంటూ చెప్పుకొచ్చారు. యునైటెడ్ స్టేట్స్ కూడా.. స్థానిక ప్రాంతాల పేర్లు మార్చి, అరుణాచల్ ప్రదేశ్‌ను తమ భూభాగమని చెప్పుకోవడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించింది.

**చైనా అభ్యంతరం..!** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించనుండటంపై చైనా అసహనం వ్యక్తం చేసింది. అక్కడ అధికారిక కార్యక్రమాలు చేపట్టడం చైనా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది.

ఏప్రిల్ 2వ తేదీన చైనా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని 11 ప్రదేశాలకు మాండరీన్ పేర్లను పెట్టింది. ఈ విషయాన్ని చైనా పౌరవ్యవహారాల శాఖ ప్రకటించింది. ఈ మేరకు అరుణాచల్‌ను దక్షిణ టిబెట్గా చూపిస్తున్న మ్యాప్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో షా పర్యటనపై ఓ ఆంగ్ల వార్త సంస్థ చైనా విదేశాంగశాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్‌ను ప్రశ్నించింది. దీనికి ఆయన స్పందిస్తూ 'జాంగ్నన్(అరుణాచల్ ప్రదేశ్కు చైనా పెట్టిన పేరు) చైనా భూభాగం. అక్కడ భారత అధికారులు పర్యటించడం మా భౌగోళిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమే. ఈ చర్య శాంతికి ఏమాత్రం తోడ్పడదు'' అని పేర్కొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ గుగులోత్ పద్మావతి రవినాయక్



కురవి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నేడు కురవి మండలం నేరడ ఎలుక చెట్టు తండా గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారభించారు..ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ అంబరీష సర్పంచ్ అమ్రిబాయి, వార్డు సభ్యులు వీరన్న, భాస్కర్,సర్వన్,మాళోత్ శంకర్, మల్లెపాక మధు, వైద్యులు ,ఆశావర్కర్లు,అంగన్ వాడి కార్యకర్తలు,గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## చిరంజీవి సాత్విక్‌ను ఆశీర్వదించిన బిఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి

- బీఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య
- బీఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్



కురవి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నేడు కురవి మండల కేంద్రము ఓం పంక్షన్ హాల్ లో జరిగిన అయ్యగారి పల్లి వాస్తవ్యులు బి ఆర్ ఎస్ యూత్ మండల నాయకులు బుడిగె మధు -అమల కుమారుడు చి: సాత్విక్ అన్న ప్రాసన వేడుకకు హాజరై వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు బానోత్ రమేష్, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాళోత్ సూర్య, బి ఆర్ ఎస్ వి డోర్నకల్ నియోజకవర్గ నాయకులు బానోత్ గణేష్,బి ఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్,మైనారిటీ జిల్లా సీనియర్ నాయకులు మధార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలు

- కడియం యువసేన ఆధ్వర్యంలో డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలు




స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 10, మనం న్యూస్ : కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య జన్మదినం సందర్భంగా హనుమకొండ లోని స్వగహంలో కడియం యువసేన ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో కేక్ కటింగ్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కడియం యువసేన సభ్యులు మొక్కలు, పూల బొకేలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన కడియం యువసేన సభ్యులకు మరియు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిదులు, కడియం యువసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుమలాయపల్లిలో ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ప్రత్యేక పూజలు



రాయపర్తి, ఏప్రిల్ 10, మనం న్యూస్ : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో 40 రోజుల తరువాత జరిగే మండలాభిషేకం (తిరుగు పండుగ) పూజ కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆధ్యాత్మికతో సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ఉభయ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ట్రస్మా టీ – శాట్ ఒలింపియాడ్ అవార్డ్ అందుకున్న ఆదిరెడ్డి



భీమదేవరపల్లి, ఏప్రిల్ 10, మనం న్యూస్ : తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా), ఈ – అభ్యాస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ట్రస్మా టీ – శాట్ ఒలింపియాడ్ – 2022 అవార్డ్ ను ములుకనూర్ ఎస్ఆర్కె స్కూల్ కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అందుకున్నారు. ఆయనతో పాటు ముల్కనూర్ న్యూ మాడల్ స్కూల్ డైరెక్టర్ చెప్యాల గోపాల్ రెడ్డి, కొత్తకొండ సిలోయం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ అచ్చ అశోక్ అవార్డ్ అందుకున్నారు. ఆదివారం కరీంనగర్ రంగినేని గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో ట్రస్మాలో వివిధ సేవలు అందించిన వారికి అవార్డులు ప్రధానం చేశారు. ట్రస్మా ఆవిర్భావం నుండి మండల అధ్యక్షుడు స్థాయి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరకు అందించిన సేవలకు గాను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



మహబూబాబాద్, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి): పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మహ బూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ కోరారు. ప్రజావాణిలో భాగంగా సోమవారంనాడు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్వీకరించారు.అనంతరం వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.అంతే కాకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టప్రకారం పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11: నుండి మద్యాహ్నం 2:00 వరకు ఫిర్యాధుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి అందుబాటులో ఉంటానని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఇంకెన్నాళ్లు అనుభవించాలి సారు ఈ బాధలు





- 50 ఫీట్ల రోడ్లకు అడ్డంగా ప్లాట్లు
- కలెక్టర్ ముందుకు కాలనీ వాసులు
- మున్సిపల్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు.
- అయినా రోడ్డుకు ఫ్రీ కాస్ట్ వాల్స్ అడ్డమే
- రోడ్ ను అమ్ముకున్నారు అవి మా వే ప్లాట్లు అడ్డంగా కాంపౌండ్ వాల్స్
- మున్సిపల్ అధికారుల సూచనలకు విరుద్ధంగా రోడ్డు ఆక్రమణ

జనగామ, ఏప్రిల్ 10, మనం ప్రతినిధి : కౌన్సిలర్ సూచనల మేరకు 50 ఫీట్ల రోడ్డులో ఉన్న చెత్తను తొలగిస్తే కాలనీ వాసులపై కేసు నమోదు చేసి ఒత్తిడికి గురి చేస్తున్నారంటూ జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో కలెక్టర్ శివలింగయ్యకు కాలనీవాసులు దండం పెడుతూ న్యాయం చేయండి సార్ అంటూ వినతిపత్రం అందించారు. గ్రీవెన్స్ లో కలెక్టర్ కు అందించిన వినతి పత్రాన్ని జనగామ ఆర్డిఓ మధుమోహన్ కు అప్పగించారు. ఆర్డిఓ మధుమోహన్ ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీ వాసులు మాట్లాడుతూ సార్ ఇంకెన్నిసార్లు ఇస్తే సమస్య పరిష్కారం అవుతాదో చెప్పాలి సార్ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల సూచనలు బేఖాతర్ చేస్తూ ప్లాట్లు అంటూ రోడ్డు అడ్డంగా ఫ్రీ కాస్ట్ వాల్స్ నిర్మాణం చేసి కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ జిఎంఆర్ కాలనీ నుంచి వెళ్లే 50 ఫీట్ల రోడ్డు సమస్య పరిష్కారం కాకపోతే ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు నేరుగా తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# పేరు ఊరు నిల్..! ప్రభుత్వ అనుమతి ఫుల్....!!





నర్సంపేట, ఏప్రిల్ 10, మనం న్యూస్ : రైస్ మిల్ పై పేరు, ఊరు ఉండదు ఐనా... ప్రభుత్వం ధాన్యం కొనుగులు చేసి బియ్యంను నూర్చి ప్రభుత్వానికి ఇచ్చేలా అనుమతిని ఇచ్చిన నాగుర్లపల్లె గ్రామ సమీపంలో వెంకటేశ్వర రైస్ మిల్ లో చోటు చేసుకొంది. వివరాలలోకి వెళ్ళితే నాగుర్ల పల్లె గ్రామస్థుల సమాచారం మేరకు మిల్ వద్దకు వెళ్లి చూడగా ప్రభుత్వం సుమారు 18000 వేల ధాన్యపు బస్తాలు కొనుగోలు చేసి రైస్ మిల్ కు అప్పగించగా ప్రభుత్వానికి 2 లారీల బియ్యం ప్రభుత్వానికి పంపిచినట్లుగా తెలియజేశారు. నర్సంపేట సివిల్ సప్లై అధికారి వినోద్ కుమార్ ను వివ రణ కోరగా ప్రభుత్వానికి 18000 వేల ధాన్యం నకు 18 లారీలు బియ్యం ఇవ్వాలని ఇప్పటి వరకు 2 లారీలు మాత్రమే పంపించారని తెలియజేశారు కానీ మిగితా 16 లారీల బియ్యం రావాల్సి ఉంది. 16 లారీల బియ్యానికి సుమారు 16 వేల ధాన్యం బస్తాలు మిల్లులో ఉండాలన్నారు. మిల్లులో సుమారు 5 వేల ధాన్యం బస్తాలు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి ఇవ్వవలిసిన 16 లారీల బియ్యం ఎలా....? ప్రభుత్వ అధికారుల పర్యవే క్షణ లేకపోవడమే రైస్ మిల్లులు యాజమాన్యం బియ్యంను బ్లాక్ దందా చేసి ఖజానాను నింపుకొని ప్రభుత్వానికి గండికొడుతున్నారు. ఇప్పటిక యినా సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్ పై చర్యలు తీసుకొని ప్రభుత్వా నికి లాభము చేకూరుస్తారా లేదా వదిలేస్తారా వేచి చూడాల్సిందే మరీ...

# సౌత్ ఏషియా రీజనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన నున్న మేయర్

- ఖాట్మండులో సోమవారం నుండి 3 రోజుల పాటు నిర్వహణ...
- నగరంలో అవలంబిస్తున్న శానిటేషన్ విధానాలను వివరించనున్న మేయర్



జిడబ్ల్యూఎంసీ, ఏప్రిల్ 10, మనం న్యూస్ : నేపాల్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు సౌత్ ఏషియా రీజనల్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం నేపాల్ దేశం లోని ఖాట్మండు కు బయలుదేరి వెళ్ళా రు. యునైటెడ్ సిటీస్, స్థానిక ప్రభుత్వాలు ఆసియా పసిఫిక్ (యుసిఎల్‌జిఏఎస్‌పిఏసి), మున్సిపల్ అసోసియేషన్ ఆఫ్ నేపాల్ (ఎంయుఏఎన్), ఖాట్మండు మెట్రోపాలిటన్ సిటీ, లలిత్‌పూర్ మెట్రో పాలిటన్ సిటీ, ధులిఖేల్ మునిసిపాలిటీ సంయు క్తంగా కాన్ఫరెన్స్ నిర్వహణ నేపథ్యంలో దక్షిణా సియా ప్రాంతీయ సహకార మండలికి చెందిన (సార్క్) 7 దేశాలలోని వివిధ ప్రాంతాలనుండి ప్రతి నిధులు పాల్గొనే ఇట్టి కాన్ఫ రెన్స్ సోమవారం నుండి 13 వ తేదీ వరకు జరుగ నున్న తరుణంలో వరంగల్ నుండి నగర మేయర్ గుండు సుధారాణి ప్రాతినిధ్యం వహించి నగరంలో బల్దియా అవలంబిస్తున్న ఉత్తమ శానిటేషన్ విధానాలైన ప్రజెంటేషన్ చేస్తారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర



- ఎంపిపి జాటోత్ రమేష్ నాయక్

నెక్కొండ, ఏప్రిల్ 10, మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని నెక్కొండ ఎంపిపి జాటోత్ రమేష్ నాయక్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మడిపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వంపై ఉత్తర యుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఉపాధి హామీ కూలీలు, రైతులు, నాయకులతో కలిసి పోస్టల్ కార్డుల ద్వారా జాతీయ గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రికి సందేశాన్ని పంపి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పలుమార్లు అసెంబ్లీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని బిల్లు పెట్టినప్పటికీ కేంద్రం ఆమోదించలేద న్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 30 వేల కోట్ల నిధులు తగ్గించడంతో కూలీలకు పని దినాలు తగ్గయని అన్నారు. వ్యవసాయ కూలీకి రోజుకు 257 రూపాయలు ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ ఏ ఒక్క కూలికి కూడా 100 రూపాయలకు మించి ఇవ్వడం లేదన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం కూలీలకు సరైన సౌకర్యాలను కల్పించాలన్నారు. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సరిగా లేక పోవడంతో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయలేక పోతున్నారని దీంతో కూలీలు పనులకు దూరం అవుతున్నట్లు తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు ఎంతగానో ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కూలీలకు కనీస కూలి వేతనాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో పలువురు కూలీలు, గ్రామస్తులు ఉత్తర యుద్ధ కార్యక్రమంలో పాల్గొని కేంద్రమంత్రికి ఉత్తరాలను పోస్ట్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, జెడ్పిటిసి సరోజన హరికిషన్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సారంగపాణి, నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, నెక్కొండ ఉప సర్పంచ్ వీరభద్రయ్య, మడిపల్లి గ్రామ సర్పంచ్ స్వాతి రమేష్, ఎంపీటీసి కవిత గోపీనాయక్, ఉప సర్పంచ్ ముత్యాలు, గ్రామస్తులు పాపయ్య, బద్రు, కిషన్ నాయక్, మల్లయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా

## అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇవ్వాలి

- స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలం ఇచ్చి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కెటాయించాలి
- భూక్య హరి నాయక్



గార్ల, ఏప్రిల్ 10 (మనం న్యూస్): అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇవ్వాలని, ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలం కెటాయించి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు భూక్య హరినాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, ఇంటి స్థలం లేని పేద కుటుంబాలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, రేషన్ కార్డు లేని కుటుంబాలకు రేషన్ కార్డు ఇవ్వాలని కోరుతూ సోమవారం గార్ల తహశీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం గార్ల మండల కార్యదర్శి భూక్యహరి నాయక్, నాయకులు భూక్య ఫుల్ సింగ్, నీల,భీముడు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలకు తరలి రండి

- దేశెట్టి రామచంద్రయ్య




మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర2వ సభలు ఈనెల 25 నుండి 27 వరకు యాదాద్రి జిల్లా ఆలేరులో జరగబోతున్నాయని,ఈ సభలలో రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కోశాధికారి దేశెట్టి రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఈరోజు మహ బూబాబాద్ టౌన్ లోని సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయంలో సంఘం జిల్లా నాయకులతో కలిసి ఆయన మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రామచంద్రయ్య మాట్లాడుతూ గిట్టుబాటు ధర లభించక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని, కనీసం మద్దతు ధర చట్టం చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇంతవరకు దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. గిట్టుబాటు ధర లభించక ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయలు రైతాంగం నష్టపోతున్నారని, మధ్య దళారీలు, వ్యాపారులు, బడా కార్పొరేట్ శక్తులు రైతుల పంటను అప్పనంగా కాజేస్తూ వారిని నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. బలమైన రైతు కూలీ ఉద్యమ నిర్మాణం ద్వారానే కనీస మద్దతు ధర చట్టాన్ని, రైతు రుణ విముక్తి చట్టాన్ని సాధించుకోగలుగుతామని ఆయన అన్నారు. రైతాంగం, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభలలో చర్చించి ఉద్యమ కార్యాచరణను రూపొందించుకుంటామని ఆయన అన్నారు.సభల విజయవంతానికి ఏఐకేఎంఎస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య,జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, యాదగిరి యుగేందర్,సంద వెంకన్న, సోమిరెడ్డి, గజ్జి లింగన్న, కొట్టెం అచ్చన్న, అడ్డూరి వెంకన్న ఈసం జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## బారసాల వేడుకలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు, జాటోతు రాంచందర్‌నాయక్



కురవి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): :జీలుగుల భాస్కర్ మౌనికల కుమార్తె బారసాలలో పాల్గొని డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ చిన్నారిని ఆశీర్వదించారు సోమవారం కురవి మండల కేంద్రంలోని జిలుగుల భాస్కర్ మౌనికల కుమార్తె బారసాల వేడుక ఘనంగా జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చిన్నం గణేష్, సీనియర్ పాత్రికేయులు అంగడి నర్సయ్య,. కిసాన్ సెల్ మండల నాయకులు బెడద విశ్వనాథం జడ్పీఎస్ఎస్ పాఠశాల చైర్మన్ మిరియాల లక్ష్మయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కామిల్ల వీరన్న, ఆనందం తరాల వీరభద్రం, వీరన్న, చందు,బోడ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మాతమూర్తి మరణం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 10, మనం న్యూస్ : ముల్కనూర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం మాతమూర్తి మంగ కొమరమ్మ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు మరణించడం జరిగింది మంగ రామచంద్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా మాజీ సర్పంచ్ గా సేవలందించారు పలువురు రాజకీయ నాయకులు వారి మాతవియోగం పట్ల సంతాపం ప్రకటించారు.

# వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

తల్లాడ, ఏప్రిల్ 10 (మనం న్యూస్): మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ జె. హేమంత్ కుమార్ , డాక్టర్ కె. రవికుమార్ తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో వరి పొలాలను సందర్శించరు దీనిలో భాగంగా డాక్టర్ జె.హేమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పరిపొలాల్లో కాండం తొలిచే పురుగు, మెడ విరుపు తెగులు, సుడిదోమ మరియు కంకి నల్లి ఉధృతిని గమనించడం జరిగిందని కాండం తొలిచే పురుగు నివారణకు గాను చిరు పొట్ట దశలో ఉన్న వరి పైర్లలో కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరాంత్ర నిలిప్రోల్ 60 మి లీ లేదా టెట్రా నిలిప్రోల్ 80 మి లీ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని అలానే ప్రస్తుతం వాతావరణం లో తేమ అధికంగా ఉండటం , అధిక వర్షాలు కారణంగా అగ్గి తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది కావున తెగులు ఉధృతిని గమనిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వారిపై చిరు పొట్ట దశలో



ఉన్నప్పుడు అగ్గి తెగులు గమనించినట్లయితే ఆఖరి దఫా నత్రజని వినియోగాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని, పూతదశ నుండి గింజ పాలు పోసుకునే దశలో అగ్గి తెగులు లక్షణాలు తొలి దశలో గమనించినట్లయితే ఎకరానికి ట్రై సైక్లోజోల్ +మాంకోజెబ్ 500 గ్రాములు లేదా ఐసో ప్రో తయోలిన్ 320 మి లీ లేదా కాసుగా మైసిన్ 500 మి లీ పిచికారి చేసుకోవాలని తెగులు ఉధృతి అధికంగా గమనించినట్లయితే ట్రై ఫ్లాక్సిస్ట్రోబిన్ + టెబుకోనజోల్ 80 గ్రాములు లేదా పికాక్సిస్ట్రోబిన్ + ట్రై సైక్లోజోల్ 400 మి లీ లేదా అజాక్సిస్ట్రోబిన్ + ట్రై సైక్లోజోల్ 200మి లీ లేదా అజాక్సిస్ట్రోబిన్+డైఫెన్ కొనజోల్ 200మి లీ 200 లీటర్ల నీటిలో కలిపిపిచికారి చేసుకోవాలని సూచించారు..

అదేవిధంగా వరిలో సుడిదోమ ఉధృతి గమనించి వరి దుబ్బుకు 22 నుండి 25 సుడిదోమలను గమనించినట్లయితే నివారణ చర్యలు చేపట్టాలని నివారణకు గాను డైనో టేఫ్యూరాన్ 0.4గ్రా లేదా బుప్రోఫెజిన్ 1.6మి లీ లేదా పైమెట్రోజిన్ 0.6గ్రా లేదా ట్రై ఫ్లూ మేజో ఫైరిమ్ 0.485 మి లీ లీటర్ నీటికి కలుపుకొని మొక్క మొదలు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు, అదేవిధంగా కంకినల్లి నివారణకు గాను స్పైరోమేసిఫెన్ 1మి లీ లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం నాగేశ్వరరావు మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నేతలు



డోర్నకల్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): డోర్నకల్ మండల కేంద్రంలో నిర్వహించే టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా వెన్నారం రాముతండా గ్రామం నుండి గ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్.కే.బాజీ ఉపాధ్యక్షుడు, గుగులోత్ సావిత్రి మాజీ సర్పంచ్,గుగులోతు రాంబాబు, బట్టు వీరన్న, ఉప సర్పంచ్ సోమ్లానాయక్, నునావత్ రాందాస్, నునావత్ బద్యానాయక్, గుగులోతుచిన్న, బానోతు రాంబాబు ,వార్డు మెంబర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు తరలి కార్యక్రమంలో పాల్గొన్నారు

## రూ. 2 కోట్లతో షాదీఖానా నిర్మాణానికి జీఓ జారీ



సత్తుపల్లి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఆదేశానుసారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారి కృషితో ముస్లిం సోదరులకు రెండు కోట్ల రూపాయలతో షాదీఖానా నిర్మాణానికి జీవో ఇవ్వటం జరిగింది. ఈరోజు షాదీ ఖానా డిజైన్ రూపకల్పన కోసం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ని ముస్లిం పెద్దలతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి దాన్ని విధివిధానాల గురించి తెలుసుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , కమిషనర్ సుజాత, ఏఈ సురేష్, కౌన్సిలర్లు ఎస్కే చాంద్ పాషా, గ్రాండ్ మౌలాలి, అబ్దుల్లా, నాగుల్ మీరా, గఫార్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రఫీ, మదీనా భాష, మీర్జా సర్దార్ బేగ్, లాయర్ భాష, మొకరం హుస్సేన్,అమీర్ జానీ, సలీం భాష, ఓమరలి

## ప్రయాణికులకు చల్లని త్రాగునీటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

సత్తుపల్లి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): వేసవిలో ప్రయాణికుల కొరకు టి ఎస్ ఆర్ టి సి యాజమాన్యం చల్లని త్రాగునీటిని అందించటం గొప్ప విషయమని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. సోమవారం సత్తుపల్లి బస్టాండ్ లో ప్రయాణికుల కొరకు ఏర్పాటుచేసిన కూలింగ్ ఫ్రిజ్ ను డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించి చల్లని నీటిని అందించాలని సదుద్దేశంతో యాజమాన్యమే సొంతంగా కూలింగ్ ఫ్రిజ్జులను కొనుగోలు చేసి చల్లని నీటిని అందించడం శుభ పరిణామం అని అన్నారు,ప్రయాణికులందరూ ఆర్టీసీని ఆదరిస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంస్థపరంగా ప్రయాణికుల కొరకు అనేక మార్పులను తీసుకువచ్చిన ఎండి సజ్జనార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ ముందుంటుందని ఇలాంటి ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించాలని ఆయన కోరారు,. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ వి విజయశ్రీ, ఆత్మ డైరెక్టర్ సాంబశివరావు, వేణు, నాగు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డ శంకర్రావు స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాస్ రావు, కాంతారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐరా డయాగ్నటిక్ సెంటర్ మొదటి వార్షికోత్సవ సంబరాలు



ఎల్బీనగర్ ఏప్రిల్ 10 (మనం న్యూస్) నల్లకుంట లోని ఐరా డయాగ్నటిక్ సెంటర్ మొదటి వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ టెస్టులను నాణ్యమైన ధరల్లో, పేదలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని అన్నారు. డాక్టర్ హరీష్ ,డాక్టర్ సందీప్, డాక్టర్ చంద్రకాంత్ లు మాట్లాడుతూ పేద ప్రజల దృష్టిలో ఉంచుకొని డయాగ్నెట్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది అన్నారు. త్వరలో 5వ బ్రాంచ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అదినాతన సిటీ స్కాన్, అల్ట్రాస్ సౌండ్ ఎక్స్రే హై అండ్ లేబొరేట్రి ఎక్విప్మెంట్ సదుపాయం ఉన్నట్లు తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది గెలుపు ఖాయం

కూసుమంచి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): ఖమ్మం జిల్లా కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మీడియా సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సమావేశానికి బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు వేముల వీరయ్య అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో పాలేరు ఎమ్మెల్యే ఖందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎనిమిది సంవత్సరాలు మంచిగా ఉన్న పార్టీ ఇప్పుడు బాగలేదా అని పొంగులేటిని ప్రశ్నించారు, డవలఫ్ మెంట్ కోసమే నేను ఆనాడు పార్టీ మారినాను అని తెలిపినారు, ఎవరినీ నొప్పించకుండా ప్రజల కోసం పని చేస్తున్న అన్నారు,ఆనాడు కాంగ్రెస్ పోటీలో లేకపోవడంతో నే శ్రీనివాస రెడ్డి గెలిచారని కందాల తెలిపినారు, ఎవరికి నచ్చిన పార్టీలోకి వారు పోవచ్చు కానీ లేనిపోని అవాకులు చవాకులు మాట్లాడవద్దని హితవు చెప్పారు, ఎవరైనా ప్రజా తీర్పు గౌరవించాలి అని



తెలిపినారు,బి ఆర్ ఎస్ పార్టీ ని ఓడగొట్టే శక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి లేదు అని అన్నారు, రానున్న ఎన్నికల్లోఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు బీ ర్ఎస్ గెలుస్తుంది అని ఉద్ఘాటించారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి డిసిసి బి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, మల్లేడు వెంకటేశ్వర్లు, ఎంపీపీ భానోత్ శ్రీనివాసరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, బెల్లం వేణుమాధవ్, చాట్ల పరుశురాం, కాసాని సైదులు, ఓ శ్రీనివాస్ రెడ్డి, మోర ప్రశాంత్, తంగెళ్ల బుచ్చిబాబు, బి బాలకృష్ణ, జాదవ్, మరియు నాలుగు మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకొస్తాం

డోర్నకల్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): డోర్నకల్ మండల బి.ఆర్.ఎస్. పార్టీఅధ్యక్షులు నున్నరమణ ఆధ్వర్యంలో డోర్నకల్ మండలంలో బి.ఆర్.ఎస్.పార్టీ ఆత్మీయ సమ్మేళనసభ విజయవంతంగా నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు,యంపి మాలోత్ కవిత, నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ ,పరిశీలకుడు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్,జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ గుడిపూడి నవీన్ రావు,యువ నాయకులు డిఎస్ రవిచంద్ర పాల్గొన్నారు. రెడ్యా నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని,ప్రజలు దానిని గుర్తించారని రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్.పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని అన్నారు వర్గ విభేదాలకు వెళ్లకుండా పార్టీ కార్యకర్తలు కలిసిమెలిసి పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పార్టీ కార్యకర్తలకు సూచించారు.మండల,గ్రామ, నాయకులు ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేయాలని అన్నారు. మండలంలో వర్గ పోరు పెట్టుకోకుండా సమిష్టి కృషితో పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండల బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు నున్న రమణ, జిల్లా మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, ఎం.పీ.పీ. బాలు నాయక్,మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం,జడ్పిటిసి కమలా రామనాథం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోయినపల్లి వెంకన్న, మండల ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, రామ తండా గ్రామ సర్పంచ్ నునావత్ బద్రునాయక్,రాముతండా గ్రామ పార్టీ అధ్యక్షుడునునావత్ శ్రీనివాస్ నాయక్ బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లోని చౌరస్తాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (మనం న్యూస్): కరీంనగర్‌లోని ప్రధాన చౌరస్తాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు.సోమవారం తెలంగాణచౌక్‌లో ఐలాండ్ నిర్మాణ పనులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత గడువులోగా ఐలాండ్ పనులు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. కరీంనగర్ లో జంక్షన్ ల అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తి అయిన తరువాత ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే నగరంలోని కోర్టు, బస్టాండ్, కమాన్ చౌరస్తాలను సుందరంగా తీర్చిదిద్దినట్లు, మిగతా చౌరస్తాలను కూడా అత్యంత సుందరంగా తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నగరంలోకి స్వాగతం పలికే చౌరస్తాలను మరింత సుందరంగా వెల్లడించారు. ఈ మేరకు సుందరీకరణ పనుల కోసం ఆరున్నర కోట్ల రూపాయలను కేటాయించి 13 చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రఘునందన్‌రావును సన్మానించిన బిజెపి నాయకులు



కరీంనగర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన భూపాల్ రావు రఘునందన్ రావును ఈస్ట్ జోన్ బీజేపీ కార్యాలయంలో జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ క్షేత్రంలో వివిధ శాఖల్లో అనేక బాధ్యతలు నిర్వహించిన రఘునందన్‌రావు, గతంలోనూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. న్యాయపరమైన అనేక సమస్యలతో సతమతమై, బాధలో ఉన్నవారు తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయ సలహాలు, సూచనలిస్తూ ప్రజలకు చేరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దిండిగాల మధు, సీనియర్ నాయకులు చింతల కిషన్, ఈస్ట్ జోన్ ఉపాధ్యక్షులు పోరెడ్డి శ్రీధర్, తోట సాగర్, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు కుంటల మధు, లక్కాకుల ముని, బెల్లం నరేందర్, నగర బిజెపి అధ్యక్షులు బంగారు రాజేంద్రప్రసాద్, నాయకులు విద్యాసాగర్ రెడ్డి, శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధుల

# సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి సాధిస్తుంది

**- ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్**

మహబూబాబాద్, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి): అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి సాధిస్తుందని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోత్ బిందు అధ్యక్షతన, ఎమ్మెల్యే శంకర్ నాయక్ ,జిల్లా కలెక్టర్ కె.శశాంక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాలు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ, అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. పట్టణాలలో,గ్రామాలలో దెబ్బతిన్నటువంటి రోడ్లను అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బాగు చేయాలని అన్నారు వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులతో అన్నారు. పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు




ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇవ్వాలని ఎస్ డి ఎఫ్ నిధుల కింద పట్టణ అభివృద్ధికి మంజూరైనటువంటి 50 కోట్ల రూపాయలను అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టేందుకు త్వరలో నివేదిక ఇస్తామని అదేవిధంగా పట్టణంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వెలుస్తున్న సందర్భంగా వాటి నియంత్రణకై కలెక్టర్ పోలీస్ సిబ్బంది,మున్సిపల్ వారు వాటికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని అన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ కుమారి ఆంగోత్ బిందు మాట్లాడుతూ జెడ్ పి టి సి, ఎంపీటీసీ లకు ఇవ్వవలసిన నిధులను ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రాగానే సాంక్షన్ చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీలలో అన్ని సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. గ్రానైట్ క్వారీల వల్ల ప్రమాదాలు సంభవించకుండా మైనింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని,నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. గ్రానైట్ క్వారీల విషయంలో గ్రానైట్ ను వేరే జిల్లాకు తరలించకుండా మనకున్న సదుపాయాలను ఉపయోగించుకుని భవిష్యత్ కార్యాచరణగా ప్రజా ప్రతినిధులు గ్రానైట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొవాలని తెలిపారు.ఈ సమావేశంలో విద్య,వైద్య, వ్యవసాయం, తదితర శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్ కుమార్ జడ్పీ సీఈఓ రమాదేవి, జెడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపిటీసీ లు,కోఆప్షన్ మెంబర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ** సూర్యాపేట-యాదాద్రి

## గుంటిపల్లి శివారులో యువకుడి దారుణ హత్య

● హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమా?



త్రిపురారం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నల్లగొండ జిల్లా నిడమనూర్ మండలం గుంటిపల్లి గ్రామ శివారులో యువకుడు దారుణ హత్యకువ గురయ్యాడు.. ఇరిగి నవీన్(23) అనే యువకున్ని దుండగులు వేట కొడవళ్ళతో దాడి చేసి నరికి చంపారు.దాడి నుండి తప్పించుకున్న మరొక యువకుడు.పరారయ్యాడు. ప్రేమ వ్యవహారంలో అమ్మాయి తరుపు బంధువులే హత్య పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. త్రిపురారం మండలం అన్నారం(గుంటిపల్లి) గ్రామానికి చెందిన ఇరిగి నవీన్, మిర్యాలగూడలో కార్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం కావడంతో, తన స్నేహితుడితో కలిసి నిడమనూరు మండలం గుంటిపల్లి శివారులో తాళ్ళలో కల్లు తాగేందుకు వచ్చారు. వారిని అనుసరించిన అమ్మాయి తరుపు బంధువులు అదును చూసి నవీన్ పై దాడి చేసి హత్య చేసారు. ధళిత వర్గానికి చెందిన నవీన్ ,తన గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించిన వివాదంలో అతని హత్య జరిగినట్లు తెలుస్తుంది. ఘనపై నిడమనూరు పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## కల్పిత ప్రచారాలతో ప్రజల కడుపు నిండదు




సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 10, మనం న్యూస్: కల్పిత ప్రచారాలతో ప్రజల కడుపు నిండదని 30వ వార్డు కౌన్సిలర్ పల్స మహలక్ష్మీ విమర్శించారు. సోమవారం వార్డులో గత కొన్ని రోజుల నీళ్లురాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రెండవ విడుత కంటివెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవానికి వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డికి తెలిపారు. అనంతరం విలేకరులతో కౌన్సిలర్ మాట్లాడుతూ పబ్లిసిటి ఫుల్‌గా ఉన్న పనులు మాత్రం నిల్‌గా ఉన్నాయని, నీళ్లురాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీళ్లను ప్రజలకు అందించామని, ఇప్పటికి నీళ్ల రాకపోవడంతో వారికి ఏమని సమాధానం చెప్పాలో కూడా తెలియడం లేదని వాపోయారు. ప్రచారాలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్స మల్సూర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు




భువనగిరి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజకుమార్ కుమార్తె చావా ఆకృతి పుట్టినరోజు సందర్భంగా జగదేవ్పూర్ చౌరస్తా వద్ద ఆర్కే హాస్పిటల్ పక్కన చలి వేంద్రం ఏర్పాటు చేశారు . బాటసారులు ఎండ తాకిడికి దాహార్తితో ఇబ్బంది పడకుండా వారి దప్పిక తీర్చుకునేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చావా ఫౌండేషన్ అధినేత చావా లింగారావు సతీమణి చావా అనురాధ, డాక్టర్ చావా రాజ్ కుమార్, డాక్టర్ చావా అశ్లేష, చావా పృధ్వితేజ్, ఆకృతి, చావ తారక్, నంద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి భోజనం ఏర్పాటు



త్రిపురారం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నల్గొండ జిల్లా త్రిపురారం మండలం లో అన్నదాన్ ప్రోగ్రాంలో భాగంగా పెద్ద దేవులపల్లిలో బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి సింగం జ్యోతి మున్సిపల్ సిబ్బందికి భోజన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి. మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు. కార్యదర్శి దామర సంతోష్. సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి. అల్లాని జగదీష్. శక్తి కేంద్ర ఇన్చార్జ్ గండికోట గోపి. కందుకూరి సైదులు. వెంకన్న. మేకల రామకృష్ణ. కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు

చండూరు, ఏప్రిల్ 10 (మనం న్యూస్): అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని సిపిఎం గట్టుప్పల మండల కమిటీ సభ్యుడు కర్నాటి సుధాకర్ అన్నారు. సోమవారం గట్టుప్పల మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ప్రతి ఒక్కరికి ఇంటి జాగా కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొత్తం జాగా లేని పేదవాళ్ళందరికీ డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని ,కర్నాటి సుధాకర్ ,వడ్డేపల్లి లక్ష్మయ్య, దుబ్బాక శంకరయ్య, ఖమ్మం చిన్న యాదయ్య, కర్నాటి యాదయ్య, పసుపుల చెన్నయ్య మొద్దు గాలయ్య ,పసుపుల రాములు పెదగాని, నరసింహ, ఖమ్మం అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

# వీడిన మహిళ హత్యా కేసు మిస్టరీ

● హత్యాచారం ఆపై హత్య చేసి బంగారం నగదుతో పరార్

● ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

● విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన: ఎస్పీ






సూర్యాపేట, ఏప్రిల్ 10, మనం ప్రతినిధి: ఈ నెల 8 తేది అర్ధరాత్రి ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని ఇస్తాళపురం గ్రామానికి చెందిన ఉమాదేవి అలియాస్ ఉమమ్మ(65)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి పరారికాగా, గ్రామస్తులు ఇచ్చిన సమాచారంపై సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎస్సై కేసును నమోదు చేసి డీఎస్పీ నాగభూషణం, రూరల్ సిఐ సోమ్ నారాయణసింగ్ ఆధ్వర్యంలో ధర్యాప్తు చేపట్టామని, జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో వృద్ధురాలి హత్య జరిగిన వివరాలను మిడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హత్య జరిగిన రాత్రి సమయంలో గ్రామం లోసంచరించిన వారు అనుమానితుల వివరాలను సేకరించి ధర్యాప్తు ముమ్మరం చేశారని పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం ఉదయం 9 గంటలకు అనుమానితులైన ఇస్తాళపురం గ్రామానికి చెందిన, కప్పల విజయ్(26) బార్ రెస్టారెంట్‌లో పని చేస్తు ఇదే గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఇతనితో పాటు ఇదే మండల పరిధిలోని బోరింగ్ తండాకు చెందిన గుగులోతు కాలేందర్(25) హమాలిగా జీవిస్తున్నారు. వీరిని పట్టుకుని ఖాకీలు తమదైన స్టైల్‌లో విచారించగా 7 తేదిరాత్రి కప్పల విజయ్ తమకు పరిచయమున్న గుగులోత్ కాలేందర్‌ను తీసుకుని వెళ్లి ఇద్దరు కలిసి ముక్కుడుదేవులపల్లి గ్రామంలో మద్యం తాగి అక్కడినుండి ఇస్తాళపురం చేరుకుని విజయ్ మృతురాలు అయిన నిమ్మల ఉమాదేవి ఇంట్లోకి వెళ్లి డబ్బును దొంగతనం చేసి తీసుకువస్తానని తన స్నేహితునికి చెప్పి ఇంటిముందు కాపలగా నిలబెట్టాడు. నిందితుడు విజయ్ మృతురాలి ఇంటి తలుపును బలవంతంగా తన్ని తెరిచి ఇంట్లోకి ప్రవేశించి ఉమాదేవిపై దాడిచేసి ఆమె రెండు కంతలు, మూతి పై పిడిగుద్దులు గుద్ది నోట్లో దూదిని కుక్కి ఆమెను తన సెల్ ఫోన్‌లో సెల్ఫీ తీసుకుని, అటుపైన హత్యాచారం చేశాడు. నోట్లో దూది కుక్కడంతో ఊపిరి ఆడకపోవడంతో మృతి చెందిందని పేర్కొన్నారు. మృతి చెందిన తర్వాత విజయ్ ఇంట్లో సుట్‌కేస్‌లో ఉన్న సూమారు 6 తులాల బంగారు ఆభ రణాలు, ఇందులో పుస్తెలతాడు, నల్లపూసలు, 2 జతల చెవి దిద్దులు, రెండు ఉంగరాలు, రూ. 5వేలను దొంగలించి బయటకు వచ్చాడని, ఎస్పీ వివరించారు. బయట కాలేందర్‌కు కొన్ని డబ్బులు దొరికాయని రేపు నీకు ఇస్తాను అని ఇంటికి పంపాడు. మరుసటిరోజు దొంగలించిన పుస్తెల తాడు, నల్లపూసల గోలుసులను సూర్యాపేటలోని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ. 1,90000 లోను తీసుకుని అదే రోజు పేటలో బ జాజ్, శాంసన్ షోరూంకు వెళ్లి అదే డబ్బుతో రూ. 45వేలను చెల్లించి బజాజ్ ఫైనాన్స్‌లో పల్సర్ కొనుగోలు చేసి రూ. 10వేలతో పల్సర్ బైక్‌కు అధనపు పిట్టింగులు చేయించుకున్నారని తెలిపారు. అంతేకాకుండా రూ. 10వేలతో కొత్త దుస్తులు తీసుకుని, రూ. 7వేలతో తన స్నేహితులతో కలిసి మందు పార్టీని చేసుకున్నట్లు నిందితుడు విజయ్ అంగీకరించాడని పేర్కొన్నారు. ఇద్దరు విఆర్ఎల సమక్షంలో నేరస్తుల ఒప్పుకోలును స్వాధిన పంచనామ రాయడం అయ్యిందన్నారు. దొంగలించిన సొత్తు మొత్తం, కొనుగోలు చేసిన పల్సర్ బైక్ రసీదు, బంగారు అభరణాల తాకట్టు రసీదులను, రూ. 145000 లను రీకవరి చేసినట్లు తెలిపారు. నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసును చేధించడంలో డీఎస్పీ నాగభూషణం, సిఐ సోమ్ నారాయణ సింగ్, ఎస్సై యాదవేందర్, హెడ్ కానిస్టేబుల్, హోం గార్డులను ఎస్పీ అభినందించి రివార్డును అందజేశారు.

ప్రజావాణి కార్యక్రమానికి 10 పిర్యాధులు

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పది పిర్యాధులు బాధితుల నుండి అందాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రతి పిర్యాధు దారునితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులకు సత్వరమే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలను జరీ చేశారు.

## రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య సంజీవనిగా మారనున్న ఎయిమ్స్

● మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

● ప్రధాన మంత్రి ఎయిమ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి, నిధులు విడుదల చేసి శంకుస్థాపన చేయడం పట్ల హర్షం



బీబీనగర్, ఏప్రిల్ 10, (మనం న్యూస్): భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య సంజీవనిగా ఎయిమ్స్ మారనుందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఇటీవల ప్రధాన మంత్రి మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన పనులను పూర్తి చేసిన సందర్భంగా సోమవారం బూర నర్సయ్య గౌడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ వికాస్ భాటియాతో సమావేశమై పనుల విరాలను అడిగి తెలుసుకున్నారు. తాను ఎంపీగా ఉన్న కాలంలో ఎయిమ్స్ గురించి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. నాటి ఫలితమే నేడు మన కళ్ల ముందు కనబడుతుండం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ కి ఈ విషయంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, రాష్ట్ర నాయకులు సుధగాని హరి శంకర్ గౌడ్, పడాల శ్రీను, జిల్లా నాయకుడు పాట్కోళ్ల శ్యామ్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్ ,ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చెరిగే శ్రీనివాస్, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి నల్లమాస రాజు, మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, నాయకులు గూడూరు నరోత్తంరెడ్డి, సతీష్ నాయక్, నాషబోయిన సాయికుమార్, పాల్గొన్నారు.

## కానూరి స్ఫూర్తితో ప్రజా,విప్లవ సాంస్కృతికోద్యమాన్ని నిర్మిద్దాం

● అరుణోదయ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయి కృష్ణ



నకిరేకల్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో అరుణోదయ వ్యవస్థపాక అధ్యక్షులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (కానూరి తాత) 8వ వర్ధంతిని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (కానూరి తాత)చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాయి కృష్ణ పూలమాల వేశారు,అనంతరం అరుణోదయ నాయకులు పిట్టల అనిల్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నుండి నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ, ప్రతిఘటన పోరాటాలకు ఊతమించిన ప్రజా కళాకారుడు, నిత్యం ప్రజల పక్షాన గజ్జ కట్టి తన కళాన్ని, గళాన్ని ఎక్కుపెట్టి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన కళాకారుడు అని కొనియాడారు. సమాజమే కుటుంబంగా, ప్రజలే బంధువులుగా, ప్రజల కొరకు ప్రజల మధ్యన బ్రతికిన ప్రజా కళా నేత, నిర్బంధాలను ఆటుపోట్లను జైలు జీవితాన్ని లెక్కచేయకుండా ఉక్కు సంకల్పంతో కష్టజీవుల పక్షాన కడవరకు గొంతు ఎత్తాడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అవలంబిస్తున్న తప్పుడు విధానాలపై తప్పక ప్రజా కళాకారులు ఉద్యమించాల్సిన అవసరం ఉన్నది. మతోన్మాద ఫాసిస్టు విధానాలు ప్రజ్వరిలుతున్న ఈ సమయంలో ఐక్యంగా పోరాడవలసిన బాధ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు సోమన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి పి వై ఎల్ నాయకులు మామీడోజు వెంకటేశ్వర్లు, చెరుకు సైదులు, బుడిగే శ్రీను పిట్టల అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## మండల అభివృద్ధికి కృషి

● ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్

బీబీనగర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): మండల అభివృద్ధికి గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు గత మూడు నెలలుగా చేసిన అభివృద్ధి పనులను ప్రగతిని చదివి వినిపించారు. ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, తహసీల్దార్ వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పోష్టికాహారంతో చిన్నారులకు మెరుగైన ఆరోగ్యం



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 10, మనం న్యూస్: పోష్టికాహారంతో చిన్నారులకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. సోమవారం స్థానిక వార్డులోని నవత ట్రాన్స్‌పోర్టు సమీపంలో ఉన్న అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు సాముహిక అక్షర అభ్యాసం, అన్నప్రసాన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గర్భిణిలు, బాలింతల ఆరోగ్యం సంక్షేమంపై ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాలింతలు, గర్భిణిలు పోష్టికాహారం తీసుకుంటేనే పిల్లలకు పాలు అందుతాయని, దీంతో ఆరోగ్యంగా ఉంటారని, అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణిగా నమోదు అయిన నాటి డెలివరీ అయ్యే వరకు ఆకుకూరలు, పాలు, పప్పు, గుడ్లు, తృణ ధాన్యాలతో పోష్టికాహారం అందించడం జరగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలకు విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జిల్లా నాయకులు గండూరి కృపాకర్, అంగన్‌వాడీ టీచర్లు పెద్దిరెడ్డి మల్లేశ్వరి, గర్భిణిలు, బాలింతలు, కావేరి, స్వరూప, త్రివేణి, నాగేశ్వరీ,సంఘవి, దివ్యా, నవనీత, శ్రీలక్ష్మి, మానస, నాయకులు వెంకటేశ్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోయిన రైతులకు అండగా గూడూరు



బీబీనగర్, ఏప్రిల్ 10, (మనం న్యూస్): ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటానని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం వలిగొండ మండలం వర్కట్ పల్లి, గోకారం గ్రామంలో ట్రిబుల్ ఆర్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్నటువంటి రైతులు గూడూరు నారాయణ రెడ్డిని కలిసి ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చడం వల్ల బిఆర్ఎస్ నాయకులకు సంబంధించిన భూములను తప్పించి ఎకరం, రెండు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేద చిన్న, సన్నకారు రైతుల భూములు కోల్పోతున్నామని, బిఆర్ఎస్ నాయకులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఈ విధంగా చేసినట్లు రైతులు గూడూరు నారాయణరెడ్డితో చెప్పుకొని వాపోయారు. ఈ సమస్యను పైఅధికారులతో మాట్లాడి మాకు న్యాయం చేయ్యాలని వినతి పత్రం అందజేయ్యగా ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే వరకు మీతో ఉంటూ బిజెపి పక్షాన పోరాడుతూనే ఉంటానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సుధాకర్ రెడ్డి, నాగవల్లి వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశం, యాదగిరి, దశరథ గౌడ్, మల్లారెడ్డి సత్యనారాయణ, అనిల్ కుమార్, ఇంద్ర శేఖర్ రెడ్డి, నరేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నకిరేకల్ పురపాలిక ప్రధాన రహదారి విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను కోరారు. రహదారి విస్తరణ పనులను సోమవారం పరిశీలించారు. ఈ పనులకు స్థానిక దుకాణాల యజమానులు సంపూర్ణ సహకారం అందించాలని అభివృద్ధిలో నకిరేకల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దే కృషిలో భాగస్వాములు కావాలని కోరారు. మధ్య నుంచి ఇరువైపులా 50 అడుగుల మేర రహదారి విస్తరణ పనులు చేపట్టినందున భవిష్యత్ అవసరాల దృష్ట్యా సహకరించాలన్నారు. విస్తరణలో భాగంగా రహదారిపైకి వచ్చిన దుకాణాలు, ఇళ్ల శ్లాబుల ముందు భాగాలను తొలగించేందుకు పుర సిబ్బందికి విస్తరణ పనుల కాంట్రాక్టర్ సిబ్బందికి వ్యాపారస్తులు సహకరించాలని ఎమ్మెల్యే చిరుమర్తి కోరారు.

## ఘనంగా ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు



త్రిపురారం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): త్రిపురారం మండలం ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ పుట్టినరోజు వేడుకలను౽ త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న మినీ గురుకులంలో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు నరేందర్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరల చంద్రారెడ్డి, రామచంద్రయ్య, జానయ్య, త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటాచారి, వెంకటేశ్వర్లు, దస్తగిరి, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీయడంలో గురువుల పాత్ర కీలకం

● సిఐ రాజశేఖర్




సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 10, మనం న్యూస్: చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతైనా ఉందని పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ అన్నారు. సోమవారం ‍పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తమ కోర్సును పూర్తి చేసుకుని ఈ చామ్స్‌కు వెళుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరో హించాలన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం సిఐని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# శంఖారావ సభను విజయవంతం చేయాలి

• **టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి**

కరీంనగర్, ఏప్రిల్ 10, మనం న్యూస్: జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో 12వ తేదీన నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ శంఖారావ సభ విజయవంతం చేయాలని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంచ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ పార్లమెంట్ కార్యాల యంలో నియోజవర్గ కో-ఆర్డినేటర్లతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీని సంస్థా గతంగా బలోపేతం చేయడంతోపాటు నైరాశ్యంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపేం దుకే శంఖారావ సభ నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, విశిష్ట అతిథులుగా, పార్టీ రాష్ట్ర పరిశీలకుడు కంభంపాటి రామ్మోహన్ రావు, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్ర శేఖర్రెడ్డి, బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, నంద మూరితోపాటు, రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకులు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర అనుబంధ సంఘాల, అధ్యక్షులు, నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. 12వ తేదీ ఉదయం 11.00 గంటలకు మానేరు బ్రిడ్జివద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అక్కడి నుండి పద్మనాయక కళ్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహి ంచనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీకి పూర్వవైభవం తేవాలనే సంకల్పంతో కరీంనగర్ సభ నుండే శంఖారావం పూరించనున్నట్లు తెలిపారు. ఈశంఖారావ సభను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి రావాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు నినాదంతో తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీ పెట్టిన 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకు రావడం ద్వారా ఎన్టీఆర్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారన్నారు.

తెలుగుదేశం హయాంలోనే సంక్షేమ పథకాలు పేదలకు చేరువైన విషయాన్ని ప్రజలు ఇప్పటికీ మరువ లేకపోతున్నారన్నారు. టీడీపీయేతర పార్టీల పాలనలో రాష్ట్రం అధోగ తిపాలైందని, పేదల బతుకులు ఆగమయ్యాయన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పార్టీని బీఆర్ఎస్గా మార్చి దేశాన్ని ఉద్ధరిస్తాననడం హాస్యాస్పదమని శ్రీనివాస్రెడ్డి విమర్శించారు. అధికారంలోకి వచ్చిన అనంతరం కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ నిలదొక్కుకోవడం చారిత్రక అవసరమని, తమ బతుకులు బాగుపడేందుకు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో అధికా రంలోకి రావాలని ప్రజలు కోరు కుంటున్నారన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అధికార పార్టీ మోసాలను ప్రజలకు అర్థమ య్యేలా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జెండాలు ఎగురవేయాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో పార్టీ పూర్వవైభవం సాధించడం ఖాయమని శ్రీనివాస్ రెడ్డి ధీమావ్యక్తం చేశారు. ఈ సభలో టీఆర్ఎస్,బీజేపీ ఇతర పార్టీల నుండి దాదాపుగా వెయ్యి మంది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్, చొప్పదండి, మాన కొండూర్, హుస్నాబాద్ నియోజకర్గాల కో-ఆర్డినేటర్లు కళ్యాడపు ఆగయ్య, జంగం అంజయ్య, ఎడ్ల వెంకటయ్య, బత్తుల శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, పార్టీ రాష్ట్ర నాయకులు దామెర సత్యం,రొడ్డ శ్రీధర్, సందబోయిన రాజేశం, ఎర్రవెల్లి రవీందర్, ఎలిమిల్లి కిషన్, తాటికొండ శేఖర్, మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం

• **హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**



కోనరావుపేట, ఏప్రిల్ 10, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో బీరప్ప కామరతి ల కళ్యాణ మహోత్స వాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వంశీ కృష్ణారావు, బొజ్జ మల్లేశం కురుమ సంఘం అధ్యక్షుడు ఈరుమల్ల తిరుపతి ఉపా. ధ్యక్షుడు జడ మల్లేశంపెద్ద కురుమ ఇరుమళ్ళ కనకయ్య, వేములవాడ మండలం కురుమ సంఘం అధ్యక్షుడు ముత్త మహేష్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ కాసారం శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, దేవరాజు, పరుశరాములు, బాలమల్లు దేవయ్య, మహేష్, నాగరాజు, తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సూచన బోర్డులు ఏర్పాటు చేయాలి



కోనరావుపేట ఏప్రిల్ 10, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రంలోని తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా జాయింట్ సెక్రటరీ నేవూరి రత్నాకర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ జక్కని నరేందర్, ఎంపీడీవో రామకృష్ణకు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి పరిజ్ఞానం, దరఖాస్తు రాసే విధానం, దరఖాస్తు ఎవరికి చేసుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలకు అవగాహన కల్పించాలని పౌర సమాచార అప్పిలేట్ అధికారి, ఫోన్ నెంబరు తదితర అంశాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ దూస సత్యనారాయణ, ఎర్ర బాలకిషన్, యశోద రాజు, జింక నరేష్, సిసిఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి

• **డ్రోన్‌లు వాడకం ద్వారా రైతులకు ఎంతో మేలు**



వీణవంక, ఏప్రిల్ 10, (మనం న్యూస్): డ్రోన్‌ల వాడకం ద్వారా రైతులు అతి తక్కువ సమయంలో పంటపై పురుగుమందులు పిచికారి చేసుకోవచ్చని, రైతులకు కూలీల సమస్యతో పాటు శరీరం పై పురుగు మందుల ప్రభావం ఉండదని ప్రభుత్వ విప్,శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన గాజుల మహేందర్‌కు దళితబంధు పథకం ద్వారా మంజూరైన డ్రోన్ ను కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసి ఫోరం నాగిడి సంజీవరెడ్డి, సర్పంచ్‌లు జున్నూతుల సునీత మల్లారెడ్డి, నీల కుమార స్వామి, ఉపసర్పంచ్ కొమురయ్య,వార్డుసభ్యులు గాజుల దావీద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో పారమిత విద్యార్థులకు అవార్డులు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 10, (మనం న్యూస్): ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్, ముంబై ఆధ్వర్యం లో ఇటీవల జరిగిన గణితం సైన్స్ టాలెంట్ ఒలింపియాడ్‌లో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు పొందారని ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య తెలిపారు. గణిత ఒలింపియాడ్‌లో 6వ తరగతికి చెందిన వి.హర్షిణి రాష్ట్రస్థాయిలో 4వ స్థానం, 7వ తరగతికి చెందిన అర్హాన్ లతీఫ్ రాష్ట్రస్థాయిలో 6వ స్థానం, 8వ తరగతికి చెందిన కె.శ్రేయాన్ష్ రాష్ట్రస్థాయిలో 16 వ స్థానం, సైన్స్ ఒలింపియాడ్‌లో 7వ తరగతికి చెందిన పి.రిధి రాష్ట్రస్థాయిలో 16వ స్థానం, 6వ తరగతికి చెందిన జి.సంతోష్ రాష్ట్రస్థాయిలో 17 వ స్థానం, 8వ తరగతికి చెందిన ఆర్.హాసిని రాష్ట్రస్థాయిలో 18 వ స్థానం సాధించారన్నారు. రాష్ట్రస్థాయి మొదటి 20 స్థానాలలో 6 స్థానాలు పారమిత విద్యార్థులు పొందడం గర్వించదగిన విషయమని సంజయ్ భట్టాచార్య తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ లో రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన విద్యార్థులను పాఠశాలల చైర్మన్ డా ఇ.ప్రసాదరావుప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, వినోద్ రావు, హ్రీ ప్రసాద్ మరియు ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాంహెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు లక్ష్మీదీప్తి, రబీంద్ర పాత్రో, హరిప్రియ , ఉపాధ్యాయులు ప్రదీప్ పాల్గొన్నారు.



## సైకాలజిస్ట్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎజ్రా మల్లేశం



కొత్తపల్లి, ఏప్రిల్ 10, (మనం న్యూస్): తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ఎజ్రామల్లేశం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .రేకుర్తి శాన్వి జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె అనిత ,వి సతీష్, జి నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఐలయ్య సంయుక్త కార్య దర్శులుగా ఎం శ్రీనివాస్, భూమేష్, వి జగన్మోహన్, కోశాధికారిగా రేష్మ రాష్ట్ర ప్రతినిధిగా వి శివకుమార్ కార్యవర్గ సభ్యులుగా ఎం శ్రీనివాస్, వీర గోపాల్, రాధిక, సహోదర్, ఆంజనేయులు, నరసింగం కుమారస్వామి లను ఎన్నుకున్నారు.

## జిల్లా రా రైస్ మిల్లర్స్ కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా రా రైస్ మిల్లర్స్ కార్యవర్గంను సోమవారం అగ్రహారం జూడ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పబ్బ నాగరాజు, ఉపాధ్యక్షులుగా వెన్నమనేని వంశీ కృష్ణారావు, కోశాధికారిగా చేపూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సందుపట్ల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గరిపెల్లి ప్రభాకర్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఐ రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాజ్‌కుమార్



వీణవంక, ఏప్రిల్ 10, (మనం న్యూస్): జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా నియమితులైన బర్పాటి రవీందర్‌కు మండలంలోని కొండపాక గ్రామ ఉపసర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామగుండం రాజ్‌కుమార్ సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన్ముక్లలో కంటివెలుగు ప్రారంభం



వీణవంక, ఏప్రిల్ 10, (మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, ఎంపిటిసి నాగిడి సంజీవరెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వేలాది కోట్ల రూపా యలతో కంటివెలుగు పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిందని, ఈ కార్యక్రమం గ్రామంలో పది రోజుల పాటు కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొమురయ్య, గ్రామ కార్యదర్శి శ్రీధర్, కారోబారు శ్రీనివాస్, వైద్యులు, వార్డు సభ్యులు గాజుల దావీద్, నసీరోద్దీన్, మల్లయ్య, లవయ్య, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువ సిబ్బంది నిర్వాకంతో నీటమునిగిన పంటపొలాలు

• **హిమ్మత్‌నగర్ గ్రామ రైతుల మండిపాటు**



వీణవంక, ఏప్రిల్ 10, (మనం న్యూస్): మండలం లోని కిష్టంపేట గ్రామం మీదుగా హిమ్మత్‌నగర్ కు వెళ్లే డిబిఎం-6 కాలువలో సాగునీరు కాలువ పరిమాణం కన్నా ఎక్కువగా వదలడంతో వరిపంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో దాదాపు 50 ఎకరాలు పంట నీట ముని గిందని హిమ్మత్‌నగర్ గ్రామ రైతులు కాలువ సిబ్బంది పని తీరుపై మండిపడుతున్నారు. పంటకు నీరు కావల్సినప్పుడు వదలడం చేతకాని సిబ్బందికి దాదాపు 90శాతం పంట కాలం పూర్తియి .వరిదాన్యం చేతికొచ్చాక కాలువనిండుగా సాగునీరు వదలడంతో తమ పొలాలను ముంచెత్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాలువకు వదిలే నీటి సాంద్రతను తగ్గించాలని, ఈ కాలువపై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తుల సౌకర్యార్థం బోర్ ప్రారంభం



వీణవంక, ఏప్రిల్ 10, (మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మండల పరిషత్ నుండి మంజూరైన నిధులతో ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి సౌకర్యార్థం కోసం సోమవారం నూతన బోర్‌వెల్‌ను స్థానిక ఎంపిటిసి ,జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కొమురయ్య, వార్డు సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

• **వైద్యాధికారి డా. ధర్మ నాయక్**



చిగురుమామిడి, ఏప్రిల్ 10, (మనం న్యూస్): కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా. ధర్మ నాయక్ తెలిపారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఒగులాపూర్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మ నాయక్ మాట్లాడుతూ చిగురుమామిడి పరిధిలో 12554 మందికి స్క్రీనింగ్ చేయగా, 3025 మందికి రీడింగ్ అద్దాలను, 2472 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ పెట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఎంపీటీసీ అందే స్వప్న, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డా. నిర్మల, హెల్త్ సూపర్వైజర్ పద్మ, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఏ. ఎన్.ఎమ్ కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ — పెద్దపల్లి



## ఇంటింటా తెలుగుదేశం

• **టీడీపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ మానుకా ప్రవీణ్ కుమార్**

మల్లాపూర్, ఏప్రిల్ 10, (మనం న్యూస్): ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడప గడపకు వెళుతూ తెలుగుదేశం పార్టీని గతంలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు వివరిస్తుంటే ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీకి మంచి రోజులు వస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి సాదుల్లా, టిడిపి సీనియర్ నాయకులు ముత్యంపేట్ వెంకట్, గజ్జెలి రాజ గణేష్, ఎనుగందుల శ్రీనివాస్, నిమ్మల రాములు, మారుతి, రాజేందర్, రాజశేఖర్, సాగర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటపై రైతులకు అవగాహన



చిగురుమామిడి, ఏప్రిల్ 10, (మనం న్యూస్): చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామం లో హైటెక్ మొక్కజొన్న డిస్ట్రిబ్యూటర్ తాట్ల తిరుపతి అధ్వర్యంలో గంద్రత్ అనిల్ వ్యవసాయం క్షేత్రంలో సోమవారం హైటెక్ కంపెనీ మొక్కజొన్న పంట పై కంపెనీ అధికారి ఓరుగంటి రాజిరెడ్డి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఓరుగంటి రాజిరెడ్డి మాట్లాడుతూ 5106 రకం యొక్క దిగుబడి గురించి రైతులకు వివరించారు. రైతులు ఈ రకంను ఎంచుకొని అధిక లాభాలను పొందాలని కంపెనీ అధికారులు రైతులకు సూచించారు. అనంతరం డిస్ట్రిబ్యూటర్ తాట్ల తిరుపతిని కంపెనీ ప్రతినిధులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేకొండ, ఏగ్లాస్ పూర్, మొగిలిపాలెం, బొమ్మనపెల్లి, బండారిపల్లే గ్రామాల రైతులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మాడ తిరుపతి రెడ్డి డిస్ట్రిబ్యూటర్ తాట్ల తిరుపతి, రమేష్ , రైతులు ,తడితరులు ,పాల్గొన్నారు.

## పెన్షనర్ల డిమాండ్స్‌ను వెంటనే పరిష్కరించాలి

• **బీజేపీ పెన్షనర్ సెల్ డిమాండ్**



కరీంనగర్, ఏప్రిల్ 10, (మనం న్యూస్): పెన్షనర్స్‌కు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ముందు పెన్షనర్స్ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు బిజెపి విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ జిల్లాసెల్ పూర్తి మద్దతు తెలిపారు.అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సెల్ నాయకులు లాల మురళి, రాష్ట్రసెల్ నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి దాదాపు 35 సంవత్సరాలు ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ ప్రభుత్వానికి తమ సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లకు మొదటి తేదీన జీతాలు చెల్లించాలన్నారు. రావలసిన మూడు డి ఏ లను ప్రకటించాలని, ప్రతి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు.నగదు రహిత వైద్య చికిత్సలు అన్ని వైద్య శాలలలో అందించాలన్నారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేయాలి



తిమ్మాపూర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్) గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని కోరుతూ గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోసోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాన కొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.రసమయి మాట్లాడుతూ లోగడ మొదటి విడత గొర్రెల పంపిణీలో జరిగిన విధంగా అవకతవకలకు తావులేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. గొల్ల కురుమలకు ఇప్పుడు జరిగే పంపిణీ లో వారికి నచ్చిన విధంగా గొర్రెలు కొనుగోలు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందని రసమయి తెలిపారు. తనవంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గొల్ల కురుమలకు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపక దార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పొనగాని మహేష్ , జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్, నాయకులు రవ్వ రాజు, కాల్వ నర్సయ్య, తమ్మనవేణి ఓదెలు, కసాడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకుడుని సన్మానించిన ప్రిన్సిపాల్



భద్రాచలం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర ఒప్పంద అధ్యాపకుడిగా పనిచేస్తున్న అంగడాల శ్రీనుకు డాక్టరేట్ ను ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం శ్రీనును సన్మానించి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు ప్రిన్సిపాల్ డి. భద్రయ్య అధ్యక్షత వహించి పిహెచ్డీలు పొందడం వలన కళాశాల ఉన్నతి పెరుగుతుందని పేర్కొనడం జరిగింది. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం శ్రీనుకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగినది

## ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 28న చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి




ఇల్లందు, ఏప్రిల్ 10 (మనం న్యూస్): ఇల్లందు మండలం మొండితోగు పంచాయతీ ధర్మపురం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీల తో నిర్వహించిన గ్రూప్ మీటింగ్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వ్యాకరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న కొత్తగూడెంలో జరప తలపెట్టిన ప్రదర్శన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని. కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 750 రూపాయలు ఇవ్వాలని,కనీస సౌకర్యాలు కల్పించాలని,వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని, రెండు వందల రోజులు పని కల్పించాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ గ్రామ నాయకులు చింత ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మచ్చ పాపారావు,బిజ్జా ముత్తయ్య, రాములమ్మ, మచ్చ వీరభద్రం,బాలకృష్ణ రత్నమ్మ,దనసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమ్మె గోడ ప్రతి ఆవిష్కరణ

- యాజమాన్యం దిగిరాకపోతే 17 నుండి సమ్మె




భద్రాచలం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): విద్యుత్ కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. టిఎస్‌పిఈజెఏసి నాయకులు సాయి బాబా, రత్నాకర్ యాజమాన్యం తో జరిపిన చర్చలు ఫలించక పోవడంతో ఈ నెల 17 నుండి సమ్మెకు పిలుపునిచ్చారు.విద్యుత్ ఉద్యోగులకు 1-4-2022 నుండి అందాల్సిన వేతన సవరణ యాజమాన్యం ఉద్దేశ పూర్వకంగానే ఆలస్యం చేసిందని,తక్షణమే పిఆర్‌సి అమలు చేయాలని, లేని పక్షంలో సమ్మెకు దిగుతామని విద్యుత్ కార్మికులు హెచ్చరించారు.సమ్మె ద్వారా వినియోగదారులకు, రైతులకు, పరిశ్రమలకు కలిగే అసౌకర్యానికి యాజమాన్యం, ప్రభుత్వం భాధ్యత వహించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.మార్చి 24 న విద్యుత్ సౌధ లో 30 వేల మంది కార్మికులు మహా ధర్నా చేపట్టడం జరిగిందని, అయినా యాజమాన్యం దిగిరాలేదని, తమ సమస్యలు పరిష్కరించలేదని వారు ఆరోపించారు. సుమారు 23 వేల మంది కార్మికులు శ్రమ దోపిడీ కి గురవుతున్నారని, కనీస వేతనం లేక బానిస బ్రతుకులు బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం భద్రాచలం డివిజన్ కార్యాలయంలో టి ఎస్ పి ఈ జె ఏ సి చైర్మన్ మోహన్ రావు, కన్వీనర్ జీవన్ కుమార్,కొలగాని రమేష్, ఉదయ్ రత్న కుమార్,సీతారాములు, రాజారావు ఆధ్వర్యంలో సమ్మె గోడ ప్రతులను ఆవిష్కరించారు.

## వెల్దండి లక్ష్మి కుటుంబానికి అండగా ఉంటాం

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, ఏప్రిల్ 10, మనం న్యూస్: ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించిన పెద్దమాసాన్‌పల్లికి చెందిన వెల్దండి లక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో లక్ష్మి మరణించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దమాసాన్‌పల్లిలో మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించి, ఆమె కుమారుడు ప్రశాంత్, కుమార్తె మౌనికలను పరామర్శించి ఓదార్చారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. అనంతరం వారి కుటుంబానికి నాలుగు వేల ఆర్థిక సహాయం అందించారు. రైతుబీమా ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుందన్నారు. రోడ్డు ప్రమాదంలో లక్ష్మి భర్త లింగం కూడా తీవ్రంగా గాయపడడం చాలా బాధాకరమన్నారు. పరామర్శించిన వారిలో ఏఎంసి వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి, సర్పంచ్, ఎంపిటిసిలు మెట్టు వరలక్ష్మి స్వామి, మాష్టి సుమలత కనకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, నాయకులు పన్యాల ఎల్లారెడ్డి, కోల కనకయ్య, తాళ్ల నర్సింలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నాది... అడ్డంకులు మీవి

- గతంలో ఆగిన పనులు రెండున్నరేళ్లలో పూర్తి
- ప్రజల మన్ననలు పనులతో తప్ప విమర్శలతో పొందలేరు
- దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు





దుబ్బాక టౌన్, ఏప్రిల్ 10, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడుతుంటే అభివృద్ధితో ప్రజల్లో ఎక్కడ నాకు పేరు వస్తుందోనని బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి పనులకు అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు మండిపడ్డారు. అభివృద్ధి కోసం పార్టీలు, జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి ముందుకు సాగుతుంటే కొందరు మాత్రం మంజూరయ్యే నిధులను సైతం మంజూరు కాకుండా కాలడ్డం పెట్టడం సరికాదన్నారు. గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఐటిఐ కళాశాల పనులను ఎమ్మెల్యే సోమవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల్లో జరుగుతున్న జాప్యానికి గల కారణాలను కాంట్రాక్టర్, అధికారులను అడిగి తెలుసుకొని వాటికి ప్రత్యామ్నాయాలను సూచించి పనులను జూన్ నెలలోపు పూర్తి చేసి విద్యా సంవత్సరం ప్రారంభోత్సవానికల్లా సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రజల్లో, నియోజకవర్గంలో మార్పు తీసుకువస్తానని మాట ఇచ్చానని, ఆ మాట ప్రకారం నేడు నియోజకవర్గంలో, ప్రజల ఆలోచనా విధానంలో ఎన్నో అద్భుతమైన మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. దుబ్బాక చుట్టూ ఉన్న నియోకజవర్గాల్లో జరిగినట్లుగా అభివృద్ధిని దుబ్బాకలో జరిగేందుకు ఎలాంటి భేషజాలకు పోకుండా పార్టీలు, జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి పనులు చేస్తుంటే అధికార పార్టీ నాయకులు మాత్రం అభివృద్ధి పనులు కాకుండా మోకాలడ్డు పెట్టడం సరికాదన్నారు. పట్టణంలోని ఐఓసి భవనానికి నిధులు సరిపోక అర్ధాంతరంగా ఆగిపోతే తానే స్వయంగా మాట్లాడి మరిన్ని నిధులు తెప్పించానని, త్వరలోనే పలు ప్రభుత్వ కార్యాలయాలను సైతం నూతన భవనంలోనికి మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా దుబ్బాక ప్రాంతంలో నూతన ఐటిఐ కళాశాల ప్రారంభమైతే ఇక్కడి ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని, కానీ కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం నీడలో నేటి వరకు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, పనులు పూర్తి చేసేందుకు తానే నేరుగా ప్రైవేటు వ్యక్తులను సైతం ఒప్పించి ప్రభుత్వ ఐటిఐ భవనం పూర్తి చేసేందుకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నిర్మాణం పూర్తికావచ్చిన సుమారు వేయి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, దుబ్బాక ప్రభుత్వ దవాఖానా పనులు పూర్తి చేయించి నేడు సకల సౌకర్యాలతో ప్రజలకు వైద్య సేవలు అందించేలా రోడ్డు సౌకర్యం, కాంపౌండ్ వాల్, ఆధునిక యంత్రాలతో వైద్యం అందించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కాయకల్ప పథకం కింద ఎంపికయ్యేందుకు ఆసుపత్రి పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా రూ. 20 లక్షలు సైతం మంజూరు చేయించడం జరిగిందన్నారు. దీంతో పాటు రోడ్లు, భవనాలు, బస్టాండ్ వంటి ఎన్నో పనులు కేవలం రెండున్నరేళ్లలోనే అమలులోకి తీసుకువచ్చి ప్రజల ఆలోచనా విధానాన్ని, నియోజకవర్గ అభివృద్ధిలో మార్పు తీసుకురాగలిగామన్నారు. నేడు తాను చేస్తున్న పనులకు పలువురు రాజకీయ నాయకులు కావాలనే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, ప్రజలు పనులు చేస్తే గుర్తిస్తారు కానీ విమర్శలు చేస్తే గుర్తించరని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నాయకులకు ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల ఏమాత్రం తాపత్రయం ఉన్నా ఇప్పటికే తాను సీఎంతోపాటు ఇతర మంత్రులతో మాట్లాడిన హబ్షిపూర్ నుండి దుబ్బాక వరకు ఫోర్‌లేన్ రోడ్డునిర్మాణానికి ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకువచ్చి అభివృద్ధికి అడుగులు వేసి తమ ప్రజాదక్షతను నిరూపించుకోవాలన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు కావాల్సింది చేయాలి కానీ, ప్రజలకు కావాల్సినవి సమకూరుస్తుంటే వాటిని అడ్డుకోవడం కాదని సుతిమెత్తగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, జిల్లా కార్యదర్శి కిష్టంగారి సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, రఘోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, నాయకులు సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీను, పుట్ట షాదుల్ స్వామి, దూలం వెంకట్‌గౌడ్, కిష్టంగారి రమేష్‌రెడ్డి, మల్లుగారి రమణారెడ్డి, పల్లె నిహాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలన లిక్కర్ లీకేజీల పాలన

- టీఎస్‌పీఎస్సీ లీకేజ్‌పై సిబిఐతో విచారణ జరిపించాలి
- లీకేజీపై సమగ్ర విచారణ కోరుతూ 18 జరిగే మహా ధర్నాని జయప్రదం చేయండి
- నిరుద్యోగుల ఘోష అఖిలపక్ష భరోసా కార్యక్రమం జయప్రదం చేయండి
- అఖిలపక్ష సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం, ఇతర వ్యక్తులు




ఖమ్మం, ఏప్రిల్ 10 (మనం బ్యూరో): టీఎస్పీఎస్సీ లీకేజీ వ్యవహారంపై సిబిఐ తో విచారణ జరిపించాలని పరీక్షలు రాసిన నిరుద్యోగులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని టిఎస్పీఎస్సి చైర్మన్ సభ్యులను తక్షణమే తొలగించాలని సోమవారం నాడు ఖమ్మం సంజీవరెడ్డి భవన్లో కాంగ్రెస్,ప్రజాపంథా న్యూ డెమోక్రసీలు ఆమ్ ఆద్మీ బిఎస్పి విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. నీళ్ల నిధులు నియమకాల కోసం వచ్చిన తెలంగాణలో నియమకాలు ఎలక్షన్ సంవత్సరం 80% నోటిఫికేషన్ ఇచ్చి పేపర్లను సైతం ఆదాయం మార్చి బహిరంగ మార్కెట్లో అమ్ము కుంటున్న దుర్మార్గమైన పాలన కేసీఆర్ ది అని ఆయన అన్నారు కేసీఆర్ పాలన మొత్తం కమిషన్లు దండుకోవటం తప్ప మరేమీ లేదని ఆయన దుయ్య బట్టారు. ఈ 8 ఏళ్ల పాలనలో కెసిఆర్ పాలనను లీకేజీ లిక్కర్ పాలనగా ఆయన అభివర్ణించారు₹ ఉపాధి ఉద్యోగాలు కోసం లక్షల మంది విద్యార్థులు కష్ట నష్టాలు కోర్చి చదువుతుంటే పాలకులు నిర్లక్ష్యం కార ణంగా వారి జీవితాలు నాశనం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు పోట్లనాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన నియమకాలన్నీ కూడా పేపర్లు అమ్మి ఉద్యోగాలు అమ్ముకున్న దౌర్భాగ్యస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉండిందని, కెసిఆర్ పార్టీలను ప్రజలను నిరంతరం మోసం చేసే చేస్తున్నాడని ఆయన అన్నారు 8 ఏళ్ల కాలంలో జరిగిన అన్ని నియమకాలపై సమగ్ర న్యాయవిచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అనంతరం ₹ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ సాహూ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం రాజేంద్రప్రసాద్ గిరిలు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నలమూరు తిరుమలరావు లు₹ మాట్లాడుతూ నిరుద్యోగుల గోష అఖిలపక్ష భరోసా యాత్ర పేరిట 18 వ తారీఖు నాడు హైదరాబాదులో జరుగుతున్న అఖిలపక్ష మహాధర్నాలో వేలాదిమందిగా ప్రజలు ప్రజాసామిక వాదులు నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారి పిలుపునిచ్చారు.

అనంతరం అన్ని పార్టీల బృందం జిల్లా గ్రంథాలయంను సందర్శించి నిరుద్యోగులతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించారు నిరుద్యోగులు అఖిలపక్ష బృందానికి స్వాగతం పలికి గ్రంథాలయంలో ఉన్న సమస్యలను సవివరంగా వివరించారు అనంతరం అఖిలపక్ష పార్టీల ధర్నాలు తమ సంఘీభావం ఉంటుందని కార్యక్రమం పాల్గొంటామని విద్యార్థుల హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్,పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి,తెలంగాణ జన సమితి నాయకులు గోపగాని శంకర్రావు ఈ బాబు ప్రజాపందా నాయకులు ఆవుల అశోక్ ఆజాద్ వెంకటేష్ మస్తాన్ రాకేష్ రమేష్ ఉదయ్ విద్యార్థి యువజన మహిళా కార్మిక సంఘాల చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన దేప భాస్కర్ రెడ్డి



ఎల్బీ నగర్, ఏప్రిల్ 10, (మనం న్యూస్): మహేశ్వరం నియోజక వర్గం, మీర్ పెట్ చౌరస్తాలో 22-04-2023 న జరిగే మహనీయుల జయంతి వారోత్సవాల ముగింపు సభ బ్రోచర్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి కి డాక్టర్ బీఆర్ అంభేద్కర్ జయంతి ఆహ్వాన పత్రికను అందజేసిన ఉత్సవ కమిటీ చైర్మన్ దాసరి కిరణ్, ఉపాధ్యక్షులు దొబ్బ అంజన్ కుమార్, కోశాధికారి వావిలాల ఇందుమతి, సహాయ కార్యదర్శి దోమలపల్లి శివకాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్టర్ల మాయాజాలం

- కుదించుకుపోతున్న మత్తడి కాలువలు
- కిక్కురుమనని అధికారులు



హుజురాబాద్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. ప్రభుత్వ స్థలాలు, ఎస్సారెస్పీ కెనాల్‌లు లాంటి వేటినీ విడిచిపెట్టడం లేదు. పట్టణంలో ఉన్న మత్తడి కాలువలు కూడా వారి కబంధ హస్తాల్లో చిక్కుకుని నానాటికి కుదించుకుపోతున్నాయి. అక్రమంగా ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని, అనధికార లే అవుట్లతో భూములను విక్రయిస్తున్న రియల్టర్ల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నా, సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం కిక్కురుమనడం లేదు.. మత్తడి కాలువలు కుదించుకుపోతూ, వర్షాకాలంలో చుట్టూ నీరు చేరి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని స్థానికులు నెత్తీ నోరు కొట్టుకుని మొత్తుకుంటున్నా, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు మాత్రం ప్రేక్షకపాత్రనే వహిస్తున్నారన్న అపవాదును ఎదుర్కొంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం..**

పట్టణంలోని కాలువలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమణలకు గురిచేసి లక్షల రూపాయలను దండుకుంటున్న రియల్ వ్యాపారులు మాయమాటలు చెబుతూ క్రయ విక్రయాల అనంతరం మొహం చాటేస్తున్నారు. మిషన్ కాకతీయ లాంటి గొప్ప పథకాలు ప్రభుతం చేపడుతున్నప్పటికినీ గొలుసు కాలువలపై ప్రభుత్వం దృష్టి పెట్టక పోవడం, గొలుసు కాలువలు కబ్జాకు గురౌతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నాలా కన్వర్షన్‌లు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారుల లాభాల కోసం వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పచ్చని పంట పొలాలు ప్లాట్లుగా రూపాంతరం చెందిన అనంతరం కూడా సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా అలాంటి భూములకు ఇప్పటికీ రైతు బంధు లభిస్తున్నట్లు సమాచారం.

## కానూరి వెంకటేశ్వర్‌రావు (తాత) స్ఫూర్తి నేటి ప్రజా కళాకారులకు ఆదర్శం

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



కురవి, ఏప్రిల్ 10 (మనం న్యూస్) : కురవి మండలం బంచరాయితండలో కా,, కానూరి తాత 8వ, వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కానూరి తాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ అరుణోదయ వ్యవస్థాప కులు విప్లవ సాంస్కృతిక సారధి ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ కానూరు వెంకటేశ్వర్ రావు తాత నేటి ప్రజా కళాకారులకు ఎంతో ఆదర్శమని అన్నారు. కానూరి కమ్యూనిస్టు కురువృద్ధుడు, అరుణోదయ సంస్కృతిక సమైక్య వ్యవస్థాపకులు న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు, ప్రజా గేయ రచయిత, వామపక్ష ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు పాటలు ప్రాణం అన్నారు. కానూరి వెంకటేశ్వర్ రావు ఉభయ కమ్యూనిస్టు పార్టీలో కూడా క్రియాశీలక సభ్యుడిగా ఉంటూ ఒక రచయితగా ఒక కళాకారుడిగా సేవలందించారు. అనేక ఉద్యమాలకు తన పాటలు బుర్రకథలు ద్వారా ఊపిరి పోశారు. ప్రజానాట్యమండలి అరుణో దయ సంస్కృతిక సమైక్యల ద్వారా ఒక సంస్కృతిక విప్లవాన్ని సృష్టిం చిన కలం కానూరి అని అన్నారు. ఆయన జార్జి రెడ్డి, శ్రీకాకుళం, పోరాటం విప్లవ సింహం రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, హరికథలు డాక్టర్ కోట్నిస్ గురజాడ, ఝూన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్ బుర్రకథలు రాశారు. కానూరి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ప్రతిమ పూనాలని ఈ ప్రజావ్యతిరేక పాలనపై రాజులేని పోరాటాలు నిర్వహించాలని అప్పుడే కానూరి తాత గారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని అన్నారు.

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): సిఐటియు అనుబంధ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడంరమణ పిలుపునిచ్చారు. సోమవారం బివైనగర్ లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికు లందరూ బుధవారం రెండు గంటల పాటు సాంచేలు బంద్ పెట్టి ఉదయం 9 గంటల వరకు చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్దకు వచ్చి ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నక్క దేవదాస్, గుండు రమేష్, శ్రీపతి మునీందర్, సబ్బని చంద్రకాంత్, కనకంటి ఆంజనేయులు, గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

- ఎమ్మెల్యే కందాళ



ఖమ్మం రూరల్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ నందు గూడ సంజీవ రెడ్డి మిత్రమండలి వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత కొద్ది రోజులుగా ఎండలు పెరిగి అధిక ఉష్ణోగ్రతలతో ప్రయాణికులు, బాటసారులు త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన గూడ సంజీవరెడ్డి మిత్రమండలి ఆధ్వర్యంలో బైపాస్ రోడ్ సెంటర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తి తీర్చడం హర్షించదగ్గ విషయం అన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు జెడ్పిటిసి వరప్రసాద్ సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ముత్యం కృష్ణారావు కొప్పుల ఆంజనేయులు జరుపుల లక్ష్మణ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే




మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): మహబూబాబాద్ పట్టణ పరిధిలోని 11వ,15 వ 32 వార్డులలో పర్యటించిన మహ బూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఈ సందర్భంగా 50 లక్షల పనుల ఎంపిక కొరకు వార్డులోని హస్తినాపురం, గోపాలపురం, భవాని నగర్ తండా పలు కాలనీల్లో స్థానిక కౌన్సిలర్లు మరియు నాయకులు, ప్రజలతో వీధి వీధి తిరుగుతూ పలు సమస్యలను తెలుసుకొని చేయాల్సిన అభివృద్ధి పనులను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, గద్దె రవి, గోగుల రాజు, చిట్యాల జనార్ధన్, స్థానిక కౌన్సిలర్లు బత్తుల సరస్వతి సారయ్య, కర్పూరపు పద్మ, నాయకులు కర్పూరపు గోపి, రాజ్ కుమార్, ఎల్లయ్య, రఘు, పట్టణ బారాసా నాయకులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు

సత్తుపల్లి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): గత కొంత కాలంగా జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాల పేరిట గమ్యం తెలియక,రాజకీయ పార్టీని ప్రకటించకుండా నమ్ముకున్న వాళ్ళను అయోమయానికి గురి చేస్తూ రెండు జాతీయ పార్టీలు నాకోసం చూస్తున్నాయి అనే లా దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు,అని నిన్న కొత్తగూడెం వేదికగా జరిగిన ఆత్మీయ సమ్మేళంలో బీఆర్ఎస్ ధిక్కారనేత పొంగిలేటి శ్రీనివాసరెడ్డి పై సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పలు సంచలన వ్యాఖ్యలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా లో కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే హేమాహేమీలు ఉన్నారు,వాళ్ళెవరూ సరిపోక నీకోసం ఎదురు చూస్తున్నారా,జాతీయ పార్టీలను కూడా అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తున్నారు,'ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ శాసనసభ స్థానాలను లను టార్గెట్ చేస్తూన్నారు,పాలేరు ఖమ్మం ,కొత్తగూడెం, లో అభ్యర్థులను ప్రకటించలేదు ' ఎస్సీ,ఎస్టీ సీట్లు లోనే అభ్యర్థులను ప్రకటించారు అని, ఈ సందర్భంగా ఆయన అన్నారు,తండ్రి వయస్సున్న ముఖ్య మంత్రిని ఇష్టం వచ్చినట్లుగా ఎదిపడితే అది మాట్లాడి ఎట్లగైన సస్పెండ్ చేసుకోవాలి అని చుస్తిందు అధిష్ఠానం సమన్వయం తో వుంది ప్రభుత్వాన్ని, ముఖ్య మంత్రిని, అత్యంత అప్తుడైన కెటిఆర్ నూ టార్గెట్ చేస్తున్నావ్ రేపు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తపార్టీ పెట్టిన ఇలానే ధిక్కార స్వరం వినిపిస్తూ,క్రమశిక్షణ రాహిత్యం ప్రదర్శిస్తే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఊరుకుంటారా, అని ఆయన ప్రశ్నించారు, దేశ రాజకీయాలు ప్రభావితం చేసే శక్తి ఉన్న కేసీఆర్ ను పెద్ద ఎత్తున విమర్శించడం అంటే ఏరకమైన వైఖరి ఉందో అర్థమవుతుంది ఆయన



అన్నారు,ప్రభుత్వాన్ని విధానాలను విమర్శిస్తునావునీ ఎందుకు ప్రాధాన్యత లేదని నీకు నువ్వే ఎప్పుడు అనుకున్నావ్, వ్యక్తిగతంగా ఎంత టార్గెట్ చేసిన కేసీఆర్ సమన్వయంతో ఉన్నారు,ఇతర జిల్లాల నుండి నాయకులను తీసుకొచ్చి కేసీఆర్ ను విమర్శిస్తున్నావు, ఇది మంచి పద్ధతి కాదని ఆయనతో పలికాడు, విధిలేని పరిస్థితుల్లో మీ ఇద్దరిపై భహిష్కరణ వేటు వేశారు, దాన్ని స్వాగతిస్తున్నాంఇది ఎప్పుడో చేయాల్సి వుంది. మీరు ఏ పార్టీ ప్రాతిపదికన ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నారో తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు, గత నాలుగేళ్లుగా మంచిగా కనపడ్డ పథకాలు.మీ నోటితోనే పొగిడి ముఖ్య మంత్రి ఆశీస్సులతో రాజకీయం గా అన్ని రకాలుగా అవకాశాలు అందిపుచ్చుకున్నావు అని ఆయన అన్నారు,, ఖమ్మం వస్తే హెలికాప్టర్ ఎక్కించుకుని తిరిగేవారు ఏ సభ జరిగిన కూడా ఖమ్మం జిల్లాలో మీకు ఇచ్చిన ప్రాధాన్యత కెటిఆర్ ఎవరికి ఇవ్వలేదు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు, రాజకీయ నాయకులు రాజకీయంగా నచ్చిన పార్టీలో వెళ్లొచ్చు.ఆ స్వేచ్ఛ ఉంది, తెలుగుదేశం నుండి వచ్చిన మేము నిలెక్క అవకాశవాదం తో ఎప్పుడు చంద్రబాబు నాయుడు నీ విమర్శించలేదు, విదిలేని పరిస్థితుల్లో అప్పుడు ప్రజల కోరిక మేరకు పార్టీ మారాల్సి వచ్చింది మీరుకూడా ఒక పార్టీ పెట్టుకోండి.. తప్పుపట్టడం లేదు.. ప్రజాస్వామ్యంలో ఆ స్వేచ్ఛ ఉంది నీకు నువ్వు గా ముఖ్యమంత్రి నీ ఆకాశానికి ఎత్తి అన్నివిధాలుగ ఏ రకంగా స్టేట్ మెంట్స్ ఉన్నాయో అర్థం చేసుకోవాలి, అనీ గుర్తు చేశారు, ఒకపక్క సీతారామ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందా అంటూ..? మరోపక్క అదే ప్రాజెక్ట్ కు టెండర్లు పిలిస్తే టెండర్ వేసావ్,.?..ఏ ప్రాజెక్ట్ కూడా ఒక్కసారిగా ఏకకాలంలో పూర్తి కాదు అని మీకు తెలవదా,ఏ పార్టీకి పోవలో స్పస్టత ఉంటే ఇంకా ఘాటుగా మాట్లాడేవాళ్ళం ఏ పార్టీకి పోవాలో గమ్యం లేదు దిశ లేదు దశ లేదురెండు జాతీయ పార్టీలు ఎదురు చూస్తున్నాయి అంటూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నావు మీరు గతంలో పలు సందర్భాలలోతెలంగాణ కు గాడ్ ఫాదర్ కేసీఆర్ అని మీ నోటితోనే చెప్పి అమాంతం ఓవర్ నైట్ ఈ రకమైన పద్ధతి ఏరకంగా సమంజశమో అలోచిచుకోవలి, అని విజ్ఞప్తి చేస్తున్నాంఅని అన్నారు. అక్కడక్కడ కొంతమంది రాజీనామా చేస్తారు..అవి సహజం,వీళ్ళందరూ కూడా బిఆర్ఎస్ లో ఉన్న ఆ పార్టీతో నడవని వారు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడవాలి అనుకునేవారు రేపు రిజైన్ చేస్తారు, కార్యకర్తలు ఎవరు కన్ఫ్యూజ్ కావద్దు మద్దతుగా రాజీనామా చేసినవాడు చివరివరకు ఆయనతో ఉంటాడని అని అడుగుతున్న, గమ్యం లేని పద్ధతిలో సత్తుపల్లి నియోజకవర్గం ఉంది, సంచలనం కోసం మాత్రమే రాజీనామా స్టేట్ మేంట్స్ పనికొస్తాయి తప్ప రాజకీయ జీవితంలో బ్లాక్మెయిల్ రాజకీయాలు సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి సం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టిఆర్ఎస్ నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, దొడ్డ శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు మోనార్క రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లురంకం రాజు, వార్డ్ కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ భాషా, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్తగూడెం

## పార్టీకి వెన్నుపోటు పొడిచే వారికి వేటు తప్పదు



మణుగూరు, ఏప్రిల్ 10 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నందు సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్ నందు స్థానిక పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు విలేకరుల సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీలో తురుముక్కలను వేరువేయడం మొదలైందని తెలియజేశారు. మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంకా జూపల్లి కృష్ణారావును పార్టీ అధిష్టానం ఎటు వేసిన విషయం అందరికీ తెలిసిందే పార్టీలోనే ఉంటూ వెన్నుపోటుదారుడుగా పేరుగాంచిన శ్రీనివాస్ రెడ్డి ఆయన వెంబడి ఉన్న నాయకులు ఏం చూసుకుని ఉంటున్నారు తెలియదు ఏ పార్టీలో ఉన్నారో వాళ్లకే తెలియదు. రేగా మాట్లాడుతూ నిన్న కొత్తగూడెం లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యల కు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన పార్టీ లో ఉంటూ పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడుతున్న నేపథ్యంలో పార్టీ నుండి అధిష్ఠానం సస్పెండ్ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంటే .వీళ్ళు మాత్రం తెలంగాణ లో అభివృద్ధి జరగలేదని అనడం విడ్డురం గా ఉన్నదని.. అసలు వీళ్ళు ఏ పార్టీ లో ఉన్నారో తెలియకుండా అభ్యర్థులను ప్రకటించుకుంటూ వెళుతున్నారు. ధనం ఉందని అహకారం తో మాట్లాడితే ఉరుకునేది లేదు.. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో పది కి పది గెలిచి తీరుతామని ధీమా వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కేసిఆర్ పై విమర్శలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. తిరిగి ప్రతి నియోజకవర్గానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నియోజకవర్గ ఎమ్మెల్యే పదవులకు అభ్యర్థులు కూడా ప్రకటించడం హాస్యాస్పదంగా అనిపిస్తుంది. దేశంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండేలా సీఎం కేసీఆర్ చేసే అభివృద్ధి పనుల్లో 24 గంటల ఉచిత కరెంటు గాని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, దళిత బంధం వంటి ఎన్నో పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలలో మన్నన పొందుతున్న కెసిఆర్ విమర్శించడం సరికాదు. ఇవాల్టి వరకు కూడా శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలలో రైతుబంధు ద్వారా కూడా తను తన కుటుంబ సభ్యులు రైతుబంధు పథకం ఉపయోగించుకోవడం లేదా. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల జడ్పిటిసి పోశం నరసింహారావు, మణుగూరు టీజీబీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర్ రావు, మణుగూరు మండల అధ్యక్షులు ముత్యం బాబు , పార్టీ టౌన్ అధ్యక్షులు అడపా అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శిలు బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, పినపాక నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, మండల కోఆప్షన్ సభ్య ఎస్కే జావీద్, పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వట్టం రాంబాబు, యూసఫ్, కీసర శ్రీనివాసరెడ్డి, కాప శివాజీ, మేకల రవి, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఏన్కూరు, ఏప్రిల్ 10 (మనం న్యూస్): ఇటీవల కరోనా బారినపడి కోలుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావును వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ పరామర్శించారు. సోమవారం మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో శెట్టిపల్లి ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శెట్టిపల్లి త్వరగా కోలుకొని, మరింత ఆరోగ్యంతో పార్టీ కోసం పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్, రైతు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్, సర్పంచులు గుగులోత్ ప్రసాద్, ముక్తి లక్ష్మినారాయణ, ఉప సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్ రావు, మండల నాయకులు ఈవూరి సైదులు, భూక్యా వినోద్ కుమార్, ధర్మా నాయక్, సెబాస్టియన్, నర్సింహారావు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇసన్నపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెజబ్బులు - ప్రథమ చికిత్సపై సిబ్బందికీ శిక్షణ



మధిర, ఏప్రిల్ 10 (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీ ఆధ్వర్యం లో పిహెచ్సి లో ఉన్న పారా మెడికల్ సిబ్బంది అందరికి సిపిఆర్ (గుండె పోటు మరియు గుండె కు సంబంధించిన) వివిధ రకాల ప్రాణాపాయ సమయం లో ప్రథమ చికిత్స చేసి ఏ విధంగా మనిషి ప్రాణాలను రక్షించాలో మొదలగు విషయాలపై అవగాహన ను డా. అల్తాఫ్ ప్రత్యేక వైద్య నిపుణులు పిహెచ్సి సిబ్బందికీ శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణ పొందిన పారా మెడికల్ సిబ్బంది గ్రామాల్లో పట్టణంలో తాము చేస్తున్న ఫీల్ డ్యూటీ లో ఎవరికైనా సడన్ గుండె పోటు సమస్య వచ్చిన అప్పుడు వైద్యా అందించి ఆదుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డా. పృథ్వీతో పాటు పల్లె దవఖాన బస్తి దవాఖాన వైద్య సిబ్బంది డా. హేమలత , ఎంఎల్ హెచ్ పి ఐ స్వర్య భార్గవి, పిహెచ్ఎన్ గోలి రమాదేవి, హెచ్ఇఒ గోవింద్ ,హెచ్ఎస్ లంకా కొండయ్య, హెచ్వి బి కౌసెల్య , టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్, స్టాఫ్ నర్సులు ఎఎన్ఎమ్ లు ,హెల్త్ అసిస్టెంట్ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆత్మబంధువు సీఎం కేసీఆర్



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): తెలంగాణా రాష్ట్రంలోని పేద ప్రజల ఆరాధ్యుడు,ఆత్మబంధువు సి.ఎం కెసిఆర్ అని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో పాల్వంచ, కొత్తగూడెం,సుజాతనగర్,లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాలకు చెందిన 31 మంది పేద లబ్ధిదారులకు 26 లక్షల 25 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వనమా అందజేశారు.ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి వృద్ధుల వరకు పేదవారి సంక్షేమమే ధ్యేయం అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారుపరిపాలన సాగిస్తున్నారన్నారు.కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వనమా అన్నారు.డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల జడ్పిటిసి సభ్యులు బరపటి ఎంపీపీ మడివి సరస్వతి,బిఆర్ఎస్ నాయకులు ఎం ఏ రజాక్,కిరణ్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

ఎర్రుపాలెం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): ప్రస్తుతం ఉన్న రోజుల్లో ఏదైనా వస్తువు చేజారిపోయిందంటే ఆ వస్తువు మరల మనకి దక్కుతుంది అని నమ్మకమే లేని రోజుల్లో బస్ కండక్టర్ తన నిజాయితీని చాటుకొని పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఎర్రుపాలెం మండలం పెగళ్ళ పాడు గ్రామానికి చెందిన ప్రయాణికుడు ఒకరు మధిర నుండి విజయవాడ వెళుతున్న బస్సును ఎర్రుపాలెం బస్ స్టాప్ లో బస్సు ఎక్కినారు. అట్టి ప్రయాణికుడు తన పర్సను బస్సులో మరిచిపోయినాడు. పర్సును గుర్తించిన బుస్సు కండక్టర్ కె. వేణు పర్సు మర్చిపోయిన ప్రయాణికున్ని గుర్తించి సమాచారం అందించి విజయవాడ బస్టాండ్ లో ఉన్నటువంటి ఆర్టీసీ అధికారుల సమక్షంలో ఆ ప్రయాణికునికి తన పర్సలో ఉన్న డబ్బులు16 వేల రూపాయలు అందజేసి అధికారుల అభినందనలు పొందాడు.

# ప్రజాప్రతినిధులు సిఫారసు చేసిన 56 లేఖలు పెండింగ్‌లో ఉన్నాయి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (మనం ప్రతినిధి): ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన సిఫారసు లేఖల పరిష్కారంపై నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినుతులు స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు సిఫారసు చేసిన 56 లేఖలు పెండింగ్ ఉన్నాయని , ఆయా శాఖల అధికారులు బుధవారం వరకు పరిష్కరించి నివేదికలు అందచేయాలని చెప్పారు . ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు సమస్య పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణిలో చేసిన దరఖాస్తులు ఇలా ఉన్నాయి:సుజాతనగర్ మండలానికి చెందిన తోకచిచ్చు సీతారామ రాజు సర్వే నెం .1497 / ఈ / ఇ / 2 లో 2.09 ఎకరాల భూమి ఉన్నదని , అట్టి భూమికి సంబంధించి మాకు పూర్తి అధికారాలున్నాయని , భూమి తక్కువగా ఉన్నట్లు తమకు అనుమానాలున్నాయని , సర్వే చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు కొరకు సుజాతనగర్ తహసిల్దార్కు ఎండార్స్ చేశారు . బూర్గంపాడు మండలానికి చెందిన వంగూరి అరుణ , వంగూరి కామేశ్వరి డిగ్రీ వరకు చదువుకున్నామని , ఉద్యోగాలు లేక కుటుంబ పోషణ కష్టంగా ఉన్నదని , తమకు దళితబంధు పథకం మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఈడికి ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలం , రాంనగర్ గ్రామానికి చెందిన దామెర్ల వేణుమాధవ్ హైదరాబాదు నందలి నల్లమల్లారెడ్డి ఘాట్ కేసర్ , హైదరాబాదు ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్లో చేరియున్నానని , కరోనా వల్ల తరగుతులు నిర్వహణ సరిగా లేక పోవడం , తెలుగుమీడియం నుండి వచ్చిన తాను ఇంగ్లీషు మీడియంలో విద్యను అభ్యసించలేకపోవడం వల్ల మొదటి సంవత్సరం అన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యానని , ఇంజనీరింగ్ విద్య అభ్యసించలేనని , తన సర్టిఫికేట్లు ఇప్పించాలని కోరగా , మిగిలిన మూడు సంవత్సరాల ఫీజులు చెల్లించాలని చెప్పారని , ఫీజులు చెల్లించలేని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నామని తన సర్టిఫికేట్లు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు కలెక్టరేట్ ఓఎస్టీకి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం , మంచికంటినరగకు చెందిన నునావత్ శ్రీరాం మంచికంటినగర్లోని ముత్యాలమ్మ గుడి దగ్గర నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నానని , విద్యుత్ , నీటి సౌకర్యం



లేక ఇబ్బందులు పడుతున్నామని కావున విద్యుత్ , నీటి సౌకర్యం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం , తొట్టిపంపు గ్రామానికి చెందిన వసంతరావు మరి కొందరు గిరిజన రైతులు గత 20 సంవత్సరాలుగా ఆర్ఎఎస్ఆర్ భూముల్లో వ్యవసాయం సాగు చేస్తున్నామని , నీటి సౌకర్యం కొరకు సోలార్ ద్వారా బోర్లు వేసుకున్నామని , అట్టి ఆర్డీఎస్ఆర్ పట్టా కలిగిన భూముల్లో ఆయిల్పామ్ సాగు చేయుటకు ప్రభుత్వ రాయితీతో ఆయిల్ పామ్ మొక్కలు ఇప్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఉద్యాన అధికారికి ఎండార్స్ చేశారు . ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సస్పెండ్‌ను స్వాగతించిన పొంగులేటి వర్గం

భద్రాచలం, ఏప్రిల్ 10 (మనం న్యూస్): భద్రాచలంలో పొంగులేటి, తెల్లం క్యాంపు కార్యాలయంలో మండల బాధ్యులు రత్నం. రమాకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రత్నం. రమాకాంత్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని బి ఎస్ ఆర్ పార్టీ నుండి సస్పెండ్ చేసినందుకుగాను ఇన్ని రోజులకు ఆయన సంకెళ్లు తెంప్పినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.అలానే భద్రాచలం మండల ఉపాధ్యక్షులు రత్నం. రమాకాంత్ బిఎస్ఆర్ పార్టీకి, క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేసి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి , తెల్లం. వెంకటరావు తో నా ప్రయాణం ఉంటుందని తెలియజేశారు.




ఆయన వెంట మండల జాయింట్ సెక్రటరీ బొంబోతుల. రాజీవ్, ఉపాధ్యక్షులు ఎండి. నవాబ్ ,రత్నం. రజనీకాంత్ ,కార్మిక విభాగం అధ్యక్షులు చుక్కా. సుధాకర్, కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు గాడి. విజయ్ కార్యదర్శి ఆకుల. వెంకట్, కోశాధికారి మాచినేని. భాను ప్రకాష్ ,మహిళా అధ్యక్షురాలు జాస్తి. గంగా భారతి, లక్ష్మీకాంతం అనేక మంది మహిళలు పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి, డాక్టర్ తెల్లం .వెంకటరావుతో ప్రయాణం ఉంటుందని తెలియజేశారు.

## వాకింగ్ స్టార్ ఆధ్వర్యంలో యోగా సాధనకు వేదిక

దమ్మపేట, ఏప్రిల్ 10 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం స్థానిక ఏపీ ఆర్ ఎస్ రెసిడెన్షియల్ స్కూల్లో వాకింగ్ స్టార్ ఆధ్వర్యంలో యోగ సాధన కొరకు వేదికను తయారు చేయడం జరిగింది గతంలో వేప చెట్టు చుట్టూ ఉన్న దిమ్మ పూర్తిగా పాడవడంతో దీనిని తొలగించి వాకింగ్ స్టార్ సహాయంతో నూతనంగా వేదికను తయారు చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ వాకింగ్ చేసిన అనంతరం యోగ సాధన చేయుటకు ఇబ్బందిగా ఉండటం చేత ఈ వేదిక ని సిద్ధం చేసినట్లు ఆయన తెలియజేశారు అలాగే ఈ వేదికను తయారు చేయడానికి వాకింగ్ స్టార్స్ సహాయంతో పాటు మందలపల్లి గ్రామానికి



చెందిన నల గుళ్ల సత్యనారాయణ చిప్స్ ఇసుకను అందజేయడంతో ఈ వేదికను సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దారా మల్లికార్జునరావు సీనియర్ పాత్రికేయులు అడపా లచ్చయ్య దొర మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె అబ్బాస్ అలీ శ్రీధర్ సబ్బిశెట్టి సాయి . మోహన్ గట్ల శ్రీనివాసరావు. చల్ల సోమశేఖర్ మాజీ సర్పంచ్. ఆంగోతు బాలాజీ .బహుదూర్ నాగేశ్వరరావు . శశికాంత్ . మల్లి . లక్ష్మేంద్ర .సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఇంటింటి ప్రచారం



పెనుబల్లి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): బీఆర్ ఎస్ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాను సారం వియం బంజర్ గ్రామ సర్పంచ్ భూక్య పంతులి ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12వ తేదీన పెనుబల్లి మండల పరిధిలోని మండల పాడు గ్రామంలో లంకాసాగర్ క్రాస్ రోడ్డు లో జరగబోయే బీఆర్ ఎస్ పార్టీఆత్మీయ సమ్మేళన సభకు ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ....వియ్యం బంజర గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభా కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరు అవ్వాలని ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ప్రచార కార్యక్రమం లో..... బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాదు, స్థానిక ఎంపీటీసీ వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, గ్రామ సర్పంచ్ భూక్య పంతులి, ఉప సర్పంచ్ విజయ కుమారి, నీలాద్రి ఆలయ పాలక సభ్యుడు వంగ సురేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగా చంద్రశేఖర్, ముత్యం సత్యనారాయణ, గ్రామ టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి గోదా శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాసరావు, ఆచంటి శ్రీనివాస్ రావు, తేజావత్ బాజీ, సోషల్ మీడియా వారియర్ మరీదు చంద్రశేఖర్, గ్రామ పంచాయతీ వార్డు నెంబర్ భూక్య లక్ష్మి , బి గోపాల్,కార్మికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

## జాతి పితామహుని 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం



ఆళ్లపల్లి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ఏప్రిల్ 14న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు.. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం పునాదిగా కలిగిన సమాజమే తన ఆశయంగా, సాంఘిక ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగాడ లేదని గాఢంగా నమ్మిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, భారతదేశంలోని పేదలకు ఆయన చేసిన గణనీయమైన కృషిని గుర్తు చేసుకోవడానికి ఈ జయంతిని జరుపుకుంటామని అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు,. ఈ కార్యక్రమంలో అక్షర కాలేజీ ప్రిన్సిపాల్ కిసరి రమేష్, పోలేబోయిన రామయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# చీర్లవంచలో రూ.12 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- మంత్రి కేటీ రామారావు
- డా బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 11, (మనం న్యూస్): తంగళ్లపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా ఏర్పాటు చేసిన డా బి ఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలను రాష్ట్ర మంత్రి కే తారక రామారావు సోమవారం అవిష్కరించడంతో పాటు ఎస్సి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ చీర్లవంచలో ఇప్పటివరకు రూ.12 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.చీర్లవంచ గ్రామంలో ప్లాట్ లకు డబ్బులు రాని వారు, 18 సంవత్సరాలు నిండి డబ్బులు రాని వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కు మిడ్ మానేరు జంక్షన్ అయ్యిందంటే కోదురు పాక,చీర్లవంచ గ్రామాలు, ఇతర గ్రామాల నిర్వాసిత ప్రజల త్యాగ ఫలితమే అన్నారు.350 ఎకరాలలో ఆక్వా హబ్ ఏర్పాటు చేయనున్నామని, స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి హబ్ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. చీర్లవంచ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలను హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తామని, జూనియర్ కళాశాలను మంజూరు చేస్తామన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంజూరు చేస్తామన్నారు.ఎల్లమ్మ గుడి, వేణుగోపాల స్వామి ఆలయంను నిర్మిస్తామన్నారు. రజక సంఘం, రెడ్డి, గంగపుత్ర, యాదవ సహా అన్ని కుల సంఘాలకు కమ్యూనిటి భవనాలు నిర్మిస్తామని, గోడౌన్ నిర్మిస్తాం అన్నారు. ఊరంతా ఉపయోగపడేలా ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని, దళితులలో ఉన్న పేదరికంను నిర్మూలించేందుకు దళిత బంధు కార్యక్రమం రుపుదిద్దుకుందని అన్నారు. చీర్లవంచ గ్రామంలో దశల వారీగా దళిత బంధును వర్తింపజేస్తామని, గృహ లక్ష్మీ కార్యక్రమం కింద ప్లాట్ ఉండి ఇళ్లు లేని వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు రాని వారినీ గుర్తించి అర్హులందరికీ న్యాయం చేస్తామన్నారు.రూ. 10 కోట్లతో రెండు నెలల్లో చీర్లవంచ గ్రామం నుండి సిరిసిల్ల వరకూ రోడ్డుకు మరమ్మతులు పూర్తిచేస్తామని పేర్కొన్నారు.




# ఇంకెన్నాళ్లు కులం పేరిట హత్యలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 10 (మనం న్యూస్): బడుగు, బలహీన వర్గాలను సమన్వయం చేసి.వందల ఏళ్ల నాడు..పురుడు పోసుకున్న .. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న తరుణంలో..ముదిరాజు కులస్తులు. వారి అమ్మాయిని ప్రేమించాడని.దళిత యువకున్ని వెంటాడి వేట కొడవళ్లతో.దారుణంగా నరికి హత్య చేశారని.నిచ్చెన మెట్ల వ్యవస్థను కూకటి వేళ్లతో సహా భూస్థాపితం చేయకుండా.కులం పేరిట ఇంకెన్నాళ్లు హత్యలను చేసుకుందామని. కేవీపీఎస్, దళిత, ఎస్సీ ఉద్యోగుల సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో బాధిత కుటుంబాన్ని ఆయా సంఘాల నేతలు పరామర్శించారు. అనంతరం డీఎస్పీ వెంకటగిరిని కలిసి. ఇరిగి నవీన్ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఇక్కడి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్.విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నేతలు మాట్లాడారు. త్రిపురారం మండలం. గుంటి పల్లి అన్నారం గ్రామానికి చెందిన ఇరిగి నవీన్.అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన .యువతిని ఇష్టపడ్డాడు. ఇదే విషయమై.సదరు యువతి తరపు బంధువులు. ఇరిగి నవీన్ ను పథకం ప్రకారం హత్య చేశారన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున, రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశ రాములు, ఊర రామకృష్ణ, డాక్టర్ రాజు, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, ఎమ్మార్పీ ఎస్ జిల్లా నాయకులు మచ్చ ఏడుకొండలు, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి, కొండేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రెండో విడతలు నగదు పంపిణీ చేయాలి

తిరుమలగిరి, ఏప్రిల్10(మనం న్యూస్): గొర్రెల కాపరులకు రెండో విడతలు నగదు రూపంలో ప్రభుత్వం పంపిణి చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో గొర్రెల మేకల పెంపకం దారులతో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండో విడత గొల్లకురుమలకు ఇచ్చే నగదు ఒక లక్ష ఇరువైవేలు లబ్దిదారుడు తన ఖాతాలో డిడి రూపంలో కట్టే డబ్బులు 43వేల రెండు వందల యాబై రూపాయలు ప్రభుత్వం లబ్దిదారునికి ఇచ్చే గొర్రెలు సాల్తీలు 20గొర్రెలు ఒక పొట్టేలు అంటే మొత్తము కలిసి సాల్తీలు 21 గొర్రెలు వస్తాయని చెప్పారు. గొల్ల కురుమలు డీడీలు తీయలేని పరిస్థితిలో నిరుపేదలు ఉన్నారని డీడీలు లేకుండా నగదు బదులు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బండ అశోక్, నాయిని అంజయ్య, నాయిని మల్లేష్, దూదిమెట్ల నర్సయ్య, కడవ బయ్యాలు, ఇత్తవేణి సోమనర్సయ్య, బొడ్డు వెంకటయ్య, కడారి మల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



హాలియా, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట రెండో వార్డు నందు మైనారిటీ నాయకులు అంజత్ ఖాన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గారి ₹5,00,000₹ లక్షల రూపాయల (సీడీపీ) నిధులతో ₹ఈద్గా (ఖబ్రస్తాన్ )₹ నకు వెళ్లే రహదారినకు సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుట జరిగినది.ఇట్టి కార్యక్రమానికి పట్టణ మైనారిటీ ప్రజల ఆహ్వాన మేరకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభం చేయుట జరిగినది. తదనంతరం హాలియా పట్టణ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ గారిని శాలువా కప్పి ఘనముగా సన్మానించుట జరిగినది.తదనంతరం ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ..ముస్లిం సోదరులను గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు కే వినియోగించుకోవడం జరిగినది ... అదే తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కల్పిస్తూ తెలంగాణ చరిత్రలోనే ముస్లింలకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఏకైక రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రమే... మీరు ప్రభుత్వాన్ని సహకరించండి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని తెలియపరిచారు.. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేంపాటి పార్వతమ్మ శంకరయ్య, రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి గారు అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్ నాయక్, ₹కౌన్సిలర్లు₹ జిల్లా కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వ్రజ వెంకటరెడ్డి, నల్లబోతు వెంకటయ్య,అనేపాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, కో ఆప్షన్ చాపల సైదులు, మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస గౌడ్, ₹నాయకులు₹ చల్ల మట్టా రెడ్డి, కోటపాటి మధుబాబు, ముజ్జ శ్రీహరి, ముజ్జ నారాయణ, వినయ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , సికె యుత్ రమేష్ , బెజవాడ కృష్ణ, రుద్రాక్షి మహేష్ మాజీ సర్పంచ్, ఇబ్రహీంపేట పిఎసిఎస్ డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య, అల్లి పెద్దిరాజు, మాతంగి కాశయ్య, పగడాల సైదులు కొట్టాల శ్రీను, మహిళ నాయకురాలు గంగాభవాని ₹సర్పంచులు₹ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు హజరిగూడ సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొట్టాల సర్పంచ్ చింతకాయల పద్మా వెంకటేశ్వర్లు, నాయుడుపాలెం సర్పంచ్ కిరణ్ , ముక్కమాల సర్పంచ్ గోనె నరేందర్ రావు, తదితరులు. మండల కో ఆప్షన్ షేక్ మున్న ,₹మైనారిటీ నాయకులు₹ అబ్దుల్ హలీం, మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్, మొహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ మహిముద్, మొహమ్మద్ జాంగిర్, అన్వర్ ఖాన్, షేక్ యాకుబ్, మౌలానా గౌస్, షేక్ జలీల్, మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, సులేమాన్ ఖాన్ ,షేక్ నబి, సయ్యద్ హుస్సేన్, లతీఫ్ ఖాన్, అయ్యుబ్ ఖాన్, జావిద్ ఖాన్,షేక్ మజాజ్ తదితర మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

## నిజామాబాద్

### ప్రైవేట్ ఉద్యోగస్తుల మండల అధ్యక్షునిగా నియామకం



పెన్‌పహాడ్, ఏప్రిల్10(మనం న్యూస్): తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం టీపీయుఎస్ మండల అధ్యక్షుడిగా దూపహాడ్ గ్రామానికి చెందిన బిట్టు హరీష్‌ను నియమిస్తూ ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గుండు రాంబాబుగౌడ్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన హరీష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి మరియు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆగ్రోస్ ప్రొప్రైటర్స్ చెన్ను సుదర్శన్‌రెడ్డి, జడ అభినవ్, లక్ష్మినారాయణ, సంఘం సభ్యులు బీంపల్లి ప్రవీణ్, ఒగ్గు కిరణ్, బొలిశెట్టి వీరబాబు, శివ, శంకరయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించండి



తిరుమలగిరి, ఏప్రిల్10 (మనం న్యూస్): సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని తహసిల్దార్ రమణారెడ్డి చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని సమైక్య కార్యాలయంలో నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర నిర్వాహకులు రైతులు ధాన్యాన్ని తీసుకరాగానే వారి పేర్లను వరుస క్రమంలో నమోదు చేస్తూ పట్టాదారు పాస్ బుక్ నెంబర్ కూడా రికార్డ్ చేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు ఇలాంటి అవకతవకల పాల్పడిన వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీఎం సైదయ్య, సీసీలు యాదయ్య, విజయలక్ష్మి, పీఎసీఎస్, సీఈఓఎస్ కొనుగొలు కమిటీ సభ్యులు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష



జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్10(మనం న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని తహసిల్దార్ యాదగిరెడ్డి అన్నారు. సోమవారం యాసంగి 2023సీజన్ వరి ధాన్యం కొనుగోలుపై సెర్ప్ ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులకు ప్యాక్స్ కమిటీ సభ్యులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి, ఏపీవో మల్లేష్, ఏఈలు సత్యం, శోభ, సీసీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్10(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని సూర్యనాయక్ తండా గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్‌నాయక్, ఎంపీటీసీ బిక్కునాయక్, డాక్టర్ మణిరత్నం, సీహెచ్‌వో చరణ్‌నాయక్, ఉపసర్పంచ్ సుజాత సంజీవ, సుజాత, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశాకర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌ఆర్పి విలేజ్ షోస్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శన



చిలుకూరు, ఏప్రిల్ 10 (మనం న్యూస్): చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం (పాలేఅన్నారం ) గ్రామ యువత ఎన్ ఆర్ పి విలేజ్ షోస్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో ఉచితంగా బలగం సినిమాను ప్రదర్శించడం జరిగింది ఈ ప్రదర్శనకు గ్రామం నుండి ప్రజలు సుమారు 1000 మంది గ్రామస్తులు తిలకించడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పరిస్థితులలో ఎంతో వేగంగా పరుగెడుతున్న సాఫ్ట్వేర్ రంగం లో ప్రజలు వారి కుటుంబాలను సైతం వదిలేసి ఇతర ప్రాంతాలకు వెళ్లి డబ్బే ప్రధాన ధ్యేయంగా కుటుంబాలను దూరం చేసుకుంటున్న సమయంలో ఈ బలగం సినిమా అలాంటి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాదని వారు తెలిపారు. పాతకాలంలో ఉమ్మడి కుటుంబాలు ఎంతో కలిసికట్టుగా జీవించేవారని అలా జీవించిన వారు సుమారు 100 సంవత్సరాల వరకు వారి జీవిత ప్రయాణం సాగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇకనైనా కుటుంబాలను దగ్గర చేసుకుంటూ వారి జీవిత ప్రయాణం సాగిస్తే వారి కుటుంబాలకు వారికి ఎంతో సంతోషంగా ఉంటారని వారు తెలిపారు.

## సిద్దిపేట

### యువజన కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ, ఏప్రిల్ 10 (మనం న్యూస్): యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి సురభి, రమేష్ బాబు ల ఆదేశానుసారం టీఎస్పీఎస్సీ, 10వ తరగతి పేపర్ లీకేజీల వ్యవహారంపై అధికార పార్టీ ఎమ్మెల్యే లు ఏమి పట్టనట్టు వ్యవహరించిన తీరుని ఖండిస్తూ ఈ రోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించకుండ మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. పారదర్శకంగా నిర్వహించాల్సిన పరీక్షలను లీకేజీలు చేస్తూ ప్రభుత్వం నిరుద్యోగుల ఉసురుపోసుకుంటుందని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ విమర్శించారు. వ్యవహారంపై అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అరెస్ట్ అయిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ నాయుడు, అజయ్ తదితరులు ఉన్నారు...

### నేడు బుద్ధవనం సందర్శించనున్న కంబోడియా బౌద్ధ భిక్షువు

నాగార్జునసాగర్, ఏప్రిల్ 10 (మనం న్యూస్): నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని మంగళవారం నాడు సంబుద్ధ గ్లోబల్ ఫౌండేషన్ మరియు క్రెటియా పగోడా బౌద్ధ విహారానికి చెందిన కంబోడియా బౌద్ధ బిక్షువు హర్షవర్ధన్ సందర్శించనున్నారని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు హైదరాబాదులోని బుద్ధవనం ప్రధాన కార్యాలయాన్ని కంబోడియా బౌద్ధ భిక్షువు హర్షవర్ధన్ సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనం కన్సల్టెంట్ బౌద్ధ విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వ్రాసి నటువంటి 'బుద్ధిస్ట్ ఆర్కియాలజీ ఇన్ తెలంగాణ 'పుస్తకాన్ని బహుకరించారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య బుద్ధ వనం గురించి కంబోడియా బౌద్ధ బిక్షువు హర్షవర్ధన్ కు వివరించారు. వీరితోపాటు కేకే రాజా తదితరులు ఉన్నారు.

### రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

భువనగిరి, ఏప్రిల్ 10 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కోమటిరెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న మూడు డిఏలను విడుదల చేయాలని, పెన్షన్ కమ్యూనికేషన్ 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు తగ్గించాలని, ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, పాత పెన్షన్ విధానం కొనసాగించాలని, రైల్వేలో రాయితీలు కల్పించి, ప్రతి జిల్లాకు వెల్నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ ఇవ్వాలని, పి ఆర్ సి కమిటీ ద్వారా ఏర్పాటు చేసి, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం సమస్యలు పరిష్కారం కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేకల ఆనందం, యూనిటీ అధ్యక్షులు తాడూరి కిష్టయ్య, సిహెచ్ మల్లయ్య, ఆంజనేయ పంతులు, శంకరయ్య, రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యాదిరెడ్డి, సత్తయ్య ,కార్యవర్గ సభ్యులు యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి



హాలియా, ఏప్రిల్ 10 (మనం న్యూస్): యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శివసేన రెడ్డి గారు మరియు తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి లు సురభి జీ మరియు రమేష్ బాబు గార్ల ఆదేశానుసారం ఈరోజు ఉదయం నల్గొండ జిల్లా యూత్ అధ్యక్షులు ₹గౌని రాజా రమేష్ యాదవ్₹ గారి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడి భాగంగా యువజన కాంగ్రెస్ నాయకులను స్థానిక హాలియా పోలీస్ స్టేషన్ లో అక్రమంగా తరలించి, ₹హాలియా ఎస్ఐ క్రాంతి కుమార్₹ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులను భోజనం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ₹నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, సహాయ కార్యదర్శి అయితేగోని సతీష్, పెద్దవూర మండల అధ్యక్షులు కిలారి మురళి, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు అనుముల అంజి, శ్రీకాంత్, కరెడ్ల నరసింహ, బొంగారాల యేసురాజు, బిళ్ళ కంటిమహేష్,మహేష్, నితిన్,సూర్యచంద్ర, ఆనంద్,వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ప్రకాష్, విజయ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# అప్పటి మాటలు.. ఇప్పుడు వైరల్..

న్యూఢిల్లీ: ఆదివారం ఐపీఎల్‌లో అదిరిపోయే బ్యాటింగ్ ప్రదర్శనలు చూశాం. అందులో హైలైట్ అంటే రింకు సింగ్ అని చెప్పాలి. అది కాకుండా బాగా గుర్తుండిపోయే ఆట రాహుల్ త్రిపాఠిది. పంజాబ్‌పై సూపర్ అర్ధశతకం (74) చేసి టోర్నీలో జట్టుకు తొలి విజయం అందించాడు. దీంతో ఇప్పుడు ఖిఖు అభిమానుల ట్విటర్ పేజీల్లో ఆ పేరు మారుమోగిపోతోంది. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం షారుఖ్ ఖాన్ చేసిన ఓ కామెంట్ కూడా కనిపిస్తోంది. అప్పుడు రాహుల్.. షారుఖ్ టీమ్‌లో ఆడేవాడులెండి. ఓసారి త్రిపాఠి ఇలాగే బాగా ఆడినప్పుడు మెచ్చుకుంటూ ఓ ట్వీట్ చేశాడు షారుఖ్.అది 2020... రాహుల్ కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. చెన్నైతో జరిగిన ఓ మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చి 81 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అలా జట్టు విజయంలో కీలకంగా నిలిచిన రాహుల్ను జట్టు సహ యజమాని షారుఖ్ ఖాన్ తెగ పొగిడేశాడు. ఆ వీరోచిత ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ.. 'రాహుల్.. ఈ పేరు ఇంతకుముందే ఎక్కడో విన్నాను. అతడి ఆట అంతకంటే గొప్పగా ఉంది' అని మెచ్చుకున్నాడు. ఆ డైలాగ్ చెప్పడానికి స్ఫూర్తి అతని సినిమానే కావడం గమనార్హం.షారుఖ్ సూపర్ హిట్ చిత్రం 'దిల్‌తో పాగల్ హై'లో హీరో పేరు రాహులే. అందులో 'రాహుల్.. నామ్ తో సునా హోగా' అనే డైలాగ్ ఎంతో పాపులర్ అనే



విషయం తెలిసిందే. ఆ రోజు షారుఖ్ ఆ మాట ఎందుకు అన్నాడో కానీ.. ఆదివారం సన్‌రైజర్స్, పంజాబ్ మ్యాచ్‌లో ఆ పేరు మారు మోగిపోయింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మూడేళ్ల తర్వాత ఇలా జరుగుతుందని బాలీవుడ్ బాద్‌షా అప్పుడే ఊహించాడా అని నెటిజన్లు అనుకుంటున్నారు.

**తడబడినా.. అదుర్స్ అనిపించాడు**

మరోవైపు ఐపీఎల్ 2023లో సన్‌రైజర్స్ ఎట్టకేలకు తొలి విజయాన్ని నమోదు చేసింది. మొదటి రెండు మ్యాచ్‌లో దారుణ ఓటమి మూటగట్టుకున్న ఆ జట్టుకు.. ఈసారి రాహుల్ త్రిపాఠి అద్భుత ఇన్నింగ్స్, మయాంక్ మార్కండే స్పిన్ మాయాజాలం తోడైంది. దీంతో పంజాబ్‌ను చిత్తు చేసి పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది. లక్ష్యం చిన్నదే అయినా గత మ్యాచ్‌లో ఆ జట్టు బ్యాటింగ్ సరళిని పరిశీలిస్తే విజయంపై పెద్దగా ఎవరికీ నమ్మకం లేదు. అయితే.. ఆ అనుమానాలను పటాపంచలు చేస్తూ రాహుల్ త్రిపాఠి (74 నాటౌట్; 48 బంతుల్లో 10స4, 3స6) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత కాసేపు ఇబ్బందిపడ్డట్లు కనిపించినా.. కుదురుకున్నాక కెప్టెన్ మార్క్రమ్‌తో కలిసి అలవోకగా షాట్లు ఆడాడు. హైదరాబాద్‌కు అత్యవసరమైన విజయాన్ని అందించి.. అందరి దృష్టిలో పడ్డాడు.

**తొలి సీజన్లోనే.. చెలరేగి..**

బ్యాటింగ్తో విధ్వంసం సృష్టించే రాహుల్ త్రిపాఠి.. 2017లో ఐపీఎల్లో పుణె తరపున అరంగేట్రం చేశాడు. తొలి సీజన్లోనే కెరీర్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు(93) నమోదు చేసి తన సత్తా ఎంటో చాటాడు. ఇక 2018, 2019ల్లో రాజస్థాన్కు మారాడు. అయితే.. అంతగా రాణించలేదు. 2020 ఐపీఎల్లో అతడిని కోల్కతా రూ.60 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసింది. 2021లో టాప్ ఆర్డర్లో రాణిస్తూ.. మొత్తం 397 పరుగులు చేశాడు. ఆ తర్వాత సన్రైజర్స్ బ్యాటింగ్ దళంలో కీలక బ్యాటర్గా ఎదిగాడు. గతేడాది 14 మ్యాచ్లు ఆడి మొత్తం 413 పరుగులు చేశాడు. ప్రతి సీజన్లో నిలకడగా రాణిస్తూ.. విలువైన ఆటగాడిగా మారాడు. ఇక ఐపీఎల్లో ఇప్పటి వరకూ 79 మ్యాచ్లు ఆడి.. 1906 పరుగులు చేశాడు.

## ఆఫీస్ బేరర్స్ అలవెన్సులపై బీసీసీఐ కీలక నిర్ణయాలు!



న్యూఢిల్లీ: భారత క్రికెట్ నియంత్రణ మండలిలో పనిచేసే ఆఫీస్ బేరర్స్ అలవెన్స్‌ల విషయంలో ఆ సంస్థ కీలక నిర్ణయాలు తీసుకుంది. విదేశీ పర్యటనలకు వెళ్లే ఆఫీస్ బేరర్స్ భత్యాలను పెంచింది. అలాగే ఫస్ట్‌క్లాస్ టికెట్‌తో ప్రయాణించేందుకు అనుమతి నిచ్చింది. రోజువారీ అలవెన్స్‌ను 1000 డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తాజాగా అపెక్స్ కౌన్సిల్ భేటీలో బీసీసీఐ ప్రతిపాదించినప్పటికీ.. ఇలాంటి సౌకర్యాలను గతేడాది అక్టోబర్ నుంచే అమల్లోకి తీసుకొచ్చింది. దాదాపు ఏడేళ్ల తర్వాత రోజువారీ అలవెన్స్‌లో మార్పులు చేస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇంతకుముందు 750 డాలర్లుగా ఉండే అలవెన్స్‌ను వెయ్యికి పెంచేసింది. ఇక దేశంలో జరిగే సమావేశాలకు హాజరయ్యే బీసీసీఐ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, ట్రెజరర్, సంయుక్త కార్యదర్శి సహా ఆఫీస్ బేరర్లకు రోజుకు రూ.40వేల అలవెన్సును బీసీసీఐ చెల్లించనుంది. బిజినెస్ క్లాస్ టికెట్ ప్రయాణ సదుపాయం కల్పిస్తుంది. 'వర్క్ ట్రావెల్' కోసం రోజుకు రూ. 30వేలు, సూట్ రూమ్ బుక్ చేసుకొనే వెసులుబాటు ఉంది. ఐపీఎల్ ఛైర్మన్‌కు కూడా ఆఫీస్ బేరర్స్ కేటగిరీలో అలవెన్సులు వర్తిస్తాయి.బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్, ఇండియన్ క్రికెటర్స్ అసోసియేషన్ సభ్యులు కూడా త్రైమాసిక సమావేశాలకు హాజరైతే రూ.40వేలు, విదేశీ పర్యటనలకు వెళ్తే 500 డాలర్లను రోజువారీ అలవెన్సులుగా చెల్లిస్తుంది. ముగ్గురు సభ్యులు కలిగిన క్రికెట్ సలహా కమిటీ, పురుష, మహిళా జట్ల ప్రధాన కోచ్లు హాజరయ్యే ప్రతి సమావేశానికి రూ.3.5లక్షలుఇవ్వనుంది. సమావేశాల కోసం విదేశీ ప్రయాణాలుఅవసరంలేనప్పటికీ.. ఒకవేళ వెళ్తే మాత్రంరోజుకు 400 డాలర్లు చెల్లించేందుకు నిర్ణయం తీసు కుంది. వీరంతా గౌరవ పదవుల్లో ఉండే ఆఫీస్ బేరర్ల కేటగిరీలోకి వస్తారు. అదే బీసీసీఐ సీఈవోకు.. విదేశీ పర్యటనకు వెళ్తే 650 డాలర్లు, స్వదేశంలో అయితే రూ.15 వేలను భత్యంగా చెల్లిస్తుంది.

## నేను కొట్టిన ప్రతి సిక్స్ వారికి అంకితం

### కోల్‌కతా ప్లేయర్ రింకు సింగ్



న్యూఢిల్లీ: రషీద్ ఖాన్ హ్యాట్రిక్.. విజయ్ శంకర్ వీరోచిత ఇన్నింగ్స్.. వీటన్నింటినీ పక్కకు నెట్టేసి మరీ దూసుకొచ్చాడు రింకు సింగ్. తన బ్యాటింగ్ వీరవిహారంతో గుజరాత్‌పై కోల్‌కతాకు అపూర్వ విజయం సాధించిపెట్టాడు. ఆడిన చివరి ఏడు బంతుల్లో ఆరు సిక్సులు, ఫోర్ కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాడు. గుజరాత్‌పై విజయం అనంతరం రింకు సింగ్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూనే.. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఈ సిక్సులను అంకితం చేసినట్లు చెప్పాడు.''కుటుంబం కోసం మా నాన్న చాలా కష్టపడ్డారు. వ్యవసాయ కుటుంబం మాది. చిన్న చిన్న పనులు చేసి మమ్మల్ని పోషించారు. అందుకే, నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెబుతున్నా. నా కోసం త్యాగాలు చేసిన వారందరికీ ఈ మ్యాచ్లో కొట్టిన ప్రతి సిక్సునూ అంకితం ఇస్తున్నా. చివరి ఓవర్లో భారీ లక్ష్యం ఉన్నా.. నేను సాధించగలననే నమ్మాను. గతంలోనూ లక్నోతో మ్యాచ్లో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నా. మరి అతిగా ఆలోచించకూడదని అనుకున్నా. తొలి నాలుగు సిక్సులు ఒకెత్తు.. చివరి సిక్స్ మరొకెత్తు. ఎందుకంటే, చివరి సిక్సును బ్యాక్‌ఫుట్ మీద కొట్టేందుకు కష్టపడాల్సి వచ్చింది'' అని రింకు సింగ్ తెలిపాడు.

**రింకు సింగ్‌కు స్పెషల్ కాల్..**

మ్యాచ్ అనంతరం సంబరాల్లో మునిగిపోయిన రింకు సింగ్‌కు స్పెషల్ గెస్ట్ నుంచి కాల్ వచ్చింది. గాయం కారణంగా సీజన్‌కు దూరమైన కేకేఆర్ రెగ్యులర్ సారథి శ్రేయస్ అయ్యర్ వీడియో కాల్ ద్వారా రింకు సింగ్‌ను అభినందించాడు. ఈ వీడియోను కోల్‌కతా తన సోషల్ మీడియాలో షేర్ చేసింది.

## రింకు సింగ్ వాడిన బ్యాట్ నాదే..

### తొలుత ఇవ్వొద్దనుకున్నా: రాణా



న్యూఢిల్లీ: అంతా ఓటమి నిరాశలో కూరుకుపోయిన సమయంలో సహచరుల్లో ఉత్సాహం నింపిన బ్యాట్ అది.. చివరి ఐదు బంతులను మైదానం వెలుపలకు పంపించిన యువ బ్యాటర్ చేతిలోని ఆయుధం అది.. ఇదంతా ఏంటని కంగారు పడొద్దు. గుజరాత్ టైటాన్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్‌ను గెలిపించిన రింకు సింగ్ వాడిన బ్యాట్ గురించే ఈ ఉపోద్ఘాతం. అయితే ఈ బ్యాట్ అతడిది కాదట. బ్యాట్ వెనుక ఉన్న రహస్యాన్ని కోల్‌కతా కెప్టెన్ నితీశ్ రాణా వెల్లడించాడు. ఈ బ్యాట్ తనదేనని, తొలుత ఇవ్వకూడదని అనుకున్నట్లు చెప్పాడు.''ఈ సీజన్లో తొలి రెండు మ్యాచ్‌లను ఇదే బ్యాట్‌తో ఆడాను. ఇంతకుముందు సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలోనూ చాలా మ్యాచ్‌లు ఆడా. గతేడాది ఐపీఎల్లోనూ ఇదే బ్యాట్‌తో నాలుగైదు మ్యాచ్‌లను బ్యాటింగ్ చేశా. గుజరాత్‌తో మ్యాచ్ సందర్భంగా రింకు సింగ్ నా బ్యాట్‌ను అడిగాడు. అయితే, అతడికి ఇవ్వాలని అనుకోలేదు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి ఎవరో దానిని రింకు సింగ్‌కు ఇచ్చారు. గుజరాత్ మీద అదరగొట్టేశాడు. కాబట్టి, ఈ బ్యాట్ ఇక నుంచి రింకుదే అవుతుంది. ఆ లక్కీ బ్యాట్ను అతడి నుంచి నేను వెనక్కి తీసుకోను'' అని రాణా తెలిపాడు.

## కేకేఆర్ చారిత్రాత్మక రికార్డ్..

### 16 ఏళ్లలో ఇదే తొలిసారి



కోల్‌కతా: ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు సరికొత్త చారిత్రాత్మక రికార్డ్‌ని నమోదు చేసింది. ఆఖరి ఓవర్లో అత్యధిక టార్గెట్ను ఛేదించిన జట్టుగా చరిత్రపుటలకెక్కింది. ఏప్రిల్ 9వ తేదీన గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ఆఖరి ఓవర్లో 29 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేసి, కేకేఆర్ ఈ ఘనతను సొంతం చేసుకుంది. చివరి ఓవర్లో ఇంత భారీ టార్గెట్‌ని ఛేజ్ చేయడం.. 16 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇదే మొదటిసారి. అంతకుముందు 2016లో పంజాబ్ కింగ్స్ జట్టుపై ఆఖరి ఓవర్లో 23 పరుగుల లక్ష్యాన్ని పుణే వారియర్స్ ఛేదించింది. ఈ ఐపీఎల్ సీజన్ వరకూ అదే హయ్యస్ట్ కాగా.. తాజా మ్యాచ్‌తో ఆ రికార్డ్‌ని కేకేఆర్ బద్దలుకొట్టింది. ఇక మూడో స్థానంలో గుజరాత్ టైటాన్స్ జట్టు నిలిచింది. 2022లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ చివరి ఓవర్లో 22 పరుగుల టార్గెట్‌ను ఛేధించింది.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంపిక చేసుకున్న గుజరాత్ టైటాన్స్, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. శుబ్మన్ గిల్ (39), సాయి సుదర్శన్ (53)లు మొదట్లో అద్భుతంగా రాణించగా.. చివర్లో విజయ్ శంకర్ (24 బంతుల్లో 63) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడటం వల్లే.. గుజరాత్ జట్టు అంత భారీ స్కోరు చేయగలిగింది. అనంతరం 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్కి ఆరంభంలో ఝలక్ తగిలింది. ఓపెనర్ల వికెట్లను వెనువెంటనే కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వచ్చిన వెంకటేశ్ అయ్యర్ (83), నితీశ్ రాణా (45) విజృంభించారు. మూడో వికెట్‌కు వీళ్లిద్దరు కలిసి ఏకంగా 100 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఇక కేకేఆర్‌దే విజయం అనుకున్న టైంలో.. వరుస వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. 19 ఓవర్లు ముగిసేసరికి.. కేకేఆర్ 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు మాత్రమే చేసింది. ఆఖరి ఓవర్లో 29 పరుగులు చేయాల్సి ఉండగా.. విజయం గుజరాత్‌దేనని అనుకున్నారు. కానీ.. ఎవరూ ఊహించని విధంగా రింకూ సింగ్ వరుసగా ఐదు సిక్సులు బాది, తన జట్టుకు మరుపురాని విజయాన్ని అందించాడు.

## రషీద్ ఖాన్ వరల్డ్ రికార్డ్..

### టీ20లోనే అగ్రస్థానం



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న ఆఫ్ఘనిస్తాన్ ఆల్రౌండర్ రషీద్ ఖాన్ తాజాగా అరుదైన ఘనత సాధించాడు. టీ20 క్రికెట్లో అత్యధిక సార్లు హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టిన బౌలర్గా వరల్ రికార్డ్ సృష్టించాడు. కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన మ్యాచ్లో హ్యాట్రిక్ నమోదు చేయడంతో.. అతడు ఈ ఘనత సాధించాడు. ఐపీఎల్లో రషీద్కు ఇది తొలి హ్యాట్రిక్ కాగా.. ఓవరాల్ టీ20లో మాత్రం నాల్గవది. ఈ జాబితాలో రషీద్ తర్వాత అండ్రూ టై, మహ్మద్ షమీ, అమిత్ మిశ్రా, రస్సెల్, తహీర్ ఉన్నారు. వీరిందరూ ఇప్పటివరకు టీ20 క్రికెట్లో మూడు సార్లు హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టారు.కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్లో రషీద్ తీసిన హ్యాట్రిక్ గురించి మాట్లాడితే.. తొలుత ఇతడు ఆండ్రూ రసెల్ వికెట్ పడగొట్టాడు. మొదట ఫీల్ అంపైర్ ఔట్ ఇవ్వలేదు కానీ, రివ్యూ తీసుకున్నాక అల్ట్రా ఎడ్జ్‌తో బ్యాట్‌కు బంతి తాకినట్టు తేలింది. దీంతో.. దాన్ని ఔట్‌గా ఖరారు చేశారు. అనంతరం సునీల్ నరైన్ భారీ షాట్ కొట్టబోగా.. అది నేరుగా ఫీల్డర్ చేతిలో క్యాచ్గా చేరింది. ఇక శార్దూల్ ఠాకూర్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రషీద్ వేసిన బంతి అంచనాలకు అందని విధంగా స్వింగ్ అవ్వడంతో..అది ఔట్గా తేలడంతో, కేకేఆర్ ఒక రివ్యూ కోల్పోవాల్సి వచ్చింది. ఇలా రషీద్ వరుసగా మూడు వికెట్లు పడగొట్టి, ఈ ఐపీఎల్లో తొలి హ్యాట్రిక్ నమోదు చేశాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (53), విజయ్ శంకర్ (63) అర్థశతకాలతో రప్పాడించడంతో, గుజరాత్ అంత భారీ స్కోరు చేయగలిగింది. ఇక 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్.. 207 పరుగులు చేసి విజయం సాధించింది. చివరి ఓవర్లో ఐదు బంతుల్లో 28 పరుగులు చేయాల్సి ఉండగా.. మ్యాచ్ గుజరాత్దేనని దాదాపు అంతా ఫిక్సయ్యారు. కానీ.. ఊహించని విధంగా రింకూ సింగ్ ఐదు సిక్సులు బాది, కేకేఆర్ జట్టుకి చారిత్రాత్మక విజయాన్ని అందించాడు.

## 'వకీల్ సాబ్' సీక్వెల్‌పై డైరెక్టర్ క్లారిటీ..

### ఫ్యాన్స్‌లో ఫుల్ జోష్!

వకీల్ సాబ్ సీక్వెల్‌పై మాట్లాడారు దర్శకుడు వేణు శ్రీరామ్. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే అధికార ప్రకటన ఇస్తానని చెప్పారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఈ పేరు చాలు బాక్సాఫీస్ బద్దలు అవ్వడానికి. సుదీర్ఘ కాలం నుంచి టాలీవుడ్ ఇండస్ట్రీలో పవర్‌స్టార్‌గా రాణిస్తూ.. తనదైన చిత్రాలతో ప్రేక్షకులను, అభిమానులను అలరిస్తూ కెరీర్‌లో ముందుకెళ్తున్నారు. అలాంటి సమయంలోనే ప్రజాసేవ అంటూ రాజకీయాల కోసం సినిమాలకు బ్రేక్ ఇచ్చారు. దీంతో ఆయన అభిమానులు నిరాశకు గురయ్యారు. అయితే రాజకీయ సేవకు డబ్బులు అవసరమంటూ.. అందుకే మళ్లీ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించి ఫ్యాన్స్‌లో మళ్లీ ఉత్సాహాన్ని నింపారు. అలానే బాలీవుడ్ సూపర్ హిట్‌గా నిలిచిన 'పింక్' తెలుగు రీమేక్ 'వకీల్ సాబ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. డైరెక్టర్ వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా విడుదలకు ముందు నుంచే అందరి దృష్టినీ ఆకర్షించింది. అలానే భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకుంది. బాక్సాఫీస్ ముందు మంచి వసూళ్లను అందుకుంది. ముఖ్యంగా లాయర్ పాత్రలో పవన్ రీఎంట్రీ అభిమానులను ఎంతగానో ఉత్సాహపరిచింది. అలాగే ఓటీటీలోనూ విశేష ఆదరణను దక్కించుకుంది. రికార్డు స్థాయిలో వ్యూస్‌ను దక్కించుకుంది. బుల్లితెరపైనా సత్తాను చాటింది. అయితే ఇప్పుడు సినిమాకు సీక్వెల్‌ను ప్రకటించారు దర్శకుడు



వేణు శ్రీరామ్.వకీల్ సాబ్ చిత్రం ఏప్రిల్ 9వ తేదీకి విడుదలై రెండు సంవత్సరాలను పూర్తి చేసుకుంది. దీంతో నెటిజన్లతో సోషల్‌మీడియా వేదికగా ముచ్చటించారు డైరెక్టర్ వేణు. ఈ సందర్భంగా'వకీల్ సాబ్' మూవీ సీక్వెల్ గురించి మాట్లాడారు. కథను రెడీ చేస్తున్నట్లు తెలిపారు. 'గతంలో నేను ప్రకటించిన సినిమా నిలిచిపోయింది. ప్రస్తుతం నేను మూడు స్క్రిప్టులకు పని చేస్తున్నాను. అందులో వకీల్ సాబ్ సీక్వెల్ కూడా ఉంది. ఇది ఫస్ట్ పార్ట్ కన్నా హైలైట్గా ఉంటుంది. ఇందులో పవన్ కల్యామ్ ఎలివేషన్స్ మరింత హై రేంజ్లో ఉంటాయి. త్వరలోనే ఆయనతో చర్చించి మరిన్ని విషయాలు చెబుతాను' అని అన్నారు. దీంతో పవన్ కల్యాణ్ అభిమానులు పండగ చేసుకుంటున్నారు. కాగా, వకీల్ సాబ్ సినిమాను.. బీటౌన్ ప్రొడ్యూసర్ బోనీ కపూర్ సమర్పణలో తెలుగు నిర్మాత దిల్ రాజు నిర్మించారు. శృతి హాసన్ హీరోయిన్గా నటించారు. అంజలి, అనన్య, నివేదా థామస్ కీలక పాత్రలు పోషించారు.మ్యూజిక్‌సెన్సేషన్ సంగీతం అందించారు. ఇకపోతే 'వకీల్ సాబ్' సినిమా తర్వాత భీమ్లానాయక్‌తో వచ్చిన పవన్.. ప్రస్తుతం 'హరిహరవీరమల్లు', 'వినోదయం సీతం' రీమేక్, 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాలు చేస్తున్నారు.

మనం సినిమా

## సమ్మర్‌లో మోత మోగిస్తానంటున్న సుహాస్!




'కలర్ ఫోటో' సినిమాతో నటుడిగా సుహాస్ మరో మెట్టు ఎక్కాడు. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కలర్ ఫోటో' జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక కావడంతో అతని చిత్రాల మీద అందరి చూపు పండింది. ఆ తర్వాత వచ్చిన 'ఫ్యామిలీ డ్రామా', 'హిట్ -2' సినిమాలు సుహాస్‌లోని మరో కోణాన్ని ఆవిష్కరించాయి. ఇక ఈ యేడాది విడుదలైన 'రైటర్ పద్మభూషణ్'తో ఫ్యామిలీ ఆడియెన్స్‌కూ అతను చేరువయ్యాడు. ఇదిలా ఉంటే సుహాస్ హీరోగా అప్పుడెప్పుడో మొదలైన 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' మూవీ ఇప్పుడు షూటింగ్ ముగించుకుని తుది మెరుగులు దిద్దుకుంటోంది. జీఏ2 పిక్చర్స్, స్వేచ్ఛ క్రియేషన్స్, వెంకటేశ్ మహా నిర్మాణంలో దుశ్యంత్ కటికనేనిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, ధీరజ్ మొగిలినేని ఈ సినిమాను నిర్మించారు. మ్యారేజ్ బ్యాండ్‌లో పనిచేసే మల్లి అనే కుర్రాడిగా సుహాస్ కనిపించబోతున్నాడు. ఈ వేసవిలో మోత మోగించడానికి మల్లిగాడు వచ్చేస్తున్నాడంటూ చిత్ర నిర్మాతలు తాజాగా ఓ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ నెల 11న మూవీ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సో ఇక్కడ నుండి పబ్లిసిటీని మొదలెట్టి, పీక్స్‌కు తీసుకెళ్ళి మూవీని జనం ముందుకు తెచ్చేస్తారన్నమాట. మరి 'రైటర్ పద్మభూషణ్'తో జనాలను ఆకట్టుకున్న సుహాస్ ఇప్పుడీ మూవీతో మాస్‌ను మెప్పిస్తాడేమో చూడాలి.

## క్లీన్ కామెడీతో 'సేవ్ ద టైగర్స్'!

'పాఠశాల, ఆనందో బ్రహ్మ, యాత్ర' చిత్రాల దర్శకుడు మహి వి. రాఘవ, ప్రదీప్ అద్వైతం షో రన్నర్స్‌గా వ్యవహరిస్తున్న వెబ్ సిరీస్ 'సేవ్ ద టైగర్స్'. ఈ వెబ్ సిరీస్‌తో నటుడు తేజా కాకుమాను దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ నెల 27న డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతున్న ఈ వెబ్ సిరీస్ లో ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, దేవయాని కీలక పాత్రలు పోషించారు. ఈ వెబ్ సిరీస్ వివరాలు తెలియచేసేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోర్దార్ సుజాత మాట్లాడుతూ, ఇది నా ఫస్ట్ వెబ్ సిరీస్. ఇప్పటి వరకు యాంకరింగ్ చేశాను. యాక్టింగ్ చేయడం మొదటి సారి. ఇందులో హైమావతి అనే గృహిణిగా నటించాను. భర్తను మోటివేట్ చేస్తూనే విపరీతంగా సతాయిస్తూ ఉండే భార్య పాత్ర అని అన్నారు. మరో నటి దేవయాని మాట్లాడుతూ, ఇంత మంచి అవకాశం ఇచ్చిన మహి సర్ కు థాంక్స్. మా దర్శకుడు తేజ గారితో పాటు ప్రదీప్ గారి సపోర్ట్ మర్చిపోలేను. నా కో యాక్టర్ చైతన్యతో వర్కింగ్ ఎక్సపీరియెన్స్ బావుంది అని తెలిపింది. నటి పావని మాట్లాడుతూ, ఈ సిరీస్ తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నాం. ఈ సిరీస్ చూసిన తరవాత మా వారు కొన్ని నిజాలు తెలుసుకుంటారు. నాతో పాటు నటించిన అభినవ్ నేను టామ్ అండ్ జెర్రీ లా ఉండేవాళ్ళం. అది మా పాత్రల్లో కూడా సహజంగా కుదిరింది అని అన్నారు.నటుడు అభినవ్ గోమతం మాట్లాడుతూ, నా కెరీర్ తొలినాళ్ళలో ప్రదీప్ అద్వైతం అన్నతో పనిచేశాను. ఇప్పుడు కొంత ఫేమ్ వచ్చిన తర్వాత మళ్ళీ అన్నతో వర్క్ చేయడం హ్యాపీ గా ఉంది. ఇందులో అన్ని పాత్రలకు మంచి గుర్తింపు వచ్చేలా రాసుకున్నారు. వెబ్ సిరీస్ అనగానే అందరూ థ్రిల్లర్ అనుకుంటారు. బట్ ఇది క్లీన్ కామెడీ తో వస్తుండటం




ఖచ్చితంగా ప్రేక్షకులకు నచుతుంది అనుకుంటున్నాను అని చెప్పారు. చైతన్య కృష్ణ మాట్లాడుతూ, కోవిడ్ టైం లో నాకు ఈ స్క్రిప్ట్ పంపించారు. బేసిక్ టైటిల్ 'సేవ్ ది టైగర్స్' అనేది తీసేస్తే.. భర్తలను కాపాడుకుందాం అనేది మెయిన్ స్టోరీ. నేను ఒక అడ్వర్టైజింగ్ ఎగ్జిక్యూటివ్ గా నటించాను. నా వైఫ్ లాయర్. అలాంటి భార్య ఉంటే ఆ భర్తలు ఎలా నలిగిపోతారు అనేది హిలేరియస్ గా ఉంటుంది అని అన్నారు.షో రన్నర్ మహి వి రాఘవ మాట్లాడుతూ, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వాళ్ళ వల్లే ఈ సిరీస్ సాధ్యం అయింది. ఈ మొత్తం క్రెడిట్ అంతా ప్రదీప్ దే. ఏ కథ అయినా రైటింగ్ టేబుల్ పైనే తెలిసిపోతుంది. ఈ విషయంలో ప్రదీప్ ది బెస్ట్ ఇచ్చాడు. నేను ఒకే ఒక కామెడీ సినిమా చేశాను. ప్రతి ఇంట్లోనూ ఒక కామెడీ స్టోరీ ఉంటుంది. భార్య భర్తల మధ్య ఉండే జోక్ ఎప్పుడు ఫెయిల్ కాదు. ఎవరి యుద్ధం వాళ్ళది. ఒకప్పుడు పెద్దవాళ్ళు చెబితే వినేవారు. ఇప్పుడు భార్య భర్త జాబ్స్ చేయడం వాల్ల ఒక డామినేటింగ్ వస్తోంది. అది ఒక సంఘర్షణ కు దారి తీస్తోంది. ఓ.టి.టి.లో ఫ్యామిలీ అంతా కూర్చొని చూసే పరిస్థితి లేదు. మా సిరీస్ ఖచ్చితంగా అందరు చూసేలా ఉంటుంది అని అన్నారు.

## టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ బ్రోచర్ ఆవిష్కరణ!

తెలంగాణ ప్రభుత్వం సహకారంతో తెలంగాణ ఫిలిం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'టీఎఫ్సీసీ నంది అవార్డ్స్ సౌత్ ఇండియా 20232 వేడుకలు దుబాయ్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు డా.ప్రతాని రామకృష్ణ గౌడ్. ఈ సందర్భంగా టీఎఫ్సీసీ నంది అవార్డ్స్ సౌత్ ఇండియా 2023 బ్రోచర్‌ను సోమవారం ఫిలిం ఛాంబర్‌లో ప్రముఖ రచయిత, ఎంపీ విజయేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. టీఎస్ఐఐసి ఛైర్మన్ గ్యాదరి బాలమల్లు, ప్రసన్న కుమార్, కె. యల్. ఎన్. ప్రసాద్, శంకర్ గౌడ్, అశోక్ గౌడ్, వంశీ, శ్రీశైలం, నటి శుభశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ఆగిపోయిన నంది అవార్డ్స్ ని మళ్లీ ప్రతాని రామకృష్ణ ప్రభుత్వ సహకారంతో ఇవ్వడం సంతోషకరం. అయితే తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తీసే చిత్రాలకు స్పెషల్‌గా నంది అవార్డ్ కేటాయిస్తే బావుంటుందన్నది నా ఆలోచన. అలాగే తెలంగాణ లో అద్భుతమైన టూరింగ్ స్పాట్స్ ఉన్నాయి. వాటిని బేస్ చేసుకుని 90 శాతం అక్కడే షూటింగ్ చేసే సినిమాలకు నంది అవార్డ్స్ తో పాటు నగదు ప్రోత్సాహకాలిస్తే మరిన్ని చిత్రాలు రూపొందడంతో పాటు తెలంగాణలో టూరిజం పెరిగే అవకాశం ఉంటుంది అని అన్నారు.టియస్ ఐఐసి ఛైర్మన్ గ్యాదరి బాలమల్లు మాట్లాడుతూ, ప్రతాని రామకృష్ణ ఇస్తోన్న ఈ అవార్డ్స్ కి ప్రభుత్వం తరపు నుంచి కచ్చితంగా మంచి సపోర్ట్ లభిస్తుంది. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఈ అవార్డ్స్ సక్సెస్ ఫుల్ గా జరిగేలా చూస్తాం. అలాగే తెలంగాణలో ప్రస్తుతం టూరిజం స్పాట్స్ పెరిగాయి. విజయేంద్రప్రసాద్ గారు చెప్పిన విషయాన్ని కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, టియఫ్ సీసీ నంది అవార్డ్స్ 2021, 22 సంవత్సరాలకు గానూ ఇవ్వడం జరుగుతుంది. దీనికి ఇండస్ట్రీలోని పలువురు ప్రముఖులతో జ్యూరీ కమిటీని ఏర్పాటు చేసి అర్హులకు ఈ అవార్డ్స్ ఇవ్వనున్నాం. ఈ ఫంక్షన్ దుబాయ్ లో గ్రాండ్ గా చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. దుబాయ్ ప్రిన్స్ చేతుల మీదుగా అవార్డులు ఇస్తాం. ఆయన డేట్ తీసుకుని త్వరలో అవార్డ్స్ ప్రదానం ఎప్పుడు జరిగేదీ అధికారికంగా ప్రకటిస్తాం అని చెప్పారు. తనకు జరిగిన సత్కారానికి కె.కె. సెంథిల్ సమాధానం చెబుతూ, మనం చేసే పనికి గుర్తింపు వస్తే అదొక ఆనందం. ఆ గుర్తింపు, ప్రోత్సాహాన్నిఇచ్చేవి అవార్డ్స్ . అలాంటి ప్రతిష్టాత్మకమైన నంది అవార్డ్స్ ఆపివేయడం దురదృష్టకరం. మళ్లీ ప్రతాని గారు నంది అవార్డ్స్ స్టార్ట్ చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthubullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.